




www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 22 నవంబర్ 2023 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12+12 సంపుటి : 06 సంచిక : 245 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## వీఆర్ఏల కేసు మూసివేత!



## రైతులే ముఖ్యం.. మీటర్లు పెట్టం

మీటర్లు పెట్టలేదని కేంద్రంలోని బీజేపీ రూ.25 వేల కోట్లు ఆపింది
కేంద్ర మంత్రి నిర్మల నిజం ఒప్పుకున్నరు
ప్రాణం ఉండగా మీటర్లు పెట్టనన్న కేసీఆర్
మాకు 62 లక్షల రైతులే ముఖ్యమన్నరు
కాంగ్రెస్ 6 గ్యారెంటీలేమో గానీ.. ఆరు నెలలకు ఓ సీఎం పక్కా
హుస్నాబాద్ రోడ్‌షోల్లో మంత్రి హరీశ్



కరీంనగర్, నవంబర్ 21 : బీఆర్ఎస్ సర్కారుకు, సీఎం కేసీఆర్‌కు రైతులే ముఖ్యమని, అందుకే రైతుల బాయికాడ మీటర్లు పెట్టలేదని రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. రైతుల బాయిలకాడ మీటర్లు పెట్టాలంటే, పెట్టనందుకు కేంద్రంలోని బీజేపీ సర్కారు తెలంగాణకు రూ.25,000 కోట్లు ఆపేసిందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ స్వయంగా ఒప్పుకున్న విషయాన్ని గుర్తు చేసిన హరీశ్.. ఇప్పటిదాకా మనం ఏం చెప్పామో, అదే ఈ రోజు ఆమె ఉన్నది ఉన్నట్టు బయట పెట్టారని అన్నారు.

'తెలంగాణవాళ్లు బాయిలకాడ మీటర్లు పెట్టలేదు. దేశం అంతా, పక్క రాష్ట్రాల వాళ్లు మీటర్లు పెట్టినారు.

## ఈ సారి మనమే..
## కాంగ్రెస్‌కు వచ్చేది 20 సీట్లే : కేసీఆర్



**మధిర:** దేశానికే అన్నపూర్ణగా తెలంగాణ తయారైందని భారాస అధినేత, సీఎం కేసీఆర్ అన్నారు. ప్రతి ఇంటికీ మంచినీరు ఇచ్చే ఏకైక రాష్ట్రం మనదేనని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖమ్మం జిల్లా మధిరలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ మాట్లాడారు. చిత్తశుద్ధితో పనిచేస్తేనే విజయాలు సొంతమవుతాయని చెప్పారు.“భట్టి విక్రమార్క మదిరను పట్టించుకోలేదు. ఆయనకు ఓటేస్తే నష్టమే జరుగుతుంది. చుట్టపుచూపుగా నియోజకవర్గానికి వస్తుంటారు. కాంగ్రెస్ పార్టీ దళితులను ఓటు బ్యాంకుగా వాడుకుంది. దళిత వర్గం నుంచి ఒక్క ఓటు కూడా భట్టి విక్రమార్కకు పడకూడదు. బారాస అభ్యర్థి కమల్ రాజును గెలిపిస్తే మధిరలో దళితులందరికీ దళితబందు ఇస్తాం. కాంగ్రెస్ లో డజను మంది ముఖ్యమంత్రి అభ్యర్థులున్నారు. వాళ్లకి మళ్లీ వచ్చేది 20 సీట్లే భారాస అద్భుతమైన విజయం సాధించబోతోంది. గతం కంటే మనకి ఇంకో...

2లో...

## దుబ్బాక అభివృద్ధి బాధ్యత మాది..
## ఓట్లేసి గెలిపించే బాధ్యత మీది : మంత్రి కేటీఆర్



**సిద్దిపేట:** వచ్చే ఎన్నికల్లో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ విజయం సాధిస్తారని, రఘునందన్ రావు ఓటమి ఖాయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ అన్నారు. దుబ్బాక నియోజకవర్గం దౌల్తాబాద్‌లో ప్రభాకర్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ మంత్రి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ. .డిసెంబర్ 3 తర్వాత అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామన్నారు. గతంలో వెయ్యి ఓట్లతో గెలిచిన వ్యక్తి మాటలకు ఆగం కావొద్దన్నారు. 2014 ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎలా ఉందో ఆలోచన చేయాలన్నారు. నాడు ఊర్లో ఎవరైనా చనిపోతే కరెంట్ అధికారులను బతిమలాడి కరెంట్ వేసుకొని స్నానాలు చేసే వారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి 3 గంటలు కరెంట్ ఇస్తే సరిపోతుందని అంటున్నాడు . రైతు బంధు వద్దు, ధరణి వద్దు అని మరొకరు అంటారు. అలాంటి పార్టీలు కావాలా? రైతుబంధు పెంచుతామంటున్న బీఆర్ఎస్ కావాలో ప్రజలు ఆలోచించి..

2లో...

## శ్రీలంకకు షాకిచ్చిన ఐసీసీ..
## దక్షిణాఫ్రికా గడ్డపై అండర్-19 వరల్డ్ కప్




**శ్రీలంక :** శ్రీలంక క్రికెట్ బోర్డుకు మంగళవారం అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ భారీ షాకిచ్చింది. వచ్చే ఏడాది జరగాల్సిన అండర్ -19 వరల్డ్ కప్ వేదికను దక్షిణాఫ్రికాకు తరలించాలని నిర్ణయించింది. అహ్మదాబాద్‌లో సమావేశమైన ఐసీసీ బోర్డు.. 2024 అండర్ -19 ప్రపంచ కప్ నిర్వహణ, ఏర్పాట్లపై చర్చించింది. ఒమన్, యూఈఏలో టోర్నీ జరపాలనే ప్రస్తావన వచ్చినప్పటికీ.. మంచి స్టేడియాలు, ఇతర సౌకర్యాలు ఉన్న దక్షిణాఫ్రికావైపు అందరూ మొగ్గ చూపారు.శ్రీలంక క్రికెట్ బోర్డులో అంతర్గత కుమ్ములాటల నేపథ్యంలో ఐసీసీ పాలక మండలి ఈ నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది. అంతేకాదు నవంబర్ 10న..

2లో...

## ఇండియాలో 'మినీ బ్రెజిల్'..
## ప్రధాని సైతం ఫిదా.. ఆ ఊరు ఎక్కడుందంటే..!



**మధ్యప్రదేశ్ :** భారత్‌లో క్రికెట్ ఓ మతం. క్రికెట్‌ను మించి క్రేజ్ ఉన్న క్రీడ లేదన్నా అతిశయోక్తి లేదు...

2లో...

## బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం .. తెలంగాణలో మూడు రోజులు వర్షాలు..

**హైదరాబాద్ :** తెలంగాణలో వర్షాలపై వాతావరణశాఖ కీలక ప్రకటన చేసింది. వచ్చే మూడు రోజులు రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ విభాగం హైదరాబాద్ శాఖ అధికారులు వెల్లడించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనాలతో వచ్చే మూడు రోజులు రాష్ట్రంలోని పలుచోట్ల వర్షాలు కురుస్తాయని చెప్పారు. తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఒకటి లేదా రెండు చోట్ల ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని చెప్పింది. ఈశాన్య దిశ నుంచి తెలంగాణ వైపునకు వీస్తున్న కిందిస్థాయి..



2లో...

## రైతులే ముఖ్యం.. మీటర్లు పెట్టం

వాళ్లకు డబ్బులు ఇచ్చినం. తెలంగాణవాళ్లు మీటర్లు పెట్టలేదు. కాబట్టి డబ్బులు ఇవ్వలేదు' అని కేంద్ర మంత్రి కుండబద్దలు కొట్టారని స్పష్టం చేశారు. మోటర్లకు మీటర్లు అని బీజేపీవాళ్లు, మూడు గంటల కరెంట్ అని కాంగ్రెస్‌వాళ్లు అంటున్నారని, సీఎం కేసీఆర్ మాత్రం 24 గంటల కరెంట్ ఇస్తున్నారని వివరించారు. దీన్ని బట్టే ప్రజలు ఎటువైపు ఉంటారో తేల్చుకోవాలని విజ్ఞప్తి చేశారు.

మంగళవారం హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని కోహెడ, చిగురుమామిడి, అక్కన్నపేట, హుస్నాబాద్ మండల కేంద్రాల్లో నిర్వహించిన రోడ్ షోల్లో ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ చెప్పిన మాయమాటలు నమ్మి తాము మోసపోయామని, మీరు మోసపోవద్దని కర్ణాటక ప్రజలు తెలంగాణకు వచ్చి చెప్తున్నారని గుర్తుచేశారు. ఆ రాష్ట్రంలో ఎన్నికలప్పుడు గల్లీగల్లీ తిరిగిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఇప్పుడు జాడ లేకుండా పోయారని ఎద్దేవా చేశారు.

ఇటు ఆ పార్టీ నాయకుడు రేవంత్‌రెడ్డి వ్యవసాయానికి 3 గంటల కరెంట్ ఇస్తే చాలని అంటున్నారని, 3 గంటల కరెంట్‌తో 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకొని పారించుకోవాలని చెప్తున్నారని, ఇదెలా సాధ్యమని ప్రశ్నించారు. విరామం లేకుండా కరెంట్ ఇచ్చే కేసీఆర్‌ను విరామం లేకుండా గెలిపించుకుందామని అన్నారు. ఉద్యమ సమయంలో జై తెలంగాణ అన్న వారిమీదికి కాల్చిపారేస్తానని రేవంత్‌రెడ్డి తుపాకి పట్టుకొని కరీంనగర్ మీటింగ్‌కు రాలేదా? పేగులు తెగేదాకా కొట్లాడి తెలంగాణ తెచ్చుకున్నది మనమైతే తుపాకి చేతిలో పట్టుకొని తిరిగిన తుపాకి రాముడు రేవంత్‌రెడ్డి అని అన్నారు.

కాంగ్రెస్‌లో ఆర్నెల్లకో సీఎం

కాంగ్రెస్ వాళ్లది సుతి లేని సంసారమని, ఆ పార్టీలో మూడు గ్రూపులు ఉంటాయని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. ఇదే కరీంనగర్ జిల్లాలో శ్రీధర్ బాబుది ఒక గ్రూపు, పొన్నం ప్రభాకర్‌ది ఒక గ్రూపు, జీవన్‌రెడ్డిది ఒక గ్రూపు ఉంటదని, వీళ్లు ఒకల మాటలు ఒకలు వినరని విమర్శించారు. ఆరు గ్యారెంటీల మాట దేవుడెరుగు, ఆరె నెలలకో సీఎం మాత్రం గ్యారెంటీ అని వ్యాఖ్యానించారు. రైతు రుణమాఫీ కోసం ఈసీకి లేఖ రాశామని, అనుమతి రాగానే వారంలో పూర్తి చేస్తామని తెలిపారు. అనుమతి రాకపోయినా, డిసెంబర్ 3 తర్వాత వచ్చే బీఆర్ఎస్ ప్రభుత్వమే మిత్తితో సహా పూర్తిచేస్తామని స్పష్టం చేశారు.

అన్ని రంగాల్లో హుస్నాబాద్ అభివృద్ధి

కేసీఆర్ సీఎం అయ్యాక ఎమ్మెల్యే సతీశ్ నేతృత్వంలో హుస్నాబాద్ ఎంతో అభివృద్ధి చెందిందని హరీశ్‌రావు అన్నారు. కోర్టుల్లో కేసులు వేసి గౌరవెల్లి ప్రాజెక్టు జరగకుండా కాంగ్రెస్ పార్టీ అడ్డుకుంటే, మనం పూర్తిచేసుకున్నది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. సతీశ్ కుమార్ చాలా మంచి వ్యక్తి అని, ఆయనను ఎవరు కూడా విమర్శించరని, ఎవరైనా ఆయన ఇంటికి వెళ్లితే అన్నం తినివచ్చారా? అని అడుగుతారని అన్నారు. కడుపు నిండా అన్నం పెట్టే ఇల్లు వాళ్లదని చెప్పారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన నాయకులు హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమాల్లో నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, ఎంపీపీ కొత్త వినీలాశ్రీనివాస్‌రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల కేసు మూసివేత!

హైదరాబాద్, నవంబర్ 21  వీఆర్ఏల నియామకాలకు సంబంధించిన కేసును హైకోర్టు మూసివేసినట్టు తెలుస్తున్నది. రాష్ట్రవ్యాప్తంగా 20,555 మంది వీఆర్ఏలను క్రమబద్ధీకరిస్తూ జూలై 24న ఉత్తర్వులు విడుదల చేసిన ప్రభుత్వం.. వారిలో 61 ఏండ్లలోపు వయసున్న 16,758 మందిని ఆగస్టు మొదటి వారంలో ఇతర శాఖల్లోకి సర్దుబాటు చేసింది.

మిగతావారి వారసులకు ఉద్యోగాలు ఇస్తామని స్పష్టం చేసింది. ఇందుకు సంబంధించిన జీవో 81, 85పై హైకోర్టును ఆశ్రయించిన 30 మంది ఆఫీస్ సబార్డినేట్లు.. ట్రెసా చొరవతో తమ పిటిషన్‌ను వెనక్కి తీసుకుంటామని కోర్టుకు తెలిపారు. దీంతో హైకోర్టు ఆ కేసును మూసివేసినట్టు ట్రెసా నేతలు తెలిపారు.

## దుబ్బాక అభివృద్ధి బాధ్యత మాది..

## ఓట్లేసి గెలిపించే బాధ్యత మీది : మంత్రి కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి )

ఓటు వేయాలన్నారు. ఒక్క సారి తప్పు చేస్తే 50 ఏండ్లు ఏనుకాకు పోతం. 30 తారీఖు నాడు కారు గుర్తు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్షాలు ఒక్క ఛాన్స్ ఇవ్వాలని అడుగడం సిగ్గుచేటని మండిపడ్డారు. జనవరి నుంచి కొత్త రేషన్ కార్డ్ ఇస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రభాకర్ అన్న ప్రమాదం నుంచి బయటపడ్డాడు. మీరు అందరూ ఓటు పోట్లు పొడవాలి..కేసీఆర్ మూడో సారి ముఖ్యమంత్రిని చేద్దామన్నారు. దుబ్బాకలో ఇంకా అభివృద్ధి జరుగాల్సి ఉన్నది. దుబ్బాకను అభివృద్ధి చేసే బాధ్యత మాది, ఓట్లు వేయండి పనులు చేసుకోండని మంత్రి ప్రజలకు పిలుపునిచ్చారు.

## శ్రీలంకకు షాకిచ్చిన ఐసీసీ..

## దక్షిణాఫ్రికా గడ్డపై అండర్-19 వరల్డ్ కప్

(మొదటి పేజీ తరువాయి )

లంక క్రికెట్ బోర్డును రద్దు చేయడం సబబే అని మరోసారి తేల్చి చెప్పింది. శ్రీలంక క్రికెట్ బోర్డుపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేయొద్దని ఐసీసీ బోర్డు సభ్యులందరూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఇక లంకలో క్రికెట్ సాధారణంగానే ఉంటుంది అని లంక బోర్డు మాజీ అధ్యక్షుడు షమ్మీ సిల్వా(%ాష్ణుఎఎఅ ూఅశ్రీఙు%) ఓ ప్రకటనలో తెలిపాడు. అండర్ -19 వరల్డ్ కప్ జనవరి 14 నుంచి ఫిబ్రవరి 15 వరకు జరుగనుంది. అదే సమయంలో దక్షిణాఫ్రికా టీ20 లీగ్ రెండో సీజన్ కూడా ప్రారంభం కానుంది.

షమీ దెబ్బకు కుప్పకూలిన లంక

సొంతగడ్డపై జరిగిన ఆసియా కప్(2023)లో నిరాశపరిచిన శ్రీలంక వరల్డ్ కప్‌లోనూ తేలిపోయింది. హ్యాట్రిక్ ఓటములతో ఆ జట్టు పసికూనను తలపించింది. రెగ్యులర్ కెప్టెన్ దసున్ శనక గాయంతో టోర్నీ నుంచి వైదొలిగాక.. కుశాల్ మెండిస్ పగ్గాలు అందుకొని వరుసగా రెండు విజయాలు అందించాడు. కానీ, మళ్లీ వరుస ఓటములతో సెమీస్ రేసులో వెనకబడింది. పైగా టీమిండియా చేతిలో 302 పరుగుల భారీ తేడాతో ఓడిపోవడం లంక అభిమానుల ఆగ్రహానికి కారణమైంది. దాంతో, ఆ దేశ క్రీడా మంత్రి లంక క్రికెట్ బోర్డును రద్దు చేశాడు. అతడి నిర్ణయాన్ని సవాల్ చేసిన షమ్మీ ఏకంగా బోర్డునే రద్దు చేయాలని ఐసీసీని కోరిన విషయం తెలిసిందే.

# ఈ సారీ మనమే..
# కాంగ్రెస్‌కు వచ్చేది 20 సీట్లే : కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి )

రెండు సీట్లు ఎక్కువే వస్తాయి"అని కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

**కాంగ్రెస్ అధికారంలోకి వస్తే.. మొదటికే మోసం..**

"కాంగ్రెస్ హయాంలో మధిరలో కరెంటు ఉండేదా? ఇప్పుడు నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నాం. రైతుబంధు ఇవ్వొద్దు.. కరెంట్ ఇవ్వొద్దని కాంగ్రెస్ అంటోంది. ధరణి స్థానంలో భూమాత పెడతారట. వాళ్లు పెట్టేది భూమాత కాదు.. భూమేత. బారాసను గెలిపిస్తే.. పదేళ్ల నుంచి కొనసాగుతున్న అభివృద్ధి బ్రహ్మాండంగా ముందుకు పోతుంది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే.. మొదటికే మోసం వస్తుంది." అని కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ నేతలకు రాష్ట్రం గురించి అవగాహనే లేదని ఆయన విమర్శించారు. ఖమ్మం జిల్లాను అనుకొని పారుతున్న గోదావరి నుంచి లక్షల క్యూసెక్కుల నీళ్లు వృథా అవుతున్నాయని, వాటిని ఒడిసి పట్టి ఖమ్మం జిల్లాకు సాగునీరు అందించాలన్న ఆలోచన కాంగ్రెస్ నాయకులకు ఎందుకు రాలేదని కేసీఆర్ ప్రశ్నించారు. సీతారామ ప్రాజెక్టు పూర్తయితే సీతమ్మసాగర్ నిండుకుండను తలపించి.. మధిర నియోజకవర్గంలో కరువు అనే మాట వినిపించదని ఆయన అన్నారు. ఇంత మంచి ప్రణాళికలతో ముందుకెళ్తున్న బారాసకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**50 ఏళ్లల్లో కనీసం మంచినీళ్లు కూడా ఇవ్వలేకపోయారు..**

వైరాలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ మాట్లాడారు. "ప్రజాస్వామ్యంలో ప్రజల వద్ద ఉన్న బలమైన ఆయుధం.. ఓటు. సరిగా ఆలోచించి సరైన వ్యక్తికి ఓటేస్తే రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుంది. ఏ రాష్ట్రం అయినా బాగుపడిందా.. లేదా.. అనేది చెప్పడానికి కొన్ని అంశాలు ఉంటాయి. వాటిలో ప్రధానమైనది తలసరి ఆదాయం. ఇవాళ తలసరి ఆదాయంలో తెలంగాణ దేశంలోనే ప్రథమ స్థానంలో ఉంది. కాంగ్రెస్ హయాంలో పట్టణాలు, గ్రామాల పరిస్థితి ఎలా ఉండేదో ప్రతి ఒక్కరికీ తెలుసు. ఇప్పుడు భారాసు తీసుకొచ్చిన మార్పులు ఎలా ఉన్నాయో కూడా ప్రజలు గమనించవచ్చు. ఎన్నో అద్భుతమైన పనులు చేసుకున్నాం. 50 ఏళ్ల కాంగ్రెస్ పరిపాలనలో ప్రజల జీవితాలు ఎలా ఉన్నాయి? భారాస అధికారంలోకి వచ్చిన తర్వాత పదేళ్లలో ఎలాంటి మార్పులు వచ్చాయో ప్రజలు ఆలోచించాలని కోరుతున్నాను. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇందిరమ్మ రాజ్యం తెస్తామంటున్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు జరిగిన మంచి ఏదీ లేదు. లేనోడు మరింత పేదోడిగా మారిపోయారు. ఎవరికీ ఎలాంటి ప్రయోజనం జరగలేదు. వైరా ప్రాజెక్టు కింద నీళ్లు పారితే గతంలో పన్నులు వసూలు చేశారు. భారాస వచ్చాక పన్నులు రద్దు చేశాం. పోడు భూముల పంపిణీ కింద 3,650 కుటుంబాలకు 7,140 ఎకరాలకు పట్టాలు ఇచ్చాం. పోడు భూములు ఇవ్వడంతో పాటు రైతుబంధు అమలు చేస్తున్నాం. 3,659 తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చాం. వైరాలో 45 తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చాం. 50 ఏళ్లల్లో కనీసం మంచినీళ్లు కూడా ఇవ్వలేకపోయింది ఈ కాంగ్రెస్. మిషన్ భగీరథ ప్రాజెక్టు పూర్తి చేసి ఇంటింటికీ మంచి నీరు ఇవ్వలేకపోతే.. ఓట్లు అడగమని చెప్పా. చెప్పినట్టుగానే పూర్తి చేశాం.. మంచినీరు అందించాం. ఇవాళ తెలంగాణలో అమలవుతున్న పథకాలు, జరిగిన అభివృద్ధిని ప్రతి ఒక్కరూ గమనించాలి.

# బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ..
# తెలంగాణలో మూడు రోజులు వర్షాలు..

(మొదటి పేజీ తరువాయి )

గాలుల ప్రభావంతో గ్రేటర్ హైదరాబాద్‌లో ఉష్ణోగ్రతలు స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. నగరంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 31.3 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రతలు 19.1 డిగ్రీలుగా నమోదయ్యాయి. గాలిలో తేమ 41 శాతంగా నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. ఇక హైదరాబాద్‌లోని కొన్ని ప్రాంతాల్లోనూ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఈనెల 23-26 వరకు హైదరాబాద్‌లో పలు చోట్ల వర్షాలు పడతాయన్నారు. ఆకాశం మేఘావృతమై ఉంటుందని చెప్పారు. ఏపీలోని ఉత్తర కోస్తా, యానాంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలకు అవకాశం ఉందంటున్నారు. బుధవారం నుంచి మోస్తరు, ఉరుములతో కూడిన జల్లులు కురుస్తాయంటున్నారు. దక్షిణ కోస్తాలో తేలికపాటి నుంచి మోస్తరు, ఉరుములతో కూడిన జల్లులకు అవకాశం ఉందని తెలిపారు. కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలకు అవకాశం ఉందని చెప్పారు.

# ఇండియాలో 'మినీ బ్రెజిల్'..
# ప్రధాని సైతం ఫిదా.. ఆ ఊరు ఎక్కడుందంటే..!

(మొదటి పేజీ తరువాయి )

వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌ను ఒక్క డిస్నీ హాట్ స్టార్‌లోనే సుమారు ఆరు కోట్ల మంది వీక్షించగా టీవీలలో అయితే రేటింగుల రికార్డులన్నీ మటుమయమయ్యాయి.

ప్రపంచవ్యాప్తంగా అత్యంత క్రేజ్ ఉన్న ఫుట్‌బాల్‌కు మనదగ్గర క్రేజ్ లేదని చెప్పకతప్పదు. గతేదాది ఫిఫా వరల్డ్ కప్ నుంచే ఈ క్రీడపై యూత్‌లో అంతో ఇంతో క్రేజ్ పెరుగుతోంది. భారత్ కూడా ఫుట్‌బాల్ ఆడుతున్నా ఎవర్నైనా పిలిచి భారత ఫుట్‌బాల్ సారథి ఎవరని అడిగినా చెప్పలేని

దేశంలో కూడా కేరళ, పశ్చిమబెంగాల్, ఈశాన్య భారతంలోని కొన్ని చోట్ ఫుట్‌బాల్‌కు ఉన్న క్రేజ్ మరే రాష్ట్రంలోనూ కనిపించదు. అయితే మధ్య భారతంలో కూడా ఇటీవల కాలంలో ఓ గ్రామం ఫుట్‌బాల్‌కు అడ్డాగా మారుతోంది. ఆ గ్రామాన్ని ఇప్పుడు భారత్‌లో 'మినీ బ్రెజిల్' అని పిలుస్తున్నారు. ఇంతకీ ఆ ఊరు ఎక్కడుంది..? దాని కథ కమామీషు ఏంటంటే..

మధ్య భారతాన మరో బ్రెజిల్

మధ్యప్రదేశ్‌లోని షాదోల్ జిల్లా బిచార్‌పూర్ మినీ బ్రెజిల్ గా ప్రసిద్ధికెక్కుతోంది. గత కొన్నాళ్లుగా ఈ ఊరిపేరు సోషల్ మీడియాలో మార్మోగిపోతోంది. స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సైతం తన 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ఈ గ్రామం గురించి ప్రస్తావించి ప్రశంసలు గుప్పించారు. గిరిజన ప్రాంతమైన షాదోల్లో బిచార్‌పూర్ మారుమూల పల్లె. ఇక్కడ్నుంచి ఇప్పటికే 45 మంది ఫుట్‌బాలర్లు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో రాణిస్తున్నారు. సంజయ్ కుండె, రజినీ సింగ్, లక్ష్మీ సాహిస్, అనిల్ సింగ్ గోండ్, హనుమాన్ సింగ్‌లు జాతీయ స్థాయిలో మెరుస్తున్నారు.

## రోజురోజుకి ఊపందుకుంటున్న బీజేపీ.



**వరంగల్ జిల్లా /సంగెం /నవంబర్ 21/అక్షరం న్యూస్.**

సంగెం మండలం, రామచంద్రాపురం గ్రామంలో మండల అధ్యక్షుడు బుట్టి కుమారస్వామి అధ్యక్షతన ఇటుకల కరుణాకర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన 200 మందికి పైగా యాదవ సంఘం నాయకులు, కార్యకర్తలు మరియు కుల సంఘ పెద్దలు ప్రధాని శ్రీ నరేంద్రమోడీ పాలన, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై డా. పగడాల కాళీ ప్రసాద్ రావు నాయకత్వాన్ని బలపరుస్తూ భారతీయ జనతా పార్టీలోకి చేరడం జరిగింది. వారికి బిజెపి కండువా కప్పి పార్టీలోకిడా. పగడాల కాళీ ప్రసాద్ రావు పరకాల నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆహ్వానించారు.

## గడపగడపకు బీఆర్ఎస్ పార్టీ



**రాజన్న సిరిసిల్ల తంగళ్ళపల్లి/నవంబర్ 21, (అక్షరం న్యూస్):**

తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ గ్రామ సర్పంచ్ బైరి శ్రీవాణి రమేష్ ఆధ్వర్యంలో 4, 5వ వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిరిసిల్ల ఇంత అభివృద్ధి చెందిందంటే దానికి కారణం కేటీఆర్ అన్నారు. రైతుల కోసంఆలోచించి రైతు బీమా రైతు బంధు వంటి పథకాల ను పెట్టిన ఘనత మన కేసీఆర్ కే దక్కింద న్నారు. మన కేటీఆర్ ను భారీ మెజారి టీతో గెలిపించాలని అన్నారు. బీఅర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటా తిరుగుతూ మ్యానిపెస్టో పత్రాలను ఇంటింటా పంచుతూ కారు గుర్తుకు ఓటేయాలని కోరుతూ ప్రచారం చేశారు.

## ఏనుగు గుర్తు కి ఓట్ వేసి గ్రామాల అభివృద్ధికి బాటలు వేయాలి

### -బిఎస్పి మండల ఇంచార్జి ప్రేమ్ కుమార్



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్21/అక్షరం న్యూస్:-**

మండల పరిధిలోఅయిజ మండలంలో వివిధ గ్రామాలలో బీఎస్పీ పార్టీ ప్రచారం చేపట్టారని బిఎస్పి పార్టీ అధికారంలోకి రానున్నదని పార్టీ,ఏనుగు గుర్తు కి ఓట్ వేసి గ్రామాల అభివృద్ధి కి బాటలు వేయాలని ప్రేమ్ కుమార్ ప్రజలను పేర్కొన్నారు. అనంతరం అయిజ మండలంలో ఉత్తానూర్ భుంపుర్, ముగొనిపల్లీ , టీటీ దొడ్డి సిందనూర్ మరియు కుట్కనూర్ గ్రామాలలో ప్రచారం జోరుగా నిర్వహించారు. మరియు మండల ఇంఛార్జి ప్రేమ్ కుమార్ అధ్వరంలో గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేస్తూ బీఎస్పీ పార్టీ తరపున డాక్టర్ ఆర్ఎస్ ప్రసన్న కుమార్ కి ఏనుగు గుర్తు కి ఓట్ వేసి గ్రామాల అభివృద్ధి కి బాటలు వేయాలని ప్రేమ్ కుమార్ ప్రజలను కోరారు. అయిజ మండలం అభివృద్ధి చెందాలంటే ఉన్నత విద్యను అభ్యసించిన డా ఆర్ ఎస్ ప్రసన్న కుమార్ ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఆయన అన్నారు. అలాగే కుట్క నూర్ యువకులు మహేష్,ఎబెలు, దనరజు బీఎస్పీ పార్టీ లో చేరారు.ఈ కార్యక్రమం లో అయిజ మండల నాయకులు హానుమన్న, చిన్న, మాలిక్ బాషా,రవి,ప్రవీణ్, ధన్ రాజు,ధను,మహేష్ మరియు అబెలు పాల్గొన్నారు.

## నామినేషన్ అభ్యర్థులు,వారి పోలింగ్ సమక్షంలో ఈ.వీ.ఎం. మిషన్ ల 2వ రాన్ డో మై జేషన్ కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించబడింది

### ఎన్నికల సాధరాన పరిశీలకులు రాజేష్ సింగ్ రాణా,రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ



**జ్యోతి నగర్ నవంబర్ 21 పెద్దపల్లి జిల్లా న్యూస్**

23-రామగుండం నియోజవర్గ పరిధిలోని రిటర్నింగ్ కార్యక్రమం నందు మంగళవారం నాడు ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రాణా,రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ ఆధ్వర్యంలో నామినేషన్ అభ్యర్థులు వారి పోలింగ్ ఏజెంట్ ల సమక్షంలో ఈ.వీ.ఎం. మిషన్ ల 2వ రాండోమేజేషన్ కార్యక్రమం నిర్వహించబడింది.మొత్తం ఇ.వి.ఏమ్. మిషన్ల వరుస సంఖ్య,పోలింగ్ కేంద్రాల వరుస సంఖ్య, ఏ యే పోలింగ్ కేంద్రానికి ఎన్ని ఇ.వి.ఎమ్. మిషన్లు కేటాయించబడిన వివరాలను పూర్తి ప్రక్రియను నామినేషన్ అభ్యర్థులు,వారి ఏజెంట్ ల సమక్షంలో వారి ప్రతిపాదన మేరకు మొత్తం 3 రౌండ్ ల ద్వారా రాండోమైజేషన్ చేయడం జరిగింది.రాండోమైజేషన్ అనంతరం వివరాల పట్టికను ప్రింట్ కాపీ రూపం లో ప్రతి ఒక్క నామినేషన్ అభ్యర్థికి ఒక సెట్ అందజేయడం జరిగింది.ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రాణాలి మాట్లాడుతూ నామినేషన్ అభ్యర్థులు వారి ఏజెంట్ లకు ఎలాంటి సందేహాలు,వివరాలు,కంప్లైంట్స్ ఉన్నా తనకు తెలియజేయలని,సువిధ పోర్టల్ ఇతరఅంశాలపై సందేహాలను సూచనలను అడిగి తెలుసుకున్నారు.హెూమ్ ఓటింగ్ ప్రక్రియకు సంబంధించి 12 డి దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను నామినేషన్ అభ్యర్థులకు తెలియజేశారు, 22,23 నవంబర్ రోజులలో ఇంటి వద్ద నుంచి ఓటు పోలింగ్ నిర్వహించబడుతుందని,ఈ పోలింగ్ నాడు నామినేషన్ అభ్యర్థుల పోలింగ్ ఏజెంట్లు కూడా పాల్గొనవచ్చని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లిఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రాణా రామగుండం రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ నామినేషన్ అభ్యర్థులు,వారి పోలింగ్ ఏజెంట్ లులి పాల్గొనడం జరిగింది.

# బీఆర్ఎస్,కాంగ్రెస్ నుండి భాజాపా లో చేరికలు.



**హనుమకొండ/అత్మకూర్/నవంబర్ 22, అక్షరం న్యూస్.**

పరకాల నియోజకవర్గం అత్మకూర్ మండలంలో భాజాపా రోజు రోజుకు పుంజు కుంటుంనట్లు కనిపిస్తుంది...? వరుసగా గత మూడు రోజులుగా అత్మకూర్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో పలు కుల సంఘాలు నాయకులు స్వచ్ఛందంగా భాజాపా పార్టీ లో చేరుతున్నారు. మంగళవారం మండలంలోని నీరుకుళ్ళ గ్రామ బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన యువకులు ఆయా పార్టీలకు రాజీనామా చేసి బిజెపిలో చేరారు. భాజాపా పార్టీ రాష్ట్రంలో, కేంద్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నీరుకుళ్ళ మాజీ ఎంపీటీసీ మానగాని శంకర్, బలవంతుల రాజు, నాయినేని అమరేశ్వర్ రావుల ఆధ్వర్యంలో 50 మంది యువకులు నరేంద్ర మోడీ నాయకత్వం బలపరుస్తూ భాజాపా లో చేరారు.వారికీ ఆ పార్టీ రాష్ట్ర నాయకులు వంగాల సమ్మిరేడ్డి మాజీ ఎమ్మెల్యే ఒంటేరు జైపాల్, మంద ఐలయ్య కండువా కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతించారు.పార్టీలో చేరిన వారిలో జిర్ర శ్రీకాంత్ బోయిని రాజ్ కుమార్, గుండెబోయిన అజయ్, జిర్ర నాగరాజు, మోరే



శివకుమార్, కావటి నాగరాజు, దారబోయిన రాజకుమార్, నర్ర గోపీచంద్, నర్ర రాజ్ కుమార్ కోమండ్ల అఖిల్ మధుసూదన్, ఉడుత సాయికుమార్, ముదురుకోళ్ల సాయి మనగాని రాజశేఖర్, లక్కర్సు చందు, న్యాతకాని భాస్కర్, నర్ర రాకేష్, మానగాని ప్రశాంత్, కంబాల కృష్ణవంశీ, కంబాల రాజు, మానగాని నాగరాజు, మానగాని రాజకుమార్ మానగాని గణేష్, మానగాని మహేష్, సిద్ధ సంపత్ ,అన్నబోయిన విజేందర్, అన్నబోయిన సుమన్, కావటి సందీప్ కావటి రాజు పార్టీలో చేరారు. అనంతరం ఇటీవల ఈటెల రాజేందర్ సమక్షంలో చేరిన నీరుకుళ్ళ మాజీ ఎంపీటీసీ మానగాని శంకర్ ను బీజేపీ మండల కమిటీ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి, ఆత్మకూరు ఎంపీటీసీ బయ్య రమ రాజు, ఓబీసీ జిల్లా కార్యదర్శి సముద్రాల రవి, కిసాన్ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి, బుల్లి కొండ వెంకటేశ్వర్లు, భయ్య సదానందం, భయ్య అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కీ బిగ్ షాక్..

### -కాంగ్రెస్ పార్టీ లో చేరిన గొల్లపెల్లి సర్పంచ్

### -కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రజాపాలన అందిస్తాం..రేవూరి



**వరంగల్ జిల్లా /సంగెం /నవంబర్ 21/అక్షరం న్యూస్.**

వరంగల్ జిల్లా సంగెం మండలం గొల్లపల్లి గ్రామ బిఆర్ ఎస్ పార్టీ పార్టీ సర్పంచ్ మెరుగు మల్లేష్, పేరబోయిన రాజు,సీరబోయిన రజాక్,బండ బోయిన రాజు బిఆర్ ఎస్ పార్టీ కీ రాజీనామా చేసి గొల్లపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడుగు సమయ్య,మొంద్రాయి గ్రామ కమిటీ అధ్యక్షులు వడ్లకొండ వాసు గార్ల ఆధ్వర్యంలో పరకాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి సమక్షంలో లో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు,ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాధనంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని,బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు పరకాల నియోజకవర్గంలోని మహిళలు,రైతులు,యువత అభ్యున్నతికి కృషి చేస్తామని అన్నారు,కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు, మహిళలకు నెలకు 2500రూపాయలు ఇస్తామన్నారు, ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు ఇస్తామని పేర్కొన్నారు,ఉద్యోగాలకు సంబంధించి మ్యానిఫెస్టో ప్రకటించినట్లు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కొనగంటి సంపత్,మడత శ్రీనివాస్, ఏకాంబరం,లెక్కలపల్లి రవి మరియు తదితరులు పాల్గొన్నారు.

## జనసంద్రమైన కాంగ్రెస్ కార్నర్ మీటింగ్

### కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో అతిరథ మహారథులు



**భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ నవంబర్ 21**

భద్రాచలం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొదెం వీరయ్య గెలుపు కై కాంగ్రెస్ పార్టీ అతిరథ మహారథులు చర్ల మండలానికి విచ్చేశారు. కాంగ్రెస్ అగ్ర నాయకులు చర్ల మండలానికి విచ్చేయుచున్న సమాచారాన్ని నాయకుల ద్వారా కార్యకర్తల ద్వారా తెలుసుకున్న ప్రజలు మారుమూల ఏజెన్సీ ప్రాంతం నుండి గ్రామాల నుండి ప్రజలు తండోపతండాలుగా విచ్చేసారు. స్థానిక బస్టాండ్ సెంటర్ నందు జరిగిన కార్నర్ మీటింగ్ లో తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గత పది ఏండ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చెబుతున్న మాయమాటలు నమ్మకుండా మీ పవిత్రమైన అమూల్యమైన ఓటును పోదెం వీరయ్య హస్తం గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే గిరిజనులు ఎంతో కాలంగా ఇబ్బంది పడుతున్న పోడు భూముల సమస్యలను వెంటనే పరిష్కరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. తదుపరి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 70 నుండి 80 స్థానాలను గెలిచి అధికారంలోకి రావడం ఖాయమని ఆయన అన్నారు. త్వరలోనే ఇందిరమ్మ రాజ్యాన్ని సుస్థిరం చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎటువంటి తారతమ్యాలు లేకుండా అందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున మీ పవిత్రమైన ఓటును హస్తం గుర్తుపై వేసి పోదెం వీరయ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గడప గడప కు కాంగ్రెస్ పార్టీ ప్రచారం.

**కరీంనగర్/సైదాపూర్,నవంబర్21(అక్షరం న్యూస్)**

:మండలంలోని రాములపల్లి,దుద్దెనపల్లి, అరెపల్లి,సైదాపూర్ తదితర గ్రామాల్లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జడ్పటీసీ గుండారపు శ్రీనివాస్,బొద్దుల తిరుపతి,అశోక్ కాంగ్రెస్ నాయకులు గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం నిర్వహించారు.వారు మాట్లాడుతూ...గ్రామాల్లో ప్రతి నోటా కాంగ్రెస్ మాట వినిపిస్తుందని,కాంగ్రెస్ పార్టీ హుస్నాబాద్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గెలుపు కాయం అని అన్నారు.రాములపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు చింతకుంట్ల మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొనకొండ సురేందర్ రెడ్డి రాములపల్లి గ్రామంలో గడపగడపకు ఇంటింటికి కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ఓటర్లకు వివరిస్తు,నవంబర్ 30న చేతి గుర్తుకు ఓటు వేసి పొన్నం ప్రభాకర్ ను బారి మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో దండ రామ్ రెడ్డి,పనికల మొగిలి,కందుల రాముణరెడ్డి, బేతి రాములు,గరిగే చంద్రయ్య దొనకొండ నరేందర్ రెడ్డి, చింతకుంట్ల తిరుపతి రెడ్డి ఇరుమండ్ల మహేందర్ రెడ్డి, గరిగే రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎక్సైజ్ కానిస్టేబుల్ గా ఎంపికైన లావణ్యను సన్మానించిన గ్రామ సర్పంచ్...!

-ఎదురుగట్ల గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన మాటేటి లావణ్యకు ఎక్సైజ్ కానిస్టేబుల్ గా ఎంపికైనందున వారిని సన్మానించిన గ్రామ సర్పంచ్ సోయినేని కరుణాకర్.




**రాజన్న సిరిసిల్ల/ వేములవాడ, నవంబర్ - 21 (అక్షరం న్యూస్):**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం లోని ఎదురుగట్ల గ్రామ సర్పంచి ఆధ్వర్యంలో ఇటీవల వెలువడ్డ కానిస్టేబుల్ ఫలితాలలో ఎక్సైజ్ కానిస్టేబుల్ గా ఎంపికైనటువంటి ఎదురుగట్ల గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన మాటేటి లక్ష్మీనారాయణ రేణుక గారి యొక్క కూతురు మాటేటి లావణ్య ఎక్సైజ్ కానిస్టేబుల్ గా ఎన్నిక కావడం జరిగింది వారిని గ్రామ సర్పంచ్ సోయనేని కరుణాకర్ మరియు వార్డు సభ్యులు గ్రామ ప్రజలు అందరూ కలిపి సన్మానం చేసినారు ఎదురుగట్ల గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన మాటేటి లావణ్య చిన్నప్పటి వారు కూలి చేసుకుంటూ వారి కూతుర్ని చదివిపించిన తల్లి తండ్రి మరియు కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో ఆమె చదువుకొని కానిస్టేబుల్ గా ఎంపిక కావడం మాకు అందరికీ ఎంతో గర్వకారణంగా ఉన్నది కావున మా గ్రామంలోని ఇంకా యువత ఎవరైతే చదువుకుంటున్నారో వారందరూ వారి యొక్క విజ్ఞాన్యాన్నిబట్టి వారు కూడా గవర్నమెంట్ జాబు పొందాలి అని చెప్పేసి కోరుకుంటున్నాము చిన్నప్పటినుంచి చదువు కొని ఎంతో కష్టపడి జాబు వచ్చినందున గ్రామ ప్రజలు మరియు అందరూ అభినందనలు తెలిపినారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వార్డు సభ్యులు మరియు ప్రజలు పాల్గొన్నారు

## బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను వ్యతిరేకిస్తూ బిజెపి పార్టీలో చేరిన పట్టణ మహిళలు...

### నర్సక్కపల్లి మాజీ సర్పంచ్ పసుల సంజీవయ్య ,పెద్ద రాజపేట మాజీ సర్పంచ్ తూర్పాటి ఎల్లక్క.



**హనుమకొండ /పరకాల/ నవంబర్ 21, అక్షరం న్యూస్.**

ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది బీజేపీ పార్టీలో నూతన ఉత్తేజం కొనసాగుతూనే ఉంది. రోజురోజుకు బిజెపి పార్టీ బలం పుంజుకుంటూ చాప కింద నీరుల నియోజకవర్గంలో ప్రతి ఓటరు బిజెపి పార్టీకి ఓటు వేసే విధంగా సంసిద్ధంగా ఉన్నారు. అందులో భాగంగా పరకాల నియోజకవర్గంలోని పరకాల పట్టణంలో మంగళవారం వివిధ పార్టీలకు చెందిన పట్టణ మహిళలు దాదాపు 1000 మంది బిజెపి పార్టీలో చేరారు. వారికి పరకాల పట్టణ ఎన్నికల ప్రచార కమిటీ కన్వీనర్ దుబాసి వెంకటస్వామి ఆధ్వర్యంలో పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ చేరికలలో లక్ష్మి పురం , పెద్ద రాజుపేట, అంబేద్కర్ దళిత కాలనీ వాసులు, నర్సక్కపల్లి మాజీ సర్పంచ్ పసుల సంజీవయ్య ,పెద్ద రాజపేట మాజీ సర్పంచ్ తూర్పాటి ఎల్లక్క , గాజుల కొమురయ్యగౌడ్, వలిపిరెడ్డి సాకేత్, చిట్టిమల్ల లక్ష్మణ, వంగాల రవితేజ, దామెర రఘు, కుక్కల రాకేష్ ,బోయిన దీపిక, ఊగ సుజాత, సాదు మంజులతో పాటు పరకాల పట్టణానికి చెందిన ముదిరాజులు, దళితులు, బీసీ సబ్బండ వర్గాలు చెందినవారు చేరారు. ఒక్కసారిగా పద్మశాలి భవనంలో మహిళలతో బిజెపి నినాదాలు హెూరెత్తాయి. పార్టీలో చేరిన మహిళలు మాట్లాడుతూ బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు వ్యతిరేకంగా బిజెపిలో చేరినట్లు తెలిపారు. నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలతో పాటు, తెలంగాణలో బీసీ ముఖ్యమంత్రిని ప్రకటించడంతో తమ బీసీ వర్గానికి చెందిన వ్యక్తిని ముఖ్యమంత్రిగా చేయాలనే ధ్యేయంతో మేము పార్టీలో చేరామని అన్నారు. పరకాల నియోజకవర్గంలో బీసీ ఎమ్మెల్యే అభ్యర్థి కాళీ ప్రసాద్ ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరం ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ఎమ్మెల్యేగా గెలిపించండి అభివృద్ధి చేస్తా.. కూనం నేని

## – సుజాతనగర్ మండలంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం
## –పూలదండలతో ఘన స్వాగతం పలికిన సిపిఐ శ్రేణులు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/నవంబర్ 21 సుజాతనగర్ మండలం అక్షరం న్యూస్ :**
వచ్చే శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ప్రజా సమస్యల పరిష్కారం అభివృద్ధి జరుగుతుందని కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి తమను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ సిపిఎం టీజేఎస్ ప్రజా పందా టిడిపి పార్టీలు బలపరిచిన సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు కోరారు మంగళవారం మండలాల్లోని సింగభూపాలెం పాత అంజనాపురం కొత్త అంజినాపురం రూప్ల తండా స్టేషన్ బేతంపూడి జామల తండా కొయ్య గూడెం నరసింహసాగర్ గ్రామాలలో కార్యకర్తలతో కలిసి ప్రచార వాహనాలపై భారీ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామాలలో మహిళలు పెద్ద ఎత్తున పూలు చల్లుకుంటూ మంగళహారతులు ఇస్తూ ఘన స్వాగతం పలికారు డప్పు చప్పుళ్ల మధ్య యువకులు కేరింతలు ఆనంద ఉత్సాహంతో పార్టీ జెండాలతో జనసంద్రహంతో గ్రామాలలో పండగ వాతావరణం నెలకొంది ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని 6 గ్యారెంటీ పథకాలతో పాటు ప్రజలకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు ఈ ప్రాంతంలో పోడు భూములకు సంబంధించిన రావలసిన పట్టాలు చాలా ఉన్నాయని ప్రభుత్వం ఏర్పడ్డాక వెంటనే అర్హులైన వారందరికీ పోడు పట్టాలు అందజేస్తామన్నారు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకొని బిల్లులు పెండింగ్ లో ఉన్న వారందరికీ ఐదు లక్షలు అందజేస్తామన్నారు తాను కొత్తగూడెం ఎంపీపీగా 2009 లో ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ప్రజల కోసం త్రాగునీరు రోడ్లు డ్రైనేజీలు పాఠశాలల భవనాలు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని అన్నారు నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజలకు సేవ చేసుకుంటా నాని ఓట్లు వేసి గెలిపిస్తే మీ కష్టసుఖాల్లో పాలుపంచుకొని అన్ని విధాలుగా కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా



కార్యదర్శి ఎస్కే షాబీర్ పాషా కాంగ్రెస్ జిల్లా నాయకులు నాగ సీతారాములు సిపిఐ మండల కార్యదర్శి భూక్య దసురు సంయుక్త కార్యదర్శి కుమారి హనుమంతరావు కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింతలపూడి శేఖర్ నాయకులు బాగా మోహన్ రావు సహాయ కార్యదర్శి వేల్పుల భాస్కర్ పొదిల శీను ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి జక్కుల రాములు సిపిఐ నాయకులు రామాంజనేయులు చిరుమామిళ్ల వెంకటేశ్వరరావు తాళ్లూరి పాపారావు తాళ్లూరు ధర్మారావు తాళ్ల వెంకటేశ్వర్లు భాగం కృష్ణ కుమారి కృష్ణ హతిరం శీల పోగు సురేష్ కాంగ్రెస్ నాయకులు కోటేష్ మడిపల్లి శ్రీను ఎట్టి వెంకటేష్ కాంగ్రెస్ సిపిఐ సిపిఎం ప్రజాపందా సంఘాల నాయకులు కార్యకర్తలు సానుభూతిపరు లు రైతులు మహిళలు పాల్గొన్నారు

# భారాసతోనే సంక్షేమ పథకాలు సాధ్యం

## -కాంగ్రెస్, భాజపా మాయమాటలు నమ్మి మోసపోవద్దు.
## -రాష్ట్ర గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్.

**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ నవంబర్ 21.**
రాష్ట్రంలో భారతీయ రాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నేతృత్వంలోనే సంక్షేమ పథకాలు అమలు జరుగుతాయని, ఆచరణ సాధ్యం కానీ హామీలతో కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీలు మాయమాటలు చెబుతున్నారని వాటిని నమ్మి ప్రజలు మోసపోవద్దని రాష్ట్ర గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నియోజకవర్గంలోని గూడూరు మండలంలో బీఆర్ఎస్ అభ్యర్థి బానోతు శంకర్ నాయక్ గెలుపు కోరుతూ రాష్ట్ర గిరిజన, స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ప్రచారం నిర్వహించారు .ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు సాధ్యం.బీజేపీ, కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి రావడానికి అమలు కాని హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేసేందుకు కుట్ర చేస్తున్నారు.ఉమ్మడి పాలనలో చుక్క నీళ్ళు లేని పరిస్థితి. ఇప్పుడు ఎండాకాలం కూడా చూడకుండా మంచినీళ్లు ఇచ్చింది కేసీఆర్. 60 ఏళ్ల పాటు ఎంతోమంది మారారు కానీ మంచినీళ్ల సమస్య తీర్చిదిద్ది కేసీఆర్ మాత్రమే సాధ్యమని అన్నారు. రూ..2000 రూపాయల పింఛన్ ఇచ్చి ముసలవ్వలను, తాతలను ఆదుకుంటున్నది మన కేసీఆర్,కాంగ్రెస్ 200 రూపాయల మాత్రమే పింఛన్ ఇస్తే 2000 చేసి పెట్టింది కేసీఆర్.
బీడీ కార్మికులు, నేత కార్మికులు, ఒంటరి మహిళలు.. ధైర్యంగా బతుకుతున్నారు అంటే కేసీఆర్ వల్లే.ఈసారి కారుని గెలిపిస్తే 5000 పింఛన్ చేస్తా అని కేసీఆర్ మేనిఫెస్టోలో పెట్టారు. కెసిఆర్ అంటే ఒక నమ్మకం చావు నోట్లో తలపెట్టి రాష్ట్రాన్ని సాధించింది కేసీఆర్.కళ్యాణ లక్ష్మి, కెసిఆర్ కిట్టు, న్యూట్రిషన్ కిట్టు ఇవన్నీ ఇచ్చింది కేసీఆర్.కాంగ్రెస్ పార్టీ వ్యవసాయాన్ని దండగ అంటే, కెసిఆర్ వ్యవసాయాన్ని పండగగా మార్చారు.రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పాలన కొనసాగుతుంది.రైతు విత్తనం నాటినప్పటి నుంచి పంట చేతికొచ్చిన ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది.రైతుబంధు, రైతు బీమా, పంటకు మద్దతు ధర, రైతు రుణమాఫీ చేసిన ఘనత మన కేసీఆర్ గారిది.కర్ణాటకలో రైతుల పరిస్థితి పెనం నుంచి పొయ్యి మీద పడ్డట్టు అయింది. కాంగ్రెస్ ను ఎందుకు గెలిపించాము అని లబో దిబో అంటున్నారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు బిజెపి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అమలవుతున్నాయో ఒక్కసారి అడగండి.
అడగంది అమ్మ అయినా పెట్టదు...కానీ మన ముఖ్యమంత్రి కేసీఆర్ అడగకుండానే అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు అండగా నిలిచారు.




ముఖ్యమంత్రి కెసిఆర్ మానుకోటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారు.ఇంకా అభివృద్ధి చేసుకుందాం. మరింత అభివృద్ధి జరగాలంటే కారు గెలవాలి.
భారాస అభ్యర్థి శంకరనాయక్ ని భారీ మెజారిటీతో గెలిపించాలి.కేంద్ర బిజెపి మాత్రంరూ.. 400 సిలిండర్ రూ.. 1000 చేసి పెదల్లో బ్రతుకులు మరింత భారం చేశారు.మన ప్రభుత్వం మళ్ళా రాగానేరూ.. 400 లకు సిలిండర్, రేషన్ పై సన్నబియ్యం,రూ.. 16000 రైతు బంధు,రూ.. 15 లక్షలకు ఆరోగ్య శ్రీ, కోటి కుటుంబాలకురూ.. 5 లక్షల బీమా ఇవ్వబోతున్నాము.జనవరిలో అసైన్డ్ భూములు పట్టా భూములు చేసుకోబోతున్నాం.ఒక్క గుంటా ఎవరు తీసుకోరు. ఉన్న భూములకు మిమ్మల్ని హక్కు దారులను చేస్తాం.బిజెపి, కాంగ్రెస్ వాళ్లకు చేసింది చెప్పుకునే ముఖం లేదు. అందుకే అడ్డగోలుగా తప్పుడు ప్రచారం చేస్తున్నారు.కారు గుర్తుకు ఓటు వేసి భారాస పార్టీ అభ్యర్థి శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ అత్యధిక మెజార్టీ గెలిపించాలని కోరారు. ప్రచారంలో భారాస అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్, జెడ్పి చైర్ పర్సన్ కుమారి ఆంగోత్ బిందు, జెడ్పిటిసి సుచిత్ర, భారాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓటేయ్యాలి.

**హుస్నాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితెల సతీశ్ కుమార్ ని బారి మెజారిటీతో గెలిపించాలి.**
**బిఆర్ఎస్ యువ నాయకులు వొడితెల ఇంద్రనీల్.**






**కరీంనగర్/సైదాపూర్,నవంబర్21(అక్షరం న్యూస్):**
అభివృద్ధిని చూసి ఓటేయ్యాలనీ,హుస్నాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితెల సతీశ్ కుమార్ ని బారి మెజారిటీతో గెలిపించాలని బిఆర్ఎస్ యువ నాయకులు వొడితెల ఇంద్రనీల్ అన్నారు.మంగళవారం మండలకేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొండ గణేష్,యువకులు,పార్టీ నాయకులతో మాట్లాడుతూ... గత రెండు సార్లు ఎమ్మెల్యే గా గెలిచిన సతీష్ కుమార్ నియోజకవర్గం ను అభివృద్ధి చేశారన్నారు.సీఎం కెసిఆర్ హేట్రిక్ విజయం సాధిస్తరన్నారు.ఈ కార్యక్రమం లో సింగిల్ విండో చైర్మన్ కొత్త తిరుపతి రెడ్డి,ఉప సర్పంచ్ కొత్త మధు సుదన్ రెడ్డి,ఫ్యాక్స్ డైరెక్టర్ మునిపాల రవి, మండల నాయకులు కొత్త సూర్య ప్రకాష్ రెడ్డి,మునిపాలా శ్రీనివాస్,కచ్చు రవీందర్,దుం పేటి ఆంజనేయులు, రామస్వామిలు ఉన్నారు.మండలంలోని ఎలబోతారం గ్రామంలో టిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్ గెలుపు కోసం ఇంటింటా ప్రచారంలో భాగంగా కారు గుర్తు తో ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటెయ్యాలని ప్రచారం నిర్వహించిన వారిలో మాజీ సర్పంచ్ మారబోయిన శ్రీనివాస్ గ్రామ మహిళా అధ్యక్షురాలు రావుల కవిత టిఆర్ఎస్ నాయకులు నమిండ్ల రాజు నమిండ్ల సంపత్,మిడిదొడి సుధాకర్,నూనె సంతోష్, మాట్లాడుతు... బీమా ప్రతి ఇంటికి ధీమా ఐదు లక్షల బీమా రాష్ట్రంలో తెల్ల కార్డు ఉన్న అందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తామని వృద్ధులకు ఆసరా పెన్షన్ 5016, దివ్యాంగులకు 6000 రూపాయల పెన్షన్ పెంపు రైతులకు రైతుబంధు 16 వేల రూపాయల పెంపు అగ్రవర్ణాల కులాలకు గురుకుల పాఠశాల ఏర్పాటు కేసిఆర్ ఆరోగ్య రక్ష కింద 15 లక్షల ఆరోగ్య భీమా వర్తింపు మహిళలకు సౌభాగ్య లక్ష్మి కింద గౌరవ వేతనం 3000 రూపాయలు పేద కుటుంబానికి గ్యాస్ సిలిండర్ 400కే సరఫరా,మహిళా సమైక్యలకు సొంత భవనాల నిర్మాణానికి తోడ్పాటు ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు గృహలక్ష్మి పథకం వర్తింపు చేస్తామని గ్రామంలో ఇంటింటికి తిరిగి తెలంగాణ ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వంలో ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిస్తూ రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి సతీష్ కుమార్ ను కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ కారు గుర్తుకు ఓటు వేస్తామని నినాదాలు చేస్తూ ప్రచారం నిర్వహించారు.

## సిరి కాటన్ జిన్నింగ్ మిల్లులో ఐటీ అధికారులసోదాలు



**జనగామ జిల్లా / రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) నవంబర్ 21 :**
ఎన్నికల కోడ్ నియమావళి అమలులో ఉన్నందున కాటన్ మిల్లుయజమానుల నుండి బ్యాంకు ద్వారా కోట్ల రూపాయల్లో లావాదేవీలు జరుగుతుండడంతో అనుమానం వచ్చిన ఐటి అధికారులు, రాజకీయ నేతలతో ఏమైనా మిల్లు యజమానులకు సంబంధాలు ఉన్నాయా లేక పత్తి అమ్మగా వచ్చిన రైతుల సొమ్మేనా అనే కోణంలో కూడా మంగళవారం ఉదయం 8 గంటలకే మండలం కేంద్రంలోని సిరి కాటన్ జిన్నింగ్ ఇండస్ట్రీస్,ఇండస్ట్రీస్ లలో ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు. మరోవైపు మూడు వాహనాల్లో వచ్చిన ఐటి అధికారులు, సిఆర్పిఎఫ్ బలగాలతోభారీ బందోబస్తు మధ్య మిల్లులోకి ప్రవేశించారు. ఆ సమయంలో మిల్లులో పనిచేస్తున్న సూపర్వైజర్, ఇతర సిబ్బంది నుండి సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని ఆఫీస్ రూమ్ లో గల రికార్డులను ఐటి అధికారులు పరిశీలించారు.ఇంకోవైపు సిరి కాటన్ మిల్లులోకి ప్రవేశించిన అధికారులు ప్రధాన గేటుకు తాళం వేసి బయట నుండి కొత్తవారు రాకుండా, లోపల ఉన్నవారు సైతం బయటకు వెళ్లకుండా గట్టి భద్రత చర్యలు చేపట్టారు. ఉదయం వేళ కావడంతో మిల్లు యజమాని అందుబాటులో లేరు. ఐటి అధికారుల వెంట సిఆర్పిఎఫ్ బలగాలు కూడా పెద్ద ఎత్తున రావడం జరిగింది. సిరి కాటన్ జిన్నింగ్ ఇండస్ట్రీస్ యజమాని సునీల్ నర్సంపేటకు చెందిన వ్యక్తి కాగా , అయన ఇటీవలే రఘునాథపల్లి మండల కేంద్రంలో కాటన్ జిన్నింగ్ మిల్లును ఏర్పాటు చేశారు.పూర్తి వివరాల కోసం ఐటి అధికారులను వివరణ కోరగా వారు అందుకు నిరాకరించారు.

## సభ ప్రాంగణాన్ని పరిశీలించిన భాజపా నాయకులు.



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ నవంబర్ 21**
ఈనెల 27వ తేదీన జిల్లాలో జరగబోయే సకల జనుల విజయ సంకల్ప సభ ప్రాంగణాన్ని భాజపా నాయకులు పరిశీలించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా భారత ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొనున్నారు, సభ ప్రాంగణంలో జరుగుతున్న పనులను మాజీ రాజ్యసభ సభ్యులు,జాతీయ కార్యవర్గ సభ్యులు గరికపాటి మోహన్ రావు,మాజీ ఎంపీ సురేష్ రెడ్డి, రామచంద్రు నాయక్ ,ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షుడు అశోక్ రెడ్డి,కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి,జిల్లా ఇంఛార్జి ప్రభాకర్ రెడ్డి,జిల్లా అధ్యక్షుడు రాంచందర్ రావుల తో కలిసి సభ ప్రాంగణాన్ని మహబూబాబాద్ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి హుస్సేన్ నాయక్ పరిశీలించారు. వారి వెంట భాజపా స్టేట్ కౌన్సిల్ మెంబర్ శశివర్ధన్ రెడ్డి,లక్ష్మణ్ రావు ,జిల్లా సీనియర్ నాయకులు, మాజీ %గ్లుజ% ధర్మ రెడ్డి ,డోర్నకల్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సంగీత ,%యు% మోర్చా రాష్ట్ర నాయకులు రాజు నాయక్ ,అసెంబ్లీ కన్వీనర్ లు సిద్దార్థ రెడ్డి, పూర్ణచందర్,జిల్లా ఉపాధ్యక్షుడు సురేందర్,జిల్లా కోశాధికారి శ్యామ్ సుందర్ శర్మ,జిల్లా ప్రధాన కార్యదర్శులు వెంకన్న,మహేష్,ప్రభాస్ ,గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు రాంబాబు ,కిరణ్ ,శోబాన్,బాలు,రమేష్, తదితరులు ఉన్నారు.

## పరకాల పట్టణ కాంగ్రెస్ బీజేపీ నుండి కొనసాగుతున్న చేరికలు.

**హనుమకొండ/పరకాల/నవంబర్ 21, అక్షరం న్యూస్.**
పరకాల నియోజకవర్గంలోని పరకాల పట్టణం నందు 6వ వార్డ్ కి చెందిన పలువురు కాంగ్రెస్ బీజేపీ యువ నాయకులు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమ ద్వారా నియోజకవర్గంలోని యువతకి పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పిస్తాం అన్నారు. పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చేరినవారు పి. శివ, అల్లే ప్రశాంత్, శివకుమార్, గణేష్, వినయ్,గణేష్,అర్జున్,శ్రీకాంత్,పట్టాభి, శ్రీకాంత్,శ్రావణ,రాజు,అనిల్,శ్రీను,వెంకటేష్,రవితేజ,రాకేష్, చందు, హనుమంతు, నవీన్,శ్రీకాంత్,నవీన్,చిరంజీవి,రాకేష్,చింటు,రాజు, రాజ్ కుమార్,అన్వేష్ తదితరులు చేరారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## అలంపూర్ ప్రజాగర్జన సభను విజయవంతం చేయాలని
## –టీపీసీసీ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి షేక్షవాలి ఆచారి



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్21/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలో అలంపూర్ ప్రజాగర్జన సభను విజయవంతం చేయాలని టీపీసీసీ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి షేక్షవాలి ఆచారి అన్నారు. అలంపూర్ నియోజకవర్గ అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో ఏఐసిసి మాజీ ఎమ్మెల్యే డా సంపత్ కుమార్ ఆధ్వర్యంలో అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో 30 ప్లేస్ గ్రౌండ్లో బుధవారం 12:00 గంటలకు ప్రజాగర్జన భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నాం కావున సభను విజయవంతం చేయాలని టీపీసీసీ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి షేక్షవాలి ఆచారి మీడియా సమావేశంలో పేర్కొన్నారు. మరియు జరగబోయే ప్రజాగర్జన సభ కు ముఖ్యఅతిథిలుగా ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి,తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ విజయశాంతి విచ్చేసున్నారు. కావున ప్రజాగర్జన భారీ బహిరంగ సభ కు కాంగ్రెస్ నాయకులు,ప్రజాప్రతినిధులు,ప్రజలు, రైతులు,ఉద్యమకారులు,నిరుద్యోగులు,విద్యార్థులు, సబ్బండ జాతులు ఏకంగా వచ్చి ప్రజాగర్జన సభను విజయవంతం చేయాలని తెలంగాణ నెరవేరలేదు కాబట్టి ఏ తెలంగాణ ప్రజల కోసం తల్లి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చిందో మళ్ళీ వాళ్ళ తల్లి సోనియాగాంధీ అధికారంలోకి వస్తే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణ సమాజం ప్రజలు అందరూ కాంగ్రెస్ పార్టీ రావాలని ఆకాంక్షిస్తున్నారు కాబట్టి అల్లంపూర్ ప్రజలు ఏదైతే ఆర్డిఎస్ మీద ఉన్నటువంటి టిఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి వాళ్లే ,ఎమ్మెల్యేలు వాళ్ళ, ఎంపీలు వాళ్లే ,దాదాపు 79 గ్రామాలు నీళ్లు రాక ఎండిపోయి రైతుల రోడ్లపై పడుతుంటే నాయకులు జయప్రదం చేయాలన టీపీసీసీ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి షేక్షవాలి ఆచారి తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్ష్మికాంతారావు,మధు,మండల అధ్యక్షుడు జయన్న, కౌన్సిలర్ దేవరాజు,చిన్న తాంద్రపాడు సుధాకర్,మైనర్ బాబు,సురేష్,పాండురంగ, శంబశివుడు,వర్మ,శివ,వెంకటేష్, కాంగ్రెస్ పార్టీనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వం కుటుంబ పాలన తప్ప చేసింది ఏమీ లేదు...

**రాజన్న సిరిసిల్ల జిల్లా /వీర్నపల్లి మండలం/ నవంబర్ 21 (అక్షరం న్యూస్):**



మండల కేంద్రంతో పాటు గర్జనపల్లి వన్ పల్లి అడిగి పదిల గ్రామాల్లో గొడుగు సంజీవ్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. స్వాతంత్ర అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న లగిశెట్టి శ్రీనివాస్ గుర్తు బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 సంవత్సరాల పాలనలో కుటుంబ పాలన తప్ప ఏ ఒక్క గ్రామంలో కూడా అభివృద్ధి జరగలేదని అన్నారు. మాయమాటలు చెప్పి ప్రజలను మభ్యపెట్టి విధిస్తాం అది ఇస్తామని చెప్పి మోసం చేస్తున్నారని అన్నారు. ఒక్కసారి స్వతంత్ర అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న లగిశెట్టి శ్రీనివాస్ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి లగిశెట్టి శ్రీనివాసులు భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సతీష్ ,సుమంత్, శ్రీనివాస్, ప్రణయ్, శేఖర్ ,తదితరులు పాల్గొన్నారు.

## పదేళ్ళలో బిఆర్ఎస్ పార్టీ చేసిందేమీ లేదు..

### కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు కరుణాకర్

హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 21 (అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలో హుస్నాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ మంగళవారం ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా నాయకులు పచ్చునూరి కరుణాకర్ ఆ పార్టీకి రాజీనామా చేసి సుమారు 100 మందితో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం కరుణాకర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలు ప్రజలకు చేసిందేమీ లేదని, దళితులకు దళిత బంధు, డబుల్ బెడ్ రూమ్ అని 10 సంవత్సరాల ఆశచూపి మోసం చేసిందని మాట్లాడారు. యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించకుండా రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీని మళ్లీ గెలిపిస్తే రాష్ట్రాన్ని అమ్ముతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు పోలు సాయి చందు, ఎల్కపల్లి రామారావు, కొదురుపాక మొగిలి, చిట్టెంపల్లి చిరంజీవి, గంగిరెడ్డి సురేష్, సురుగురి విష్ణు, సురుగురు జైపాల్, గుండేటి శివాజీ, గుండేటిరవీందర్ సాతూరి నరసయ్య, సదానందం, శ్రీనివాస్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు తాళ్లపల్లి సదానందం, శ్రీనివాస్ రెడ్డి, మాచర్ల సదానందం, డబ్బా శంకర్, మాచర్ల కుమారస్వామి, చాగంటి వెంకటేశ్వర్లు, పోలు పరమేష్, తిరుపతి, డ్రైవర్ వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.



# ధర్మారెడ్డి మంచి నాయకుడు, మంచి చేసే వారిని గెలిపించండి.

**హెూమ్ మంత్రి మహ్మద్ అలీ.**

**మైనారిటీల కోసం అండగా నిలిచిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ.**

**ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా.**





**హనుమకొండ/ పరకాల/ నవంబర్ 21,అక్షరం న్యూస్.**

పరకాల నియోజకవర్గంలోని పరకాల పట్టణం ఎం ఎస్ ఆర్ ఫక్షన్ హల్ లో జరిగిన మైనారిటీల ఆత్మీయత సమ్మేళనంలో పాల్గొన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, హెూమ్ మంత్రి మహ్మద్ అలీ, పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర హెూమ్ మంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి మహ్మద్ అలీ మాట్లాడుతూ ధర్మారెడ్డి మంచి నాయకుడని, వారు నియోజకవర్గంను చాలా అభివృద్ధి చేసారని, మైనార్టీల కోసం ఎంతో చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ గెలవాలంటే ధర్మారెడ్డి గెలవాలని వారిని అధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని అన్నారు. ధర్మారెడ్డి గెలిస్తే కేసీఆర్ ని గెలిపించినట్టని, కేసీఆర్ గెలిస్తే మన మైనార్టీల కోసం మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తారని అన్నారు.ధర్మారెడ్డి కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ లాగా బోలా వ్యక్తిని, కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజల బాగుకోసం ఏ విధంగా ఆలోచిస్తారో, ధర్మారెడ్డి కూడా తన నియోజకవర్గ ప్రజల కోసం అదే విధంగా ఆలోచిస్తారని అన్నారు. కేసీఆర్ తప్ప ఏ నాయకుడు మన వర్గంను అదుకోలేదని ఒక్క కేసీఆర్ తప్ప ఎవరూ లేరని అలాంటి నాయకుడిని మనం కాపాడుకోవాలని అన్నారు.

ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ గతంలో పరిపాలించిన పార్టీలు ముస్లింలను కేవలం ఓటుబ్యాంక్ గానే చూశాయని, స్వాతంత్ర్యం వచ్చి ఆరు దశాబ్దాలు దాటినా మైనారిటీల బతుకులు మారలేదని, వెలుగులు కానరాలేద అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ప్రభుత్వం మైనారిటీల అభ్యున్నతికి అనేక సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసామని, షాదీముబారక్, మైనారిటీ గురుకులాలు, ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు, ఇమామ్, మౌజన్‌కు గౌరవవేతనం, హజ్ యాత్రికులకు ఏర్పాట్లు, పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణలాంటి అనేక కార్యక్రమాలు మైనారిటీల ప్రగతికి మైలురాయిగా నిలిచాయని,ఎన్నికల్లో ఇచ్చినవేగాక ఇవ్వని హామీలు సైతం అమలు చేస్తూ మైనారిటీ జీవితాల్లో వెలుగు నింపుతున్నదని అన్నారు.రాష్ట్రం ఏర్పడిన తర్వాత మైనారిటీల కోసం ప్రత్యేకంగా 206 గురుకులాలు ఏర్పాటు చేసింది. నిరుపేద మైనారిటీ విద్యార్థులు విదేశాల్లో చదువుకోవడానికి ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం కింద ఒక్కో మైనారిటీ విద్యార్థికి రూ.20 లక్షలకు పైగా ఇస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# జోరు మీద ఉన్నా కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు...

**కారు ఎన్నికల తరువాత షెడ్డుకే పరిమితం.**
**పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం.రేవూరి గెలుపే లక్ష్యంగా కదిలిన మొగిలిచర్ల గ్రామం యువత.**



**వరంగల్ జిల్లా /గీసుకొండ మండలం/మున్సిపాలిటీ:**

గ్రేటర్ వరంగల్ మున్సిపాల్ కర్పొరేషన్ పరిధిలోని 15వ డివిజన్ మొగిలిచర్ల గ్రామ బిఆర్ ఎస్ పార్టీ కీ 10మంది రాజీనామా చేసి మొగిలిచర్ల గ్రామ నాయకులు పరకాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.వారిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి సాధారంగా ఆహ్వానించాడు .ఈ సందర్బంగా రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గం లో ఎమ్మెల్యే అవినీతి ఎక్కువైందనీ యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా వారి భవిష్యత్తు నాశనం చేస్తున్నారుని, కాంట్రాక్టర్లలో కోట్ల రూపాయిలు కమిషన్ తీసుకుంటున్నాడు అని, అందుకే అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపిస్తుంది అని అన్నాడు. ఇలాంటి అవినీతి బిఆర్ఎస్ పార్టీ నీ తరిమి కొట్టాలని యువతకు పిలుపునించాడు ,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తుంది అని అన్నాడు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,డివిజన్ నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ.



**హనుమకొండ/ పరకాల/ నవంబర్ 21,అక్షరం న్యూస్.**

పరకాల అభివృద్ధి ప్రదాత చల్లా ధర్మరేడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మంగళవారం 36వ బూత్ లో మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ ప్రతి ఇంటింటికి తిరుగుతూ రాష్ట్రానికి రక్షకుడు కేసీఆర్ అయితే పరకాలకు రక్షకుడు మన చల్లా ధర్మ రెడ్డి. ఆయన ద్వారానే పరకాల అభివృద్ధి జరిగిందని అన్నారు. బిఆర్ యస్ పథకాలు సామాన్యులను కూడా అభివృద్ధి లక్ష్యంగా ఉంటాయని అన్నారు. అధికారంలోకి రాగానే సౌభాగ్య లక్ష్మి పథకం ద్వార ప్రతి మహిళకు 3000 రూపాయలు ఇవ్వబడును, రేషన్ ద్వారా సన్న బియ్యం, 400కే గ్యాస్ సిలిండర్, ఆరోగ్య బీమా 15 లక్షల వరకు అగ్రవర్ణ పేదల కోసం రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 10వ వార్డు కౌన్సిలర్ పసుల లావణ్య రమేష్, వార్డు అధ్యక్షులు బూత్ అధ్యక్షులు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం, నగదు అందజేత




**రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ నవంబర్ -(అక్షరం న్యూస్):**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అంబేద్కర్ నగర్ లో నక్క శ్రీనివాస్ ఆదర్శ పేంటర్ అధ్యక్షులు గత నాలుగు రోజుల క్రితం పురుగుల మందు తాగి మృతి చెందాడు. బాధిత కుటుంబానికి అండగా అక్కేనపెల్లి భాస్కర్ స్పందించి15 వేల నగదు, రెండు రైస్ బ్యాగ్ లు అందజేశారు.ఈ కార్యక్రమానికి సహకరించిన రైస్ దాతలు హరితపత్ర ప్రాజెక్ట్ ప్రవేట్ లిమిటెడ్ సత్యవడ సంతోష్, నగదు దాతలు అలువాల చందు, బైరగొని శ్రీనివాస్, లేబర్ ఆఫీసర్ రఫీ, ఆకునూరి సుధీర్, ఏండి రషీద్, నర్మెట గణేష్, కల్లూరి వెంగల్ రావు, కలికొట శ్రీనివాస్, కత్తెర నరేష్, లింగంపెల్లి ప్రేమ్ కుమార్, ఎడ్ల శివ, ఏనుగు ఫానిందర్, వెంకట్ రెడ్డి, గడ్డం నరసయ్య, కూన చంద్రం, గున్నాల అరుణ లక్ష్మణ్, పుష శ్రీనివాస్, నర్మెట ప్రభుదాస్, పతురి మధు సుధన్, అడేపు శ్రీకాంత్, బొడ్డు శివాజీ, సిరిసిల్ల నర్సయ్య, గోడిసెల అజయ్ కుమార్, కిశారి రామకృష్ణ, ఏడిల్లి సుదర్శన్, సయ్యద్ కరీం, ఎగుమమిది కృష్ణ రెడ్డి, గాజుల గంగరాజు,భార్గవ్, బుడిమే రాము, గోనే ప్రకాష్ భవన నిర్మాణ కార్మిక సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు అక్కేనపెల్లి భాస్కర్, ఎల్లయ్య నాగరాజు, బాధిత కుటుంబ సభ్యుల పాల్గొన్నారు.

## హామీలు మరిచిన బిఆర్ఎస్ ను గద్దెదించాలి.

**అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రకాష్**



**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 21 (అక్షరం న్యూస్):**

తెలంగాణ రాష్ట్రంలో నియంతృత్వ పాలన సాగిస్తున్న బిఆర్ఎస్ పార్టీని గద్దెదించి, ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నట్లు తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం తెలిపారు. మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ములుకనూర్ లో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతరాజు లాల్లయ్య ఆదేశాలతో రాష్ట్ర, జిల్లా కమిటీలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపడం జరుగుతుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకపోవడం, నియంతృత్వ పోకడలతో ఆ పార్టీ గద్దెదించాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ తెలంగాణకు దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడేకరాల, దళితబంధు, డబుల్ బెడ్రూమ్ వంటి పథకాలను అమలు చేయకుండా మోసం చేసిందని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో పొన్నం ప్రభాకర్ ను గెలిపించాలని, ప్రత్యేక రాష్ట్రం కోసం పార్లమెంట్ లో పోరాడిన బిసి నాయకుడు పొన్నంను నియోజకవర్గ ప్రజలు భారీ మోజారీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి తొందూరి ఎల్లయ్య, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు జేరిపోతుల అంజన్న, హనుమకొండ జిల్లా అధ్యక్షులు అంబాల ఆనందం, జిల్లా కార్యదర్శి తాళ్లపల్లి జగన్మోహన్, భీమదేవరపల్లి మండల ఇంచార్జ్ తాళ్లపెల్లి బాలయ్య, నాయకులు జాల రవీందర్, తాళ్లపెల్లి అశోక్, సిద్ధిపేట జిల్లా కార్యదర్శి గడిపే ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు, ఆకునూరి వెంకటరాజం, విజయ్, పొన్నాల వినోద్, సుంచు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ‘పురుమల్ల’ ప్రచారానికి బ్రహ్మరథం

**కరీంనగర్ జిల్లా బ్యూరో,21 నవంబర్ (అక్షరం న్యూస్):**

ఇందిరమ్మ కాలనీ, డబుల్ బెడ్ రూం, రాముల పల్లి, యస్ సి కాలనీలలో ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్ ప్రచారంలో జనాల తో కిక్కిరిసిపోయింది ప్రజలు పెద్ద ఎత్తున హాజరై బ్రహ్మరథం పట్టారు. కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు ,నాయకులు ప్రచారాన్ని ఆసక్తిగా తిలకించారు ఇంటింటికి ప్రచారంలో పెద్ద సంఖ్యలో ప్రజానీకం హాజరు కావడం శీనన్న గెలుపు ఖాయమని ప్రజల్లో ధీమా వ్యక్తం అవుతుంది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్, నగప్రసద్, మహిళలు,యువత, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కరీంనగర్ లో ప్రభంజనం సృష్టిస్తున్న పురుమల్ల శీనివాస్ మాట్లాడుతూ, 108 అంబులెన్స్ తెచ్చింది ఎవరు...? ఫీజ్ రియంబర్స్మెంట్ తెచ్చింది ఎవరు...?
ఇందిరమ్మ ఇల్లు ఎవరిచ్చారు...? మాటిస్తే తప్పని కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.

కరీంనగర్ నియోజకవర్గంలోని ఒడ్డేపల్లి, కమాన్ పూర్, శ్రీరాములపల్లి, శాంతినగర్, చింతకుంట గ్రామాలలో కాంగ్రెస్ అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్ ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో పురుమల్ల శ్రీనివాస్ ప్రభంజనం సృష్టిస్తున్నాడు. రాష్ట్రంలో పక్కా కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది, కరీంనగర్ లో హస్తం గెలుస్తుంది అన్నారు. ఇచ్చిన ప్రతి హామిని అమలు చేస్తామని అన్నారు. మార్పు రావాలి, కాంగ్రెస్ రావాలి అనే నినాదం తో ఓటర్లు ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ కార్డులతో మీ ముందుకు వచ్చింది అదేవిధంగా ఏదైతే మాటిస్తే తప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇస్తానని 2014లో తెలంగాణ ఇచ్చింది అని మీరు ఆలోచించాలి అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరామ్మ రాజ్య స్థాపనే లక్ష్యమని దానికోసం నియోజకవర్గం లోని ప్రజలందరూ ఆశీర్వదించి ఈనెల 30వ తారీఖున జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మానిఫెస్టోలో ఉన్న పతకాలని కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వంలో, పది సంవత్సరాలు ఉన్న అభ్యర్థి ఇంతకుముందు ఎందుకు అభివృద్ధి చేయలేదు. ఇప్పుడు అభివృద్ధి ఎలా చేస్తారు ఈ హామీలకు మనం మోసపోవద్దు అని తెలిపారు. మనల్ని వద్దనుకొని పోయిన నాయకుని మనం ఓటేస్తే ఓటు వ్యర్థం అవుతుంది. కేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం రెండు పార్టీల మోసపూరిత హామీలను నమ్మొద్దు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యాప్రసన్న రెడ్డి, జిల్లా మహిళ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిరిపురం లావణ్య, మండల అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు,సీనియర్ నాయకులు బచవేని





మల్లేశం యాదవ్,యూత్ కాంగ్రెస్ నాయకులు బుస సందీప్, సీనియర్ నాయకులు కార్యకర్తలు,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రాంతంలోని పెట్రోల్ బంక్, చెక్ పోస్ట్ ల వద్ద వాహనాల తనిఖీలు, పర్యవేక్షణ

**మద్యం స్టాక్, విక్రయ వివరాలు రిజిస్టర్‌లలో పకడ్బందీగా నమోదు చేయాలి**

**మద్యం దుకాణ పరిసర ప్రాంతాల్లో తనిఖీలు,ఓటర్లను ప్రభావితం చేసే మద్యం,మాంసం,డబ్బు పంపిణీ వంటి ప్రలోభాలపై నిఘా ఉంచాలి**

**ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రాణా ఆదేశాల మేరకు ఎఫ్.ఎస్.టి,వి.ఎస్.టి,ఎస్.ఎస్.టి. బృందాల నిఘా**





**జ్యోతి నగర్ నవంబర్ 21 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

23 రామగుండం నియోజకవర్గం పరిధిలో లిఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రాణా ఆదేశాల మేరకు రామగుండం రిటర్నింగ్ అధికారి అరుణ శ్రీలి ఆధ్వర్యంలో ఎఫ్.ఎస్.టి,.ఎస్.ఎస్.టి,వి.ఎస్.టి. బృందాలు పర్యవేక్షణ లో భాగంగా పెట్రోల్ బంక్,వైన్స్ షాపుల పరిసర ప్రాతాల్లో ఆకస్మిక తనిఖీ లు జరుగుతున్నయని తెలిపారు.మంగళవారం తనిఖీ బృందాలు వైన్స్ షాప్,మద్యం దుకాణాల పరిసర ప్రాంతాల్లో ను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించాలని,షాపుకు కేటాయించిన మద్యం స్టాక్, ప్రతి రోజు చేసిన మద్యం విక్రయం వివరాలను పకడ్బందీగా రిజిస్టర్ లో నమోదు చేయాలని లిఎన్నికల సాధారణ పరిశీలకులు రాజ సింగ్ రాణాలి ఆదేశాలు జారీ చేశారు.ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేష్ సింగ్ రాణా ఆదేశాల మేరకులి మద్యం స్టాక్ వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలని, బెల్ట్ షాపులకు, వివిధ రాజకీయ పక్షాలకు బల్క్ గా మద్యం సరఫరా ఎట్టి పరిస్థితుల్లోనూ చేయరాదని, అక్రమంగా మద్యం సరఫరా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.మద్యం స్టాకును నిర్దేశించిన గోడౌన్ లలో మినహాయించి, మిగిలిన చోట డంప్ చేయరాదని,నిబంధనలను తప్పకుండా పాటించాలని,లేనియెడల కఠిన చర్యలు తప్పవని ఎన్నికల సాధారణ పరిశీలకులు పేర్కొన్నారు.అదేవిధంగా నియోజవర్గ ప్రాంతాల్లోనే ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద,పెట్రోల్ బంక్ లలో వాహనాలు తనిఖీ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే మద్యం,మాంసం,డబ్బు పంపిణీ, ఆసత్య ప్రచారం వంటి అసాంఘిక కార్యక్రమాల్లో జరగకుండా ఎఫ్.ఎస్.టీ,ఎస్. ఎస్.టి,వి.ఎస్.టి. బృందలు నియోజవర్గం లోని అన్ని ప్రాంతాల్లో నిరంతరం24/7 పర్యవేక్షణ,తనిఖీలు నిర్వహిస్తున్నాయని తెలిపారు.

## ఇంటి వద్ద నుంచి ఓటు, 12డి విధానం నవంబర్ -22,23 తేది లలో పోలింగ్


**మైక్రో అబ్జర్వర్ ల కేటాయింపు,విధి నిర్వహణలో సూచనలు,ఆదేశాలు జారీ చేయడం జరిగిం పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి జ్యోతి**



**జ్యోతి నగర్ నవంబర్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

23 రామగుండం నియోజవర్గ పరిధిలోని ఎన్.టి.పి.సి. మిలీనియం హాల్ నందు రిటర్నింగ్ అధికారి అరుణశ్రీ రామగుండం ఆదేశాల మేరకు పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి జ్యోతి,ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి సంపత్ రావు ఆధ్వర్యంలో హెూమ్ ఓటింగ్ పై మైక్రో అబ్జర్వర్ లచే సమావేశం నిర్వహించడం జరిగింది.పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి జ్యోతిలి మాట్లాడుతూ దేశంలో 80 సంవత్సరాల పైబడిన వృద్ధులు,దివ్యాంగులు,కోవిడ్ బాధితులకు ఇంటి వద్ద నుంచి ఓటు వేసే అవకాశం 12 డి విధానం లను భారత ఎన్నికల కమిషన్ నూతనంగా ఆమోదించమని తెలియజేశారు.ఇట్టి 12డి కి సంబంధించి రామగుండం నియోజవర్గ పరిధిలో 331 మంది ఓటర్లు దరఖాస్తు చేసుకున్నారని తెలియజేశారు. వీరిని ప్రాంతాలవారీగా విభజించి 24 రూట్స్ గా ఏర్పాటు చేసి,24 బృందాలను కేటాయించామని,ఈ హెూమ్ ఓటింగ్ నవంబర్ 22,23 తేదీలలో,ఉదయం 7 గంటల నుంచి తిరిగి సాయంత్రం5 గంటల లోపు పోలింగ్ ఏర్పాటు చేసామని తెలిపారు.ఈ విధానంలో ఓటరు ఇంటి వద్దనే ఓటు వేసే సమయంలో ఓటరుకు అన్ని విధాలుగా సహకరించి సమన్వయంగా వ్యవహరిస్తూ, ఓటు పోలింగ్ ప్రక్రియను రహస్యంగా,గోప్యత కలిగి ఉండేలా పోలింగ్ కంపార్ట్మెంట్లు ఏర్పాటు చేస్తామని,ఈ ప్రక్రియ మొత్తాన్ని వీడియో ద్వారా రికార్డ్ చేస్తామని,సెక్టర్ ఆఫీసర్, పోలీసు అధికారి,బి.ఎల్.ఒ.లు,పోలింగ్ ఏజెంట్ ల బృందం అందుబాటులో ఉంటారని మైక్రో అబ్జర్వర్ లకు వివరించారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం ఇంటి వద్దనే విధానం సజావుగా జరిగేలా చూసి లిమైక్రో అబ్జర్వర్ రిపోర్ట్ ఆన్ హెూం ఓటింగ్‌లి ఫామ్ పై అట్టేస్టేడ్ సంతకం చేయాలని మైక్రో అబ్జర్వర్ లకు సూచించారు.ఈ సమావేశంలో లిపోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి జ్యోతి (ఎ.ఆర్.ఒ.),ఎన్నికల శిక్షణ విభాగం నోడల్ అధికారి సంపత్ రావు,మైక్రో అబ్జర్వర్ లు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం...



రాజన్న సిరిసిల్ల జిల్లా /వీర్నపల్లి మండలం/ నవంబర్ 21 (అక్షరం న్యూస్): మండల కేంద్రంలోని మహిళ అధ్యక్షురాలు కల తిరుపతి నాయక్ ఆధ్వర్యంలో ఇంటింట ప్రచార కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా అధ్యక్షురాలు కల తిరుపతి నాయక్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం పల్లెలను తండాలను గ్రామాలుగా అభివృద్ధి చేస్తున్న మంత్రి కేటీఆర్ కు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు ఉస్మాన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సభను విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు

**– బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు**




**కరీంనగర్, మానకొండూర్ నవంబర్ 21 (అక్షరం న్యూస్)**

అభిమాన నేత సీఎం కేసీఆర్ పాల్గొన్న మానకొండూర్ సభ జిల్లా టీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త జోష్‌ను నింపింది.మానకొండూర్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు మాట్లాడుతూ సోమవారం తిమ్మాపూర్ లోని శ్రీ చైతన్య కళాశాలలో నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పై నియోజకవర్గ ప్రజలకు ఉన్న ఆదరణ అభిమానాలు సభ ద్వారా అర్థమైందన్నారు. దాదాపు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు హాజరై ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పిన మాటలు విని సంతోషం వ్యక్తం చేశారని, మానకొండూరు నియోజకవర్గం లో దళితులు ఎక్కువగా ఉన్నందున హుజురాబాద్ లో లాగా మానకొండూరు నియోజకవర్గం లో కూడా దళిత బందును అభివృద్ధి చేసి ముఖ్యమంత్రే స్వయంగా వచ్చి వాటిని అందజేస్తానని అనడం సంతోషంగా ఉందన్నారు. ఒక దళిత కుటుంబానికి 10 లక్షలు రావడం అంటే సామాన్య విషయం కాదని వారి జీవితాల్లో గొప్ప వెలుగు నిండుతుందని, అలాగే ప్రతి పేద కుటుంబాలకు ఇల్లు ఇస్తామని హామీ ఇవ్వడంతో ప్రజలు సంతోషించారని, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు.ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం కావడంతో ఎమ్మెల్యే రసమయిపై తప్పుడు ప్రచారం చేసే కాంగ్రెస్, బిజెపి పార్టీల నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని, ఇప్పటికైనా రెండు పార్టీల నాయకులు బుద్ధి తెచ్చుకోవాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఇదే పద్ధతిలో పార్టీ కోసం పనిచేస్తూ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ గెలుపుకు కృషి చేయాలని కోరుతూ సభ విజయవంతం కావడానికి కృషిచేసిన జడ్పిటిసిలు, ఎంపీపీ లు, సర్పంచులు, మండల అధ్యక్షులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, రైతుబంధు అధ్యక్షులు ఏఎంసీ చైర్మన్ లు, పార్టీ కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తాళ్ళపల్లి శేఖర్ గౌడ్, సర్పంచ్ లు రొడ్డ పృథ్వీరాజ్, రామంచ గోపాల్ రెడ్డి,దేవ సత్తీష్ రెడ్డి, మర్రి కొండయ్య యాదవ్,కొట్టె నరేష్ , నాయకులు ఎరుకల శ్రీనివాస్,పిట్టల మధు,నెల్లి మురళి,నెల్లి శంకర్ రాములు,శాతరాజు యాదగిరి,వరుకోలు రాకేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టిపిసి యునైటెడ్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) నూతన కార్యవర్గం ఎన్నిక.

**ఉద్యోగుల సమస్యలపై ఎన్టిపిసి యాజమాన్యానికి వినతి పత్రం సమర్పణ**



**జ్యోతి నగర్ నవంబర్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్ టి పి సి లో మంగళవారం ఈదునూరు భూమయ్య అధ్యక్షతన జరిగిన యూనియన్ జనరల్ బాడీ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులుగా ఎర్రవెల్లి ముత్యం రావు , అధ్యక్షులుగా కామ్రేడ్ ఎన్ బిక్షపతి, కార్యనిర్వాహక అధ్యక్షులుగా కామ్రేడ్ ఈ భూమయ్య, ప్రధాన కార్యదర్శిగా కామ్రేడ్ ఈ రాజేశ్వర్, ఉపాధ్యక్షులుగా కామ్రేడ్స్ ఆర్ సాంబయ్య, రాసపల్లి సంపత్, బి సారయ్య, కార్యదర్శులుగా కామ్రేడ్స్ ఆర్ కుమార్, సిహెచ్ శంకర్, ఎం రామాచారి, కోశాధికారిగా జీ బిక్షపతి, కమిటీ సభ్యులుగా ఐ గణేష్, ఆర్ వీరయ్య గార్లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో ఎన్టిపిసి ఉద్యోగుల సమస్యలపై చర్చించడం జరిగింది. సమావేశ నిర్ణయానుసారం ఈనెల 26న గుజరాత్ వడోదరలో జరగనున్న ఎన్బీసీ సమావేశంలో చర్చించే విధంగా ఎన్టిపిసి డైరెక్టర్(హెచ్ఆర్) గారికి సమస్యలతో కూడిన మెమొరండాన్ని పంపించడం జరిగింది. అలాగే స్థానిక సీజీఎం (ఆర్%డ%టి) మరియు ఏజీఎం(హెచ్ ఓ హెచ్ ఆర్) గార్లకు మెమోరాణం సమర్పించడం జరిగింది. ఎన్బిసిలో ఐ ఎన్ టి యు సి తరపున ఉన్న సెంట్రల్ లీడర్ శ్రీ సలీం పాషా కి, బిఎంఎస్ తరపున ఉన్న శ్రీ ఎస్ మల్లేశం కి, సిఐటియు తరపున ఉన్న కామ్రేడ్ ఎస్ దేవరాయ్ కి, ఏఐటీయూసీ తరపున ఉన్న కామ్రేడ్ యుపిబికెఎస్ రానా కి వినతి పత్రాలు పంపించి ఎన్బీసీలు చర్చించి కార్మికులకు న్యాయం చేకూర్చాలని కోరడం జరిగింది.

ఎన్టిపిసి లోని డబ్ల్యూ జీరో డబ్ల్యూ వన్, గ్రేడ్ లలో చేరిన ఉద్యోగులకు మెడికల్ మరియు పదవీ విరమణ అనంతరం పొందే మెడికల్ సౌకర్యం(పిఆర్ఎంఎస్) పొందడానికి ఉన్న 15 సంవత్సరాల సర్వీస్ కండిషన్ తొలగించాలని, 13 సంవత్సరాలుగా పదోన్నతులు పొందని డబ్ల్యూ1 కార్మికులు డబ్ల్యూ2 గ్రేడ్ పదోన్నతికి ఉన్న ఎనిమిదవ తరగతి విద్యార్హత కండిషన్ నుండి మినహాయింపు ఇవ్వాలని, అలాగే క్యారియర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం(సీడీపి)ప్రవేశపెట్టి కిందిస్థాయిలో ఉన్న ఉద్యోగులకు పదోన్నతులు కల్పించే స్కీంను తిరిగి ప్రారంభించాలనే డిమాండ్లతో ఏజీఎం (హెచ్ ఓ హెచ్ ఆర్)కి మెమొరండాన్నిచి, చర్చించి, తమ వంతుగా కార్పొరేట్ లోని యాజమాన్యానికి ప్రపోజల్ పంపించాల్సిందిగా కోరారు

# కష్టాన్ని నమ్ముకుని సంచార జీవనం సాగిస్తున్న శ్రమ జీవులు

**– ఇనుము పని ముట్ల తయారీ, మరమ్మతు పనులు**

**–పనులు చేస్తున్న మధ్యప్రదేశ్ రాష్ట్ర శ్రమ జీవులు**





చొప్పదండి /కరీంనగర్,నవంబర్ 21 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణంలో మధ్యప్రదేశ్ రాష్ట్రము భోపాల్ జిల్లా బేరాసియా తాలూక ధమర్రా గ్రామానికి చెందిన వారు ఇనుప పని ముట్ల తయారీ, మరమ్మతు చేయటము కొరకు మంగళవారం వారం నుంచి తమ దుకాణం ను అంబేద్కర్ చౌరస్తా లో ఏర్పాటు చేసుకున్నారు. మధ్యప్రదేశ్ కు చెందిన వీరు వారి శ్రమను నమ్ముకుని సంచార జీవనం కొనసాగిస్తూ వారి జీవన విధానం ను కొనసాగిస్తున్నారు.వారి గ్రామం నకు చెందిన మూడు, నాలుగు కుటుంబాలకు చెందిన వారు ఒక సమూహం గా ఏర్పడి వారి శ్రమను నమ్ముకుని ఇనుప పని ముట్ల తయారీ, మరమ్మతు పనులు కొనశాగిస్తూ సంచార జీవనం చేస్తున్నారు. వీరు తయారు చేసిన ఇనుప పని ముట్ల ను అమ్మటమే కాకుండా, ఇనుప పని ముట్ల మరమ్మతు కూడా చేస్తున్నారు. ఇలా ఒక్కో ఊరిలో ఒక వారం రోజుల పాటు వారి శ్రమతో పని చేస్తూ మళ్ళీ ఇంకో ఊరికి పయనం అవుతారు. ముఖ్యముగా ఇంట్లో ఉపయోగించే కొడవళ్లు, ముకుళ్ళు, పేణాలు, ఇలపీటలు ను వీరు తయారు చేసి అమ్ముతుంటారు. అలాగే గడ్డ పారాలను, గొడ్డళ్ళను, ఇతర ఇనుప పని ముట్ల ను సాన బెట్టటం లాంటి పనులను కూడా చేస్తుంటారు.రోజంతా కష్ట పడ్డ వీరు రోడ్డు పక్కనే దుకాణం తో పాటు వారు తినేందుకు కావాల్సిన ఆహారాలను కూడా రోడ్డు పక్కనే రొట్టెలు, ఇతరత్రా వంటలు చేసుకుంటూ వారి జీవనం ను సాగిస్తున్నారు. రాత్రి పూట కూడా రోడ్డు పక్కనే పడుకుని తమ జీవనాన్ని వెళ్ళదీస్తున్నారు. అయితే కొన్ని సందర్భాల్లో రోడ్డు ప్రక్కకే నిద్రస్తున్న వీరిపై కొన్ని వాహనాలు వెళ్ళటం వలన ప్రమాదం లకు గురి అయి గాయాల పాలు అవటమే కాకుండా కొందరు చనిపోవడం కూడా జరిగింది. గత సంవచ్చారము కరీంనగర్ నగరంలోని కోతి రాంపూర్ లో రోడ్డు పక్కకు నిద్రిస్తున్న ఇటువంటి వారిపై అజాగ్రత్తగా కారు నడిపిన నలుగురు 15 సంవత్సరాల భాలురు కారులో ప్రయానిస్తూ రోడ్డు ప్రక్కన శ్రమిస్తున్న ఇటువంటి వారిపై దూసుకెళ్లాటం వలన నలుగురు చనిపోవడం జరిగింది. కావున వీరు రాత్రిళ్ళు రోడ్డు ప్రక్కనే నిద్రపోవటం కాకుండా రోడ్డుకు కొంత దూరంగా నిద్ర పోవాలని పోలీస్ వారు ఆదేశాలు జారీ చేయాలని ప్రజలు అనుకుంటున్నారు.

## కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐ పార్టీకి మరొక భారీ షాక్

**కొత్తగూడెం నవంబర్ 21**

కొత్తగూడెం నియోజకవర్గంలో చుంచుపల్లి మండలంలో మేజర్ గ్రామ పంచాయతీ అయిన బాబు క్యాంప్ గ్రామపంచాయతీకి చెందిన సిపిఐ పార్టీ గ్రామ సర్పంచి గుగులోత్ బాబు రావు, 8 మంది సీపీఐ వార్డ్ మెంబర్స్ మంగళవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కొత్తగూడెం ఎన్నికల ఇంచార్జ్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, బాబు క్యాంప్ సర్పంచ్ గుగులోత్ బాబు రావు 8 మంది వార్డు సభ్యులకు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఇటీవల సిపిఐ కంచుకోటైన రుద్రంపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గుమ్మడి సాగర్ వార్డు మెంబర్లు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే.దీంతో సిపిఐ పార్టీకి చెందిన గ్రామపంచాయతీల కంచుకోట ను బిఆర్ఎస్ పార్టీ బద్దలు కొట్టినట్లు అయింది. మంగళవారం బాబు క్యాంప్ సర్పంచ్ గుగులత్ బాబురావు చేరికతో సిపిఐ కంచుకోట బీటలు వారినట్లు అయింది. సిపిఐ పార్టీకి చెందిన వారితో వనమా వెంకటేశ్వరరావు గెలుపు సుగమమవుతుంది.




# దొరల రాజ్యాన్ని బొంద పెట్టి ఇందిరమ్మ రాజ్యం తీసుకొస్తాం.

**ఉమ్మడి పాలమూరు జిల్లా బిడ్డను ఆశీర్వదించి జిల్లా లో అన్ని స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి.**

**జిల్లా ప్రజల రుణం తీర్చుకుంటా.**

**టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి .**



నాగర్ కర్నూల్ నవంబర్ 21(అక్షరం న్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ రాజ్యం తోనే మేలు జరుగుతుందని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు . మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ విజయభేరీ సభ లో ఆయన మాట్లాడుతూ తెలంగాణ లో దొరల రాజ్యాన్ని బొంద పెట్టి ఇందిరమ్మ రాజ్యం తీసుకొస్తాం మని డిసెంబర్ 9 న రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడడంతో రాష్ట్రంలో ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటవుతుందని ఆయన అన్నారు ఉమ్మడి పాలమూరు జిల్లా లోని అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి పాలమూరు బిడ్డనైన నన్ను ఆశీర్వదించాలని జిల్లా ప్రజల రుణం తీర్చుకుంటా నాని ఆయన అన్నారు

నాగర్ కర్నూల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి గెలుపు కై ప్రతి ఒక్కరు కృషి చేసి బారి మెజార్టీ తో గెలిపించాలని ఆయన కోరారు గత పది ఏండ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చెబుతున్న మాయమాటలు నమ్మకుండా మీ పవిత్రమైన అమూల్యమైన ఓటును రాజేష్ రెడ్డి హస్తం గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ లను అమలు చేసి

రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎటువంటి తారతమ్యాలు లేకుండా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ టిపిసిసి ఉపాధ్యక్షులు మల్లు రవి మాజీ ఎంపీ మందా జగన్నాథం. ఎం ఎల్ సి దామోదర్ రెడ్డిలు పాల్గొని మాట్లాడారు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కు గట్టి ఎదురుదెబ్బ

**హస్తం గూటికి ఎంపీపీ: మాధవి బాల్రాజ్ గౌడ్**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 21/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలిం ది ఎల్లారెడ్డి ఎంపీపీ మాధవి బాల్రాజ్ గౌడ్ బీఆర్ ఎస్ కు రాజీనామా చేసికాంగ్రెస్ పా ర్టీలోకి చేరారు మంగళవారం ఎల్లారెడ్డి ని యోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేఅభ్యర్థి మదన్మోహన్ సమక్షంలో ఆమె కాంగ్రెస్ పా ర్టీలోకి చేరారు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అ భ్యర్థి మదన్మోహన్ ఆమెకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకు లు రాజ్ దాస్ సాయిలు సయ్యద్ అరిఫ్ మాజీ జెడ్పిటిసి సామెల్ ఈశ్వర్ గౌడ్ తది తరులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు...



బచ్చన్నపేట/నవంబర్21/అక్షరం న్యూస్:

బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డి పల్లికి చెందిన ఇతర కార్యకర్తలు బచ్చన్నపేట ఎంపీటీసీ నల్లగొని పుష్ప–బాలకిషన్, ఆలింపుర్ ఎంపీటీసీ మసూద్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జనగామ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గెలుపు ఖాయమని, రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు, జ్యోతి భాస్కర్, బాల్నే రాజేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ మండల నాయకులు గాలి కృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు బాల్నే రమేష్, ఇమ్మడి తిరుపతి రెడ్డి, ఇమ్మడి సుదర్శన్ రెడ్డి, ఇమ్మడి మహేందర్ రెడ్డి, హమాలీ సంఘం అధ్యక్షులు కుమార్, అనిల్, నర్సింహులు, రాజు, లక్ష్మన్, కృష్ణ, భాస్కర్, చెన్నయ్య, శ్రీనివాస్, సాయి రెడ్డి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## మోసపోయాను ఆశీర్వదించి గెలిపించండి

**ఎన్నికల ప్రచారంలో ఎల్లారెడ్డి బిజెపి అభ్యర్థి: వడ్డేపల్లి సుభాష్ రెడ్డి**

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 21/అక్షరం న్యూస్: కాంగ్రెస్ పార్టీ నాయకుల చే తిలో తాను మోసపోయానని తనను ఆశీ ర్వదించి ఎల్లారెడ్డి ఎమ్మెల్యేగా గెలిపించా లని ఎల్లారెడ్డి నియోజకవర్గ బిజెపి అభ్యర్థి వడ్డేపల్లి సుభాష్ రెడ్డి అన్నారు మంగళవా రం తన ప్రచారంలో భాగంగానాగిరెడ్డి పేట్ మండలంలోనిగోలి లింగాల,చినూర్, వాడి, గోపాల్ పేట్, నాగిరెడ్డి పేట్, బంజారాతండా లింగంపల్లి,వెంకం పల్లి, తాండూర్, ధర్మా రె డ్డి గ్రామాల్లో పర్యటించారు ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఒక్కసారి తనకుఅవకాశం కల్పించికమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారుఆయన వెంటపా ర్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులుభారీ సంఖ్యలో పాల్గొన్నారు



# కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం..

**అసమర్థ ఎమ్మెల్యేతో అభివృద్ధి శూన్యం..**

**ప్రజలకు కాంగ్రెస్ 6 గ్యారెంటీలను వివరించిన పొన్నం**

**కాంగ్రెస్ విజయభేరి యాత్రలో హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్**

హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 21 (అక్షరం న్యూస్):

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్తోనే అభివృద్ధి సాధ్యమని హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. మంగళవారం మండలంలోని ముత్తారం, కొప్పూర్, విశ్వనాథ కాలనీ, భీమదేవరపల్లి, కొత్తపల్లి, ముల్కనూర్ గ్రామాల్లో ప్రచారం ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలి అన్నారు. బి.ఆర్.ఎస్ నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చి ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తుందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. హుస్నాబాద్ నియోజవర్గంలో గత 10 ఏండ్లుగా చేసిన అభివృద్ధి ఏమీ లేదని, గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో శంకుస్థాపనలు చేసిన పనులను మాత్రమే పూర్తి చేశారన్నారు. దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో రైతులకు రుణమాఫీ, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, మహిళలకు పావలా వడ్డీ రుణాలు, పేదలకు ఆరోగ్యశ్రీ ఏకకాలంలో అమలుచేసి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశామన్నారు. స్థానిక ఎమ్మెల్యే సతీష్ కుమార్ ను నేరుగా కలిసే పరిస్థితి లేదని, తనను కలవాలంటే వేచి చూడాల్సిన పరిస్థితులు ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రారంభించిన గౌరవెల్లి ప్రాజెక్టును ఇప్పటివరకు సతీష్ కుమార్ పూర్తి చేయలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో రాష్ట్రంలో అత్యధిక ప్రాజెక్టులు తీసుకువచ్చి రైతులకు సాగునీరు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ ఇదేనని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చుతుందని ప్రజలకు 6 గ్యారంటీలను వివరించారు. యావత్ తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో నమ్మకంగా ఉన్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, కర్ణ కంటి మంజులరెడ్డి, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్, కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, చిదురాల స్వరూప, చంద్రశేఖర్ గుప్తా, కొత్తపల్లి సర్పంచ్ పొన్నాల హేమలత మధుసూదన్ రెడ్డి, సిపిఐ నాయకులు మంద పవన్, ఆదరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





# గడపగడపకు కందాల...



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్/ నవంబర్ 21/అక్షరం న్యూస్ :/

గడపగడపకు కందాల కార్యక్రమంలో భాగంగా ఖమ్మంరూరల్ మండలం తల్లంపాడు కామంచికల్ గ్రామాలలోమంగళవారం గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోపాలేరు నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి ఉపేందర్ రెడ్డి సతీమణి విజయమ్మ కుమార్తె దీప్తి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తోనే రాష్ట్ర అభివృద్ధి చెందుతుందన్నారు. తన తండ్రి ఎమ్మెల్యే అయిన తర్వాత పాలేరు నియోజకవర్గం అని రంగాల్లో అభివృద్ధి చెందింది అన్నారు. ఇక చేయాల్సిన పనులు చాలా ఉన్నందున ప్రజలు తన తండ్రి ఆశీర్వదించాలని అన్నారు. స్థానికుడిగా అందరికీ సుపరిచితుడు అని అన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని తెలిపారు. కార్యక్రమాలు స్థానిక నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## మాటల గారడీ కేసీఆర్ ని తరిమికొడదాం..

- చేతల్లో చూపే కాంగ్రెస్ కు పట్టం కడదాం..
- పొంగులేటి ప్రసాద్ రెడ్డి పిలుపు..
- సర్పంచ్ తో పాటు 250 కుటుంబాలు కాంగ్రెస్ లో చేరిక.



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్/ నవంబర్21/ అక్షరం న్యూస్ :/

సర్పంచ్, వార్డు సభ్యులకి స్వాగతం పలికిన ప్రసాద్ రెడ్డి.

మాటలతో గారడీ చేసే బీఆర్ ఎస్ పార్టీని చిత్తు చిత్తుగా ఓడించి.. కుటుంబ పాలన కొనసాగిస్తున్న కేసీఆర్ కుటుంబాన్ని ఇంటికి పంపిద్దామని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పొంగులేటి ప్రసాద రెడ్డి పిలుపునిచ్చారు. శ్రీనగర్ కాలనీలోని పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఖమ్మం రూరల్ మండలం పడమటితండాజాన్ బాద్ తండాకు గ్రామాలకుచెందిన 250 కుటుంబాలు పొంగులేటి ప్రసాద్ రెడ్డి, సమక్షంలో బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరాయి. వారందరికి ప్రసాద్ రెడ్డి కాంగ్రెస్ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టిలో చేరిన వారినుద్దేశించి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గడిచిన 9 సంవత్సరాల్లో బీ.ఆర్.ఎస్ మాటల గారడితో ప్రజలు విసిగిపోయారని విమర్శించారు. ముఖ్యంగా పథకాల పేరుతో కేసీఆర్ కుటుంబ పాలన కొనసాగించారే తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆరోపించారు. డబ్బు సంచులతో మళ్లీ ప్రజలను ప్రలోభాలకు గురి చేసేందుకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధమయ్యారు అని అన్నారు.జనాల నుండి బీఆర్ఎస్ ప్రభుత్వం దోచుకున్న డబ్బుని ప్రతి ఒక్కరూ తీసుకొని ప్రజాపాలన చేసే కాంగ్రెస్ పార్టీకి ఓటేసి ఇందిరమ్మ రాజ్యన్ని తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే కర్ణాటక ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అద్భుతంగా నిలిచాయని, అదేస్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో మేనిఫెస్టోని కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిందన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ మేనిఫెస్టోలా బడుగు, బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజలకూ మేలు జరుగుతుందని హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారిలో పడమటి తండా గ్రామపంచాయతీ సర్పంచ్ మాలోత్ పద్మ బోజ్యా, వార్డు సభ్యులు బానోత్ శాంతా, బానోత్ భారతి, మాలోత్ శ్రీను, భుక్యా శ్రీలత, మలోత్ రావుజీ, రవి, బానొత్ వీరన్న, రెడ్యా, గొపి, రమేష్, మంగ్య, చినబాబు, వెంకన్న, సురెష్, లచ్చు, గుగులోత్ రమ్య, బావుసింగ్, గాంధీ, జాటోత్ ఉపేందర్, దరావత్ మోహన్, రాంబాబు, రమేష్ తదితరులు చేరారు.

## ఊరురా బీఎస్పీ ప్రచారం

**ప్రచారంలో దూసుకుపోతున్న అల్లిక....**



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / నవంబర్ 21 అక్షరం న్యూస్ :/

ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం కూసుమంచి మండలం గంగ బోడు తండా గురవాయిగూడెం తుర్కగూడెం కూసుమంచి నాయకులగూడెం గ్రామాలలో పాలేరు నియోజకవర్గ బీఎస్పీ అభ్యర్థి అల్లిక వెంకటేశ్వరరావు ఎన్నికల ప్రచార నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజనల కు రాజ్యాధికారం ద్వారానే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. పాలేరు నియోజకవర్గం ఇంత కాలం పరిపాలించిన కాంగ్రెస్ సిపిఎం బిఆర్ఎస్, పార్టీలు నియోజకవర్గంలో విద్యా వైద్యం కనీస సౌకర్యాలు పట్టించుకోలేదుఅని అన్నారు . పాలేరు నియోజకవర్గం లో మనవాద పార్టీల పెత్తనం పోవాలంటే బిఎస్పీ ద్వారానే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నాయకులు పిసి వీరస్వామి బుర్ర ఉపేందర్ ఉప్పల మంజుల అనిత నియోజవర్గ నాయకులు ఎన్నబోయిన రమేష్ పాలేరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ స్వేరో బచ్చల కూరి బాలరాజు గోపి కొమ్ము పూలే రాజీవ్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాలేరులో దళిత బంధు పైలెట్ ప్రాజెక్టు...

- నన్ను ఎమ్మెల్యేగా తిరిగి గెలిపిస్తే నేను చేసే మొదటి పని ఇదే కందాల....
- ఎంపీగా ఉన్నప్పుడు పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు నియోజకవర్గంలో కనిపించలేదు అని వ్యాఖ్య.
- తిరుమలాయపాలెం మండలంలోఎన్నికల ప్రచారం.



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / నవంబర్ 21 అక్షరం న్యూస్ :/

పాలేరు ఎమ్మెల్యేగా తిరిగి నన్ను గెలిపిస్తే పాలేరు దళిత బంధు పైలెట్ ప్రాజెక్టుగా చేస్తానని ఎమ్మెల్యేగా మొదటి పని ఇదేనని బిఆర్ఎస్ అభ్యర్థి కందాల ఉపేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలో సుబ్లేడు మహమ్మదాపురం హైదర్ సాయి పేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారా సభలో పాల్గొన్నారు. ఎల్లప్పుడూ తాను ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తానన్నారు. ఎంపీగాపొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమయంలో పాలేరు నియోజకవర్గంలో గాని మీ గ్రామంలో గాని ఎప్పుడైనా కనిపించారా ఎంపీగా కనిపించిన వ్యక్తి ఎమ్మెల్యేగా గెలిపిస్తే అందుబాటులో ఉంటాడ అని ప్రజల్ని అడిగారు. కెసిఆర్ ని మూడోసారి ముఖ్యమంత్రి ని చేస్తేనే అభివృద్ధిలో తెలంగాణ దూసుకుపోతుందన్నారు కందాల పర్యటన సందర్భంగా అన్ని గ్రామాల్లో ప్రజలు ఘన స్వాగతం పలికారు.

## ఖమ్మం నియోజవర్గంలో ముమ్మర ప్రచారం... .పువ్వాడ

- గెలుపే లక్ష్యంగా ఒకవైపు చేరికలు మరోవైపు పర్యటనలు.



.. ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్/ నవంబర్ 21 / అక్షరం న్యూస్:/ ఖమ్మం నగరం 33, 34వ డివిజన్ లలో ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.డివిజన్ లోని ప్రతి ఇంటికి వెళ్ళి బిఆర్ఎస్ పార్టీ కి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.బ్యాలెట్ నమూనా ను చూపిస్తూ మొదటి ఈవీఎం మెషీన్ లో మొదటి గుర్తు కారు గుర్తు కు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన భవిష్యత్ బాగుండాలి అంటే మళ్ళీ కెసిఆర్ తప్పక గెలిపించుకోవాలని అని, 60 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ ఖమ్మం కు చేసింది ఏమీ లేదని చెప్పారు.నేడు కెసిఆర్ ప్రభుత్వంలో సబ్బండ వర్గాలకు మేలు చేసేది గా ఉంటుంది అని అన్నారు.పేదలకు ఆసరాగా ఉన్న పెన్షన్ ను ప్రతి ఏడాది పెంచుకుంటూ రూ.5వేల వరకు ఇస్తారని, సన్న బియ్యం, రూ.400 కే గ్యాస్ బండ, కేసీఆర్ భీమా, ఇలా పేద సామాన్య కుటుంబాలను ఆదుకునేందుకు కెసిఆర్ ప్రణాళిక చేశారని వివరించారు.కెసిఆర్ సహకారంతోనే ఖమ్మం కు రూ.3వేల కోట్ల నిధులు తీసుకురాగలిగిన.. ఇంకా అధిక నిధులు తీసుకువచ్చి మన ఖమ్మం ను అద్భుతంగా అభివృద్ధి చేసుకోవాలి అని చెప్పారు.ఇన్ని ఏళ్ళు కనిపించని అభ్యర్థి ఇపుడు వచ్చాడు. ఎన్నికలు వచ్చినాయి.కాంగ్రెస్ అభ్యర్థి మాటలు నమ్మి మోసపోవద్దు.. గతం లో వాళ్ళు చేసింది ఏమీ లేదు. ఇక ముందు చేసేది కూడా ఏమీ ఉండదు అన్నారు.వచ్చేది కెసిఆర్ ప్రభుత్వమే.. ఇక్కడ కూడా బిఆర్ఎస్ ప్రభుత్వమే ఉండాలి. అప్పుడు అభివృద్ధి సాధ్యమవుతుంది.. అందుకే మీరంతా కారు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నా అని అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖమ్మం కార్పొరేషన్ 45వ డివిజన్ నందు ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ ప్రచారం నిర్వహించారు. స్టేషన్ రోడ్ లో గల పాన్ షాప్ నందు స్వయంగా పాన్ కట్టి అక్కడికి వచ్చిన ప్రజలకు అందించి ఓట్లు అభ్యర్థించారు.స్టేషన్ రోడ్ సెంటర్ నందు చెప్పుల దుకాణం నందు చర్మకారుడితో కలిసి చెప్పులు కుట్టి నేను బడుగు బలహీనవర్గాలకు అండగా ఉన్నా అని తెలిపారు.శ్రామికుల కష్టంలో, సుఖంలో ఎప్పుడూ ఉన్నానని గుర్తు చేశారు.అనంతరం చాయి హొటల్ నందు స్వయంగా పాలు, టి పోడి వేసి చాయి చేసి అక్కడ ప్రజలకు అందించారు.చాయి చేస్తా.. ఓట్లు పడతా అంటు హొటల్ నిర్వాహకులతో సరదాగా చిరునవ్వులు కలిపారు.

మహిళలు, చిన్నారులతో సెల్ఫి లు దిగుతూ.. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ కార్ స్టీరింగ్ ను చేతుల తో చూపిస్తూ ఓట్లు అభ్యర్థించారు.బిఆర్ఎస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం అందించిన విషయం గుర్తు చేశారు. మన పార్టీ బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి పట్ల చిత్తశుద్ధితో పని చేసిందని, రానున్న రోజుల్లో ప్రజలకు ఉపయోగపడే మరిని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టనున్నాదని వివరించారు.ఖమ్మం నగరంలో నేడు చిరు వ్యాపారాలు గణనీయంగా పెరిగింది అంటే కారణం బిఆర్ఎస్ ప్రభుత్వం కల్పించిన ఆర్థిక వెసులుబాటు కారణం అని పేర్కొన్నారు.ప్రజలకు మంచి చేసే ప్రభుత్వం ను ఆదరించాలని, వచ్చే ఎన్నికల్లోబిఆర్ఎస్ ప్రభుత్వాన్ని అత్యధిక మెజారిటీ తో గెలిపించేందుకు కారు గుర్తు పై ఓటు వేయాలని కోరారు.

## అభివృద్ధి దాతను అధిక మెజార్టీతో గెలిపించాలి దాసరి సతీమణి



ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 21 (అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని పొత్కపల్లి గ్రామంలో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించిన దాసరి సతీమణి పుష్పలత సందర్భంగా మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని అభివృద్ధి దాత దాసరి మనోహర్ రెడ్డికి కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ నేపథ్యంలో ఇంటింటికి తిరిగి దాసరి మనోహర్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ మళ్లీ మూడోసారి మనోహర్ రెడ్డికి తమ అమూల్యమైన ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు గెలిస్తేనే మళ్లీ ఇంకా గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అనేక సంక్షేమ ఫలాలు నిరుపేదలకు అందుతాయని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆళ్ల రాజిరెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి ఎంపిటిసి రెడ్డి స్వరూప శ్రీనివాస్ ఎంపీపీ అబిడిపల్లె సర్పంచ్ శ్రీనివాస్ మార్క రవి శ్రీకాంత్ గౌడ్ తో పాటు పార్టీ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## హలో బహుజన చలో సూర్యాపేట..

- రాజ్యాధికార సభను విజయవంతం చేద్దాం....



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్/ నవంబర్ 21 / అక్షరం న్యూస్:/ బహుజన సమాజ్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఖమ్మం రూరల్ మండలం కామంచికాల్ గ్రామంలోముఖ్య కార్యకర్తల్లో సమావేశంలో హాజరైన రూరల్ ఇంచార్జ్ బచ్చలకూర బాలరాజు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపు జరగబోయే రాజ్యాధికార సభను విజయవంతం చేయాలని అని అన్నారు. ఈ సభకు బిఎస్పీ జాతీయ నాయకురాలు మాయావతి పాల్గొంటారని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకు తింటున్న అగ్రవర్ణ పార్టీలను తిప్పుకొట్టడం కోసం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కులాలను ఏకం చేసి రాజ్యాధికారం దిశగా కలిసికట్టుగా వేలాది మందిగా కదిలి సూర్యాపేట నీలిమయం చేయాలనితెలిపారు. రాజ్యాధికారం లక్ష్యముగా మనువాద పార్టీని బొంద పెట్టే రోజు దగ్గరలో ఉన్నది అని అన్నారు. అందరూ హాజరై సభను విజయవంతం చేయాల్సిన అవసరం ఉన్నదని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరిగి ఏనుగు గుర్తు ఓటు వేసి పాలేరు నియోజకవర్గ అభ్యర్థి అల్లిక వెంకటేశ్వరరావును గెలిపించాలని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కును వినియోగించుకొని బీఎస్పీ పార్టీని గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమములో గ్రామంలో మహిళలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటు అమూల్యమైనది, అందరం ఓటు వేద్దాం

- ప్రజాస్వామ్యన్ని రక్షిద్దాం, జాతీయవాదాన్ని గెలిపిద్దాం....
- న్యాయవాది పరిషద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఓటర్ అవగాహన కార్యక్రమం




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.21/ అక్షరం లీగల్ న్యూస్ ప్రజాస్వామ్యన్ని రక్షిద్దాం, జాతీయవాదాన్ని గెలిపిద్దాం ఓటు అమూల్యమైనది, అందరం ఓటు వేద్దాం అంటూ న్యాయవాది పరిషద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఓటర్ అవేర్నెస్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాద పరిషద్ ప్రెసిడెంట్ అనుబ్రోలు రాంప్రసాద్ రావు మాట్లాడుతూ అందరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, ప్రజాస్వామ్య పరిరక్షణ లో ఓటు అమూల్యమైనది అని తెలిపారు. ఓటు ను ప్రలోభాలకు ,నిర్బంధాలకు లొంగకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లొ న్యాయవాద పరిషద్ జిల్లా జనరల్ సెక్రటరీ పిల్లి వేణు ,వాసు రావు, సెక్రటరీ విఠల్ పాతూరి, ఈ సి సభ్యులు హరి, కొత్తగూడెం బార్ జాయింట్ సెక్రటరీ కాసాని రమేష్, నాయవాదులు గురుమూర్తి, రవి, మన్మోహన్, అంబటి రమేష్, భానుప్రియ, శాంతా తదితరులు పాల్గొన్నారు.

## వడ్డీతో సహా రైతులకు రుణమాఫీ చేస్తాం!

- అక్కన్నపేటను దత్తత తీసుకుంటా
- రోడ్ షో లో రాష్ట్ర ఆర్థిక,ఆరోగ్యశాఖ మంత్రి ట్రబుల్ షూటర్ హరీష్ రావు



**అక్కన్నపేట/సిద్దిపేట,నవంబర్ 22(అక్షరం న్యూస్)**

హుస్నాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి,ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ఎన్నికల ప్రచారంలో మద్దతుగా అక్కన్నపేట మండలకేంద్రంలో ఇంఛార్జి ఇనుగాల పెద్దిరెడ్డి, వొడితల సతీష్ కుమార్ తో కలిసి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోటర్లకు మీటరు అని బీజేపీ వాళ్లు, మూడు గంటల కరెంటు అని కాంగ్రెస్ వాళ్లు అంటున్నారు.ప్రజలు ఎటువైపు ఉంటారో తేల్చుకోవాలి.మోసపోవద్దు, ఆగం చేయడానికే వస్తున్నారు. కరీంనగర్ లో గెలవలేని కాంగ్రెస్ వ్యక్తి ఇక్కడ ఎలా గెలుస్తాడు. సతీష్ ఎమ్మెల్యే అయ్యాక హుస్నాబాద్ ఎంతో అభివృద్ధి చెందింది.కోర్టుల్లో కేసులు వేసి గౌరవెల్లి ప్రాజెక్ట్ జరగకుండా అడ్డుకున్నది కాంగ్రెస్ పార్టీ. నిర్మల సీతారామన్ ఉన్నది బయట పెట్టారు,తెలంగాణ రైతులు మోటార్లకు మీటర్లు పెట్టలేదనే డబ్బు ఇవ్వలేదని.కెసిఆర్ గొంతులో ప్రాణం ఉన్నంతవరకు బోరు బాయి దగ్గర మీటరు పెట్టఅని చెప్పిండని అన్నారు.సతీష్ ను మంచి మెజారిటీతో గెలిపించాలని, మీ అందరి కోరిక మేరకు అక్కన్నపేట ను దత్తత తీసుకుంటా,ఒక్క ఓటైన మిగితా మండలాల కంటే ఎక్కువ తేవాలన్నారు.తండాలను గ్రామపంచాయతీ చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని,కెసిఆర్ అంటేనే 24గంటల కరెంటు,నీళ్ళు,అభివృద్ధి అని కాంగ్రెస్ అంటేనే కటిక చీకటని అన్నారు.కార్యక్రమంలో ఎంపీపీ మాలోతు లక్ష్మీ-భీలు నాయక్, జడ్పీటిసి భూక్యా మంగ-శ్రీనివాస్,ఎంపీటీసీ, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెసరు సాంబరాజు, మండల ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# నాటి పోరాట స్ఫూర్తి ఏది...

- **యువత మేలుకో... భవితను మార్చుకో ఓ సామాజిక కార్యకర్త రాగిడి మంగ శ్రీనివాస్ రెడ్డి**

ఓదెల/ పెద్దపల్లి నవంబర్21

(అక్షరం న్యూస్) మంగళవారం జీలకుంట గ్రామంలో తెలంగాణ పోరాట ఓ సామాజిక కార్యకర్త రాగిడి మంగ శ్రీనివాస్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ



తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం యువత అనేక త్యాగాలు చేసింది..నాటి పాలకుల తీరుకి ఎదురొడ్డి పోరాడింది. స్పష్టంగా చెప్పాలంటే తెలంగాణ ఉద్యమంలో యువతది అత్యంత కీలక పాత్ర.. మన రాష్ట్రం మనకొస్తే ..మన ఉద్యోగాలు మనకొస్తాయని, తెలంగాణా యువత ఎన్నో కలలు కన్నది...అందుకోసమే ఎన్ని కష్టాలు ఎదురైనా కొట్లాడారు ..ఆత్మబలిదానాలు చేశారు .స్వరాష్ట్రం సిద్ధిస్తే .. భవిష్యత్తు తరాలు బాగుంటాయనికొలువుల కల సాకారం అవుతుందని ఆశించి, ప్రాణాలు పణంగా పెట్టి పోరాడారు.. ఎందరో యువత ప్రాణత్యాగం, మరెందరో యువత పోరాట స్ఫూర్తితో, తెలంగాణ కల సాకారం అయింది..మరి తెలంగాణ కల నెరవేరి దశాబ్దం అవుతుంది..మరి యువత అసువులు బాసిన దానికి అర్ధం ఏది మన ఉద్యమానికి సార్ధకత ఏది మన కోట్లటకు కారణమైన కొలువుల జాడేది.. మన బతుకులు మారతాయని భావించిన యువతకు భరోసా ఏది పదేళ్లలో మనకు దక్కింది ఏంటి మన పోరాటాల ఫలితం , మన ఉద్యమ లక్ష్యం చివరికి ఎండమావి గానే మిగిలిపోయింది..

మరి ఇలాంటి పరిస్థితుల్లో యువత ఏమి చేస్తుంది..

మేము కొట్లాడితే వచ్చిన తెలంగాణాలో,మా కొలువులు ఎక్కడ అని ప్రశ్నించడం లేదు ఎందుకు... మా మిత్రుల ప్రాణత్యాగాలకి ఫలితం ఎక్కడ అని, మరో పోరాటానికి ముందుకు సాగడం లేదు ఎందుకు...చదువు పక్కన పెట్టి , కన్నవారికి కడుపుకోత మిగిల్చి, ఉద్యమమే ఊపిరి అని ..ఆ ఉద్యమం కోసమే అసువులు బాసిన వారి మరణాలకు అర్ధం ఏది.. అని మరల గోంతేత్తి ప్రశించలేని స్థితికి ఎందుకు చేరాము.. విద్యార్థుల ప్రాణత్యాగాల పునాదులపై ఏర్పడిన ఈ తెలంగాణలో యువత కి దక్కింది ఏంటి..మనకేమి దక్కనప్పుడు అదే ఉద్యమ స్ఫూర్తి తో ఎందుకు ప్రశ్నించ లేకపోతున్నారు...

ఏ ఆశయం కోసం, ఏ లక్ష్యం కోసం, తెలంగాణ కోసం పోరాడారో,ఆ ఆశయం నెరవేరిందా.. ఆ లక్ష్యాన్ని చేరుకున్నామా...కొలువుల కల సాకారం అయిందా...

అమరుల త్యాగాలు ఫలించాయా..అని మనల్ని మనం ప్రశ్నించుకుంటే, మనకు దొరికే సమాధానం ఏంటి.

అందుకే విద్యావంతులైన యువత, ఒకసారి ఈ ఎన్నికల సందర్భంగా, ఆలోచించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది....ఈ దశాబ్ద కాలంలో, తెలంగాణ సాధించిన ప్రగతి ఏంటి.. మీకు ఉద్యోగాలన్నారు, ఉపాధి అవకాశాలు అన్నారు..మరి నేటి పరిస్థితి ఏంటి.ఉద్యోగాలు లేక, ఉపాధి అవకాశాలు లేక,ఆత్మహత్యలే శరణ్యం అవుతున్నాయి...ఆఖరికి మీ చావులను కూడా నాయకుల స్వార్ధనికి వాడుకుంటున్నారు..దీనికి కారకులు ఎవరు.. వ్యవస్థ లోపమా..ప్రభుత్వ వైఫల్యమా, మనలో ఉన్న భయమా..

మనకెందుకులే అనుకునే మన నిర్లక్ష్యమా ..ఇప్పటికైనా యువత, విద్యార్థులు,మేల్కొకపోతే,ఈ రాజకీయ వ్యవస్థ ని, ఇలాగే వదిలేస్తే,మీ భవిషతు,,

భావితరాల భవిష్యత్తు ఏంటి...ఏ ఉద్యమ స్ఫూర్తితో ప్రత్యేక రాష్ట్రం సాధించారో.. అదే స్ఫూర్తితో మీ భవిష్యత్తు కోసం ఆలోచన చేయలేరా...తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అన్నది ఓ చరిత్ర..అది మీ భవితను కొత్తగా లికించనప్పుడు.. మన పోరాటాలకు అర్ధం .. మీ త్యాగాలకు..పరమార్ధం ఏముంది.. భవిష్యత్ తెలంగాణ యువతదే, అని మాటలు చెబుతున్న పాలకులు, చేతల్లో చేసింది ఏంటి.. రాజకీయ ప్రయోజనం, ప్రలోభాలు,

రాజకీయ లబ్ధి వాగ్దానాలతో, యువతను నిరంతరం మోసగిస్తున్న, పాలకులుని ఇప్పటికైనా ప్రశ్నించి,

సరైన నేతల్ని,.. ఎన్నుకోవాల్సి ఆవశ్యకత, అవసరం మీ యువత మీదే ఉంది.. రాష్ట్రంలో 30 శాతానికి పైగా యువత ఉన్నారు. కానీ, స్పష్టమైన విధానం లేని, కారణంగా, యువత శక్తీ, మేధస్సు నిర్వీర్యం అవుతుంది.. మన దేశ మానవ వనరులుగా ఉన్న యువతనీ, అమెరికా లాంటి దేశాలు వినియోగించుకొని, ప్రపంచంలోనే నెంబర్ వన్ ప్లేస్ ఉన్నాయి..విద్య వంతులైన యువత నీ పాలనలో భాగస్వాములు చేసుకోవలసిన బాధ్యత మన ప్రభుత్వాలదే..కానీ, ఆదిశగా ప్రభుత్వాలు చేయడం లేదు.. యువత సైతం, ముందుకు రావడం లేదు..రాష్ట్ర అభివృద్ధిలో క్రియాశీల భూమిక పోషించే యువతకుఉద్యోగాలు,ఉపాధి కల్పన, ఉపాధికి రుణ సౌకర్యం, ఆర్థిక సహకారం, అందిస్తే వారు అభివృద్ధిలో భాగస్వాములు అవుతారు... కానీ పదేళ్లలో ఆ దిశగా ఎంతవరకు ముందుకు సాగాము..

అలాంటి ప్రయత్నాలు లేని కారణంగానే అసాంఘిక, కార్యక్రమాల వైపుకొందరు ఆకర్షితులై అర్ధాంతరంగా తనువు చాలిస్తున్నారు..తెలంగాణ పునర్నిర్మాణంలో యువత పాత్ర కీలకమని, ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో ఏ విధంగానైతే పాల్గొన్నారో.. పునర్నిర్మాణంలో కూడా అదే భాగస్వామ్యాన్ని కొనసాగించాల్సి ఉన్నా ..ఆ దిశగా అడుగులు పడటం లేదు తెలంగాణాలో ఓటర్లలో ప్రస్తుతం 75 లక్షల మంది 19 నుంచి 35 ఏళ్ల మధ్య వయస్సు ఉన్నవారే .

అందుకే ఎన్నికల ముందు పార్టీలు యువజపం చేస్తున్నాయి.. ఈ క్రమంలో కొందరునాయకులు స్వార్ధానికి యువతను వాడుకుంటున్నారు..వారి స్వార్ధానికి బలి కాకుండా భవిష్యత్తుని, నిర్దేశించుకునేలా

యువత సమాలోచనలు చేయాలి.. యువశక్తి తో ఎన్నో అద్భుతాలు సృష్టించవచ్చు.. అందుకే ఏ యువత తెలంగాణ ఉద్యమాన్ని ఉరకలెత్తించిందో అదే యువతకు తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి.. ఎన్నికల్లో యువబలం చాటాలి రేపటి బంగారు తెలంగాణాకి మన భవితకు భరోసా ఇచ్చే నేతల్ని ఎన్నుకోవాలి.. ఆ దిశగా మీరు ముందుకు సాగడమే కాదు..ప్రజల్లోనూ ఆలోచనలు రేకెత్తించాలి..పల్లెల బాట పట్టి, ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి..ప్రజా చైత్యానికి యువబలం తోడయితే, మనం కలలు కన్న తెలంగాణాని నిర్మిచ్చుకోగలం..అందుకే ఉరకలేసే ఉత్సాహంతో, ముందుకు సాగండి..రేపటి మీ భవితను మార్చే ఆలోచనలతో, అడుగులు వేయండి.. ఇది మీ భాధ్యత. .ఎందుకంటే తెలంగాణ సాధించుకున్నది రాలిపోయే పండుటాకుల కోసం.. మీ కోసం.కాబట్టిజి

తెలంగాణ యువత స్థబ్దత వీడాలి.. పోరాటం తో లక్షాన్ని సాధించాలి.. అడ్డుకునే శక్తులను తొలగించు కోవాలి.. తమ భవితను మసకపరిచిన రాజకీయ శక్తులను నిర్దాక్షిణ్యంగా నిర్మూలించాలి. అని విశ్లేషించారు.

# కేసిఆర్ అంటే తెలంగాణ సంక్షేమ, అభివృద్ధి రథసారధి

- **సతీష్ కుమార్ అభివృద్ధి చేశాడు ఆశీర్వదించండి.**
- **కారుకు కేసిఆర్ కు ఓటేయాలి.. హరీష్ రావు**
- **సతీష్ కుమార్ కు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు**



కోహెడ/సిద్ధిపేట,నవంబర్ 21(అక్షరం న్యూస్) కెసిఆర్ అంటే తెలంగాణ ప్రజలకు నమ్మకం అభివృద్ధి, సంక్షేమానికి రథసారథి అని మంత్రి హరీష్ రావు అన్నారు. కోహెడ మండల కేంద్రంలో మంత్రి హరీష్ రావు, బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్, బీఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జ్ మాజీమంత్రి పెద్దిరెడ్డి తో కలిసి కోహెడ వ్యవసాయ మార్కెట్ కాంప్లెక్స్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు వేలమంది గులాబీ శ్రేణులు కదిలి రాగా రోడ్ షోలో పాల్గొని ప్రసంగించారు.

హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ 2014, 2018లో ఆశీర్వదించారు నియోజకవర్గాన్ని వేల కోట్లతో అభివృద్ధి చేశాను మున్ముందు నియోజకవర్గ అభివృద్ధిపై స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళుతున్నా ఈనెల 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి హుస్నాబాద్ ఎమ్మెల్యేగా మూడవసారి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

హరీష్ రావు మాట్లాడుతూ ఈ జన ప్రభంజనాన్ని చూస్తూ ఉంటే సతీషన్న గెలుపు ఖాయం అయిందని అందరివాడు, పేదల పక్షపాతి, డిగ్రీ ,జూనియర్ కళాశాల పిల్లలకు తన సొంత ఖర్చులతో అన్నం పెట్టి, ఆకలి తీర్చాడు, నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటాడు, నియోజకవర్గానికి రోడ్లు, విద్య, వైద్య మౌలిక సదుపాయాల రంగాలలో అభివృద్ధి చేసిండు ఆశీర్వదించండి అని కోరారు. ఎలక్షన్లు అంటే మూడురోజుల పండుగ కాదు, ఐదేళ్ల భవిష్యత్తు అని ఉమ్మడి రాష్ట్రంలో ఏ విధంగా ఉండే, ఇప్పుడు తెలంగాణ ఎలా అభివృద్ధి జరిగింది ప్రజలలో చర్చ పెట్టాలని, కాంగ్రెస్, ఎర్రజెండా పార్టీల ఎమ్మెల్యేలు ఉన్నప్పుడు ఏ అభివృద్ధి చెందలేదని సతీషన్న ఎమ్మెల్యేగా హుస్నాబాద్ రెవెన్యూ డివిజన్ అయింది, అన్ని ప్రభుత్వ కార్యాలయాల ఐఓసీ బిల్డింగ్ ఓపెన్ చేసుకున్నాం, ప్రభుత్వ ఆస్పత్రి సామర్థ్యాన్ని పెంచుకున్నాం, అవసరమైన నిధులు తెచ్చుకున్నామని, కోహెడ మార్కెట్ యార్డ్ అడగగానే మంజూరు చేసాం, మోయతుమ్మెద, ఎల్లమ్మ వాగులపై 8 చెక్ డ్యాములు 61 కోట్లతో నిర్మించుకొని, శనిగరం చెరువు 23 కోట్లు, సింగరాయ ప్రాజెక్టు 5 కోట్లతో ఒక టీఎంసీ నీళ్లు నిలువ చేసుకొని పుష్కలంగా పంటలు పండించుకుంటున్నామని, నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో మహిళా సమైక్య, వివిధ సామాజిక భవనాలు నిర్మించుకున్నామని, తండాలు గ్రామపంచాయతీ చేసుకున్నం, ఎస్టిలకు 10% రిజర్వేషన్లు కల్పించాలని అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ వాళ్ళు కరోనా అప్పుడు ఎటు పోయారు,సతీషన్నకు మూడుసార్ల కరోనా వచ్చిన ప్రజల మధ్యలో ఉన్నాడని ప్రజలను కన్నబిడ్డల్లాగా కడుపులో పెట్టుకుని చూసే నాయకుడు సతీషన్న అని హరీష్ రావు అభినందించారు.కర్ణాటకలో 5 గ్యారంటీలు ఏమయినాయి అని కాంగ్రెస్ ను ప్రశ్నించారు ఇప్పటికే కర్ణాటక ప్రజలు మేము ఆగమయినం మీరు ఆగం కాకండి అని తెలంగాణ ప్రజలను కోరుతున్నారు అప్పుడు బిజెపి అధికారంలో ఉన్నప్పుడు 7,8 గంటల కరెంట్ వచ్చింది ఇప్పుడు కాంగ్రెస్ గవర్నమెంట్ 3 గంటల కరెంటు ఇస్తుంది అన్ని ధరలు పెంచిర్రు అని బాధపడుతున్నారని కాంగ్రెస్ వాళ్ళని నమ్మితే కైలాసంలో పెద్ద పాము మింగినట్టు అయితది మన పరిస్థితి అని హరీష్ రావు అన్నారు. వ్యవసాయానికి ఎన్ని గంటలు కరెంటు అవసరమో తెలియని వ్యక్తి పిసిసి అధ్యక్షుడు అయ్యాడని హరీష్ రావు ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీల మాటేమో కానీ ఆరు నెలలకు ఒక ముఖ్యమంత్రి మారడం ఖాయమని గతి లేని సంసారం చేయవచ్చు కానీ శృతి లేని సంసారం చేయలేమని హరీష్ రావు అన్నారు. ప్రతి ఇంటికి వెళ్ళండి ప్రజలలో చర్చ పెట్టండి, 2023 బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో అంశాలను అందరికీ వివరించాలని బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. కోహెడ మండలానికి మినీ స్టేడియం, ఓపెన్ జిమ్, బస్వాపూర్ నుండి పోరెడ్డిపల్లె మీదుగా డబుల్ రోడ్డు మంజూరు చేయిస్తానని, కోహెడ మండలానికి కావలసిన సమగ్ర అభివృద్ధి కోసం సతీష్ అన్నతో కలిసి చేస్తానని హరీష్ రావు తెలిపారు. ఈనెల 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి హుస్నాబాద్ ఎమ్మెల్యేగా సతీష్ కుమార్ భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.



హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి సతీష్ కుమార్ నాయకత్వాన్ని బలపరుస్తూ ఆయనకు మద్దతుగా వివిధ పార్టీల నుండి నాయకులు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి గులాబీ కండువా కప్పి హరీష్ రావు పార్టీలోకి ఆహ్వానించారు.



## ఓదెల మండలంలో బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్.. కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు కీలక నేతలు

ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 21(అక్షరం న్యూస్) మంగళవారం

.. గోపరపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీ గోపు లావణ్య మాజీ సింగిల్ విండో చైర్మన్ గోపు నారాయణరెడ్డి, కొలనూరు గ్రామ సర్పంచ్ సామ. మణెమ్మ,శంకర్ ఢిల్లీ దాదాపు 100 మంది సభ్యులు),ముద్ద శంకరయ్య(మాజీ ఎంపీటీసీ),గోపు రవిందర్ రెడ్డి(వార్డు సభ్యులు), గోపు కుమార్ రెడ్డి(రైతు సమన్వయ సమితి),మాడుగుల జైపాల్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,గోపు తిరుపతి రెడ్డి, శీలం మల్లారెడ్డి, డివిడి శ్రీను,గుడి సధాకర్ రెడ్డి, దేవుడి తిరుపతి, ఒంటెల మోహన్ రెడ్డి, కర్రె నారాయణరెడ్డి, ప్రసాద్,మల్లారెడ్డి నరసింహ రెడ్డి,వీరారెడ్డి,తిరుపతి రెడ్డి,మల్లయ్య,మోహన్ రెడ్డి, సంపత్, కొమురయ్య,తిట్లరూపతి ,శ్రీను,రవి,అజయ్, మహేశ్,తిరుపతి,కుమార్ రెడ్డి ,తిరుపతి రెడ్డి,వెంకటేష్ మొదుయా రమణ రెడ్డి,అశోక్,రాయమల్లు, ఓదెలుఉప్పరపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొప్పుల సత్యం మాజీ ఉపసర్పంచ్ ,ఉరగొండ నారాయణ, మ్యాకల సమ్మయ్య తో పాటు పలువురు నేతలు శివ పల్లి గ్రామంలో విజయరమణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చింతకుంట విజయ రమణారావు సందర్భంగా విజయ రమణ మాట్లాడుతూ కాంగ్రెస్ గెలుపు కోసం అందరూ కృషి చేయాలని ఈ నెల 30 న జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసే విధంగా కృషి చేయాలని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రేమ సాగర్ రెడ్డి ఉద్యమకారుల పారం అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ప్రకాష్ రావు సోషల్ మీడియా కోఆర్డినేటర్ రెడ్డి రజనీకాంత్ తో పాటు నాయకులు,కార్యకర్తలు,మరియు తదితరులు పాల్గొన్నారు...



## బిజెపి పార్టీతోనే అభివృద్ధి సాధ్యం...

రాజన్న సిరిసిల్ల జిల్లా/ వీర్నపల్లి మండలం /నవంబర్ 21 (అక్షరం న్యూస్):ఎర్రగడ్డ తండ గ్రామంలో అధ్యక్షుడు భూక్య మోహన్ నాయక్ శక్తి కేంద్రం ఇంచార్జ్ శ్రీనివాస్ నాయక్ గ్రామ మహిళా మోర్చా అధ్యక్షురాలు బానోత్ సునీత బాయ్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిరిసిల్ల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా రాణి రుద్రమ రెడ్డిని కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. బానోత్ విష్ణు నాయక్,బానోత్ సంతోష్, బానోతు రాజు మాలోత్ కిషోర్, మాలోత్ సాయి, బానోత్ నరేష్,బానోత్ గంగా,తిరుపతి,రవి,రాజేష్, రాజునాయక్, తదితరులు పాల్గొన్నారు.



## బడే నాగజ్యోతి గెలుపే లక్ష్యంగా విస్తృత ప్రచారం

- **బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మణబోయిన వేణు యాదవ్**

మహబూబాబాద్ /కొత్తగూడ /నవంబర్ 21/అక్షరం న్యూస్:– మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ. మండలంలోని లాడాయిగడ్డలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయ్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ కొత్తగూడ మండల అధ్యక్షులు కొమ్మణబోయిన వేణు యాదవ్ మాట్లాడుతూ, లడాయిగడ్డలో ఎప్పుడు లేనంతగా బీఆర్ ఎస్ సర్పంచ్ బానోత్ సుగుణ కిషన్ నాయాక్ ఆధ్వర్యంలో మంత్రు లతో కొట్లాడి రామన్నగూడెం తండా గ్రామపంచాయతీ అభి వృద్ధి కోసం సిసి రోడ్లను మంజూరు చేయించి గ్రామాల అభివృద్ధి కోసం పోరాటం చేసి సిసి రోడ్లను తెచ్చుకున్న ఏకైక సర్పంచ్ సుగుణ కిషన్ నాయక్ అని అన్నారు,సిసి రోడ్ల వేసిన ఘనత బీఆర్ ఎస్ పార్టీ తోనే సాధ్యమైందని అన్నారు, గిరిజనేతరులకు కావాల్సిన గిరిజనేతర భూముల కోసం పోరాడుతున్న ఏకైక పార్టీ ఏకైక నాయకుడు ఉద్యమ బిడ్డ మన కెసిఆర్ అని అన్నారు, మనకు కావల్సిన మన హక్కుల కొరకు పట్టాల కొరకు నా ప్రాణం ఉన్నంతవరకు పోరాడి కొట్లాడి తెచ్చే బాధ్యత నాదని కొమ్మణ బోయిన వేణుయాదవ్ అన్నా రు, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అడవిలో అన్న బిడ్డ ను బలప రిచిన కేసీఆర్,బడే నాగజ్యోతి గెలుపు కు గ్రామస్తులు సహక రించి బడే నాగ జ్యోతిని గెలి పించాలని కోరారు, బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల వలన ఈ రోజుప్రజలు సంతోషంగా జీవిస్తున్నారని అన్నారు, పాకాల లిఫ్ట్ ఇరిగేష న్ ద్వారా పాకాల ఎత్తి పోతల నుండి మనకు రెండు పంటలు పండించుకునే విదంగా కేసీఆర్ ప్రభుత్వం పని చేయడానికి సిద్ధంగా ఉందని అన్నారు, ప్రజ లకు బీఆర్ ఇస్తున్న పథకాలను గుర్తించి నాగజ్యోతక్కను భారీ మెజారిటీ తో గెలిపించాలని ప్రజలను కోరారు,మన యొక్క గ్రామాల అభివృద్ధి జరగాలన్న, పట్టాలు సాదించుకోవాలన్నా కేసీఆర్ ను మళ్లీ ముఖ్యమంత్రి గా గెలిపించుకోవాలని, కేసీఆర్ బలపర్చిన బడే నాగజ్యోతి నీ గెలిపించి మన ప్రాంత సమస్య లను సాదించు కోవచ్చని అన్నారు,లాడాయి గడ్డలో ఒక ప్పుడు నీళ్ల కరువు ఉండేది ఈ రోజు కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇంటింటికి నల్లా ఇచ్చి నిరంతరం గా నీళ్లు వస్తున్నా యని, ప్రజల అవసరాలకు అవ సరమైన నీళ్లు ప్రధాన మైనవని అన్నారు,ఈ రోజు నీళ్ల సమస్య తీరిందంటే కేసీఆర్ ప్రభుత్వం ద్వారానే సాధ్యమైందని అన్నా రు గ్రామస్తులు సమస్యలను మండల అధ్యక్షులు కొమ్మణబోయిన వేణు కు తెలియజేశారు,గ్రామస్తుల సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని అన్నారు, ఈ కార్యక్రమం లో అధికార ప్రతినిధి బానోత్ నెహ్రూ నాయక్, ఎంపిటిసి ననుబోతుల స్వప్న లింగన్న యాదవ్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ గుగులోతు రాములు, పిఎసి ఎస్ డైరెక్టర్ ఢిల్లీ మోహా న్ రావు,సర్పంచ్ బానోత్ సుగుణ కిషన్ నాయక్,గ్రామ పార్టీ అధ్యక్షులు దయ్యాల శ్రీనివాస్,ఉపసర్పంచ్ తడూరి ప్రభాకర్,ఈసం నాగేశ్వర్ రావు, వజ్జ వెంకటేశ్వర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరికల జోరు..



శేరిలింగంపల్లి నవంబర్ 21 అక్షరం ప్రతినిధి హాఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్, యూత్ కాలనీలకి చెందిన బిజెపి పార్టీ కి చెందిన మోచి సంఘం సభ్యులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు అక్తర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి బీఆర్ ఎస్ పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించిన ప్రభుత్వ విప్ గాంధీ. ఈ సందర్భంగా ఆరేక పూడి గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం ను ఎంతగానో అభివృద్ధి చేశామని, రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని, మంచి పనులు ఎన్నో చేశాం నిండు మనసు తో ఆశీర్వదించాలని తెలియచేసారు, పార్టీ కి కార్యకర్తలే పట్టుకొమ్మలు అని, కార్యకర్తలే పార్టీ శ్రీ రామ రక్ష అని యువత బీఆర్ఎస్ వైపే ఉంది అని, యువత పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, మంచి గా చదువుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, కంటికి రెప్పలా చూసుకుంటాను అని గాంధీ తెలియ చేసారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ లో చేరిన ముఖ్య నాయకులు మోచి సంఘం సభ్యులు శివ ఠాకూర్ , మాధవ్, నందవ్ వారి అనుచలు తదితరులు చేరడం జరిగినది.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరికలు

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పొన్నం



హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 21 (అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గొల్లపల్లి, ముత్తారం, హావల్దార్ పల్లి గ్రామాలకు చెందిన పలువురు బిఆర్ఎస్, బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ సమక్షంలో చేరికలు జరిగాయి. పొన్నం ప్రభాకర్ పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలో పొన్నం గెలుపు కోసం తమ వంతు కృషి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు ఆకర్షితులమై పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ ను ఎత్తుకొని ఊరేగించారు. పార్టీలో చేరిన వారిలో గొల్లపల్లి గ్రామ అధ్యక్షుడు నేతుల మోహన్, సీనియర్ నాయకులు రాజయ్య ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ నాయకులు ఎల్ది కృష్ణ, నేతుల కుమార్ మేకల లక్ష్మణ్ పూదరి మహేష్ హరీష్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎల్లయ్య రాములు, నేతుల సంపత్, కనేవేని రాజు మేకల సంపత్ సమ్మయ్య పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధి ప్రదాత తుమ్మలను గెలిపించండి...


- డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కార్పొరేటర్ మలీదు జగన్



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 21 (అక్షరంన్యూస్)

ఈనెల 22న ఖమ్మం ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్ నందు జరుగు ఖమ్మం నియోజకవర్గం స్థాయి యాదవ కురుమల ఆత్మీయ సమ్మేళనమును జయప్రదం చేయుటకు , జలగం నగర్, బల్లేపల్లి గ్రామంలో జరిగిన సన్నాహక సమావేశంలో మల్లి బాబు యాదవ్, కార్పొరేటర్ మలీదు జగన్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ రాజకీయంగా ఎంతో అనుభవం కలిగిన నాయకులు, ఖమ్మం జిల్లా నలుమూలల అభివృద్ధి చేసి, వ్యక్తిగత స్వార్థాలకు ప్రయోజనాలకు అవకాశం ఇవ్వకుండాఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి కేవలం ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు పట్టం కట్టే ఖమ్మం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావును గెలిపించాలని, గతంలో యాదవ కురుమలను గుర్తించి ఫెడరేషన్ ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేసిన కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, మూడుమంతుల గంగరాజు, బమ్మిడి శ్రీనివాస్, చింతల ఉపేందర్, పొదిల భూపతి, పొదిలి బిక్షం యాదవ్, బరిగల ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## శ్రీషిరిడి సాయిబాబా దేవాలయానికి లక్ష 116 రూపాయలు వితరణ...



భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 21 (అక్షరంన్యూస్)

శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం లో జరుగు పండుగలకు తమవంతుగా అన్నదానానికి పూజకు సహకరిస్తూ శ్రీ పాండురంగ భజన మందిరం కాంపౌండ్ వాల్ నిర్మించినటువంటి వారు స్వర్గీయ కోనేరు నాగేశ్వరరావు .వారి కుమారులు కోనేరు పూర్ణచంద్ర రావు దంపతులు మంగళవారం దేవాలయమును తిలకించి తమ వంతుగా పునర్నిర్మాణానికి 100116/- అక్షరాల లక్ష 116 రూపాయలు సమర్పించారు వారికి వారి కుటుంబమునకు ఆయురారోగ్య భోగభాగ్యాలు కలగాలని బాబా కరుణాకటాక్షాలు ఎల్లవేళలా వారిపై ఉండాలని షిరిడి సాయినాధుని ప్రార్థిస్తున్నామన్నారు.

# ధనస్వామ్యాన్ని బద్దలు కొట్టండి - ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టండి

- డబ్బుకి ఓటు అమ్ముకుంటే బ్రతికున్నా శవంతో సమానం




కరీంనగర్ జిల్లా బ్యూరో,20 నవంబర్ (అక్షరం న్యూస్):

నోటుకి ఓటు అమ్ముకుంటే ఐదేళ్ల భవిష్యత్తు అధోగతే! జైభారత్ జస్ట్ ఓటు క్యాంపెయిన్ తెలంగాణ అధ్యక్షులు వెంకటమల్లయ్య,డబ్బుకి ఓటు అమ్ముకుంటే బ్రతికున్నా శవంతో సమానం పోస్టర్ల ఆవిష్కరణ. ఎన్నికల్లో రాజకీయ నాయకులు చూపే డబ్బు ఎరకు ఆశపడితే - మరో ఐదేళ్ల పాటు మోసపోవడం ఖాయమని జైభారత్ జస్ట్ ఓటు క్యాంపెయిన్ తెలంగాణ అధ్యక్షులు వెంకట మల్లయ్య మాట్లాడారు. పార్టీలతో సంబంధం లేకుండా - పోటీచేసే అభ్యర్థుల నైతికప్రవర్తన, అర్హత, నిబద్ధత, సమర్థత మొదలైన వాటిని వివేచించి మాత్రమే అభ్యర్థిని ఎన్నుకోవాలని సూచించారు.

మంగళవారం కరీంనగర్ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకర్ల సమావేశంలో 'ధనస్వామ్యాన్ని బద్దలు కొట్టండి - ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టండి' ఓటు అమ్ముకుంటే బ్రతికున్నా శవంతో సమానం పోస్టర్లను జైభారత్ జాతీయ కార్యదర్శి ఖదిజ్ఞాసి లోక్ నాథ్, జస్ట్ ఓట్ క్యాంపెయిన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖదిజ్ఞాసి సత్యనారాయణ గోల, కార్యదర్శి ఖదిజ్ఞాసి సుధాకర్ తో కలసి ఆవిష్కరించారు. జైభారత్ జాతీయ కార్యదర్శి ఖదిజ్ఞాసి లోక్ నాథ్ మాట్లాడుతూ ఎన్నికల్లో ధన ప్రవాహాన్ని ప్రశ్నిస్తూ, నిలువరిస్తూ జైభారత్ గత పదిహేనేళ్లుగా జస్ట్ ఓట్ క్యాంపెయిన్ ద్వారా విస్తృత మైన ప్రచారోద్యమాన్ని నిర్వహిస్తోందని అన్నారు.

ఎన్నికల్లో రాజకీయ నాయకుల ధనప్రలోభాన్ని, ఓట్ల కొనుగోలును ఎండగడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణపట్ల ఓటర్ల బాధ్యతను చాటిచెపుతూ జైభారత్ 'జస్ట్ ఓట్ క్యాంపెయిన్'ను తెలంగాణ వ్యాప్తంగా ఉధృతంగా చేపడుతున్నామని జైభారత్ జస్ట్ ఓట్ క్యాంపెయిన్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి ఖదిజ్ఞాసి సత్యనారాయణ తెలిపారు. నోటుకి ఐదేళ్ల భవిష్యత్తుని అమ్మిన మనిషి శవంతో సమానం - నాయకులు పోస్తున్న మద్యానికీ, పడేస్తున్న నోటుకీ ఓటుని అమ్ముకుంటున్నందుకు సిగ్గులేదా అని ఓటర్లని పదునుగా ప్రశ్నిస్తూ లక్షలాది పోస్టర్లద్వారా, ఎన్నికలు జరిగిన ప్రతిచోటా ఓటర్లను జైభారత్ జాగృతం చేస్తుందని అన్నారు. ప్రజాస్వామ్యం ధనస్వామ్యంగా మారిపోయిన ఇలాంటి వికృత వ్యవస్థ కోసమా గాంధీ, నెహ్రూ, అంబేడ్కర్ వంటి మహనీయులు జీవితాలు అర్పించింది అని ఆయన ప్రశ్నించారు. ధనిక నాయకులు ఒక్కో నియోజకవర్గంలో గెలుపుకోసం కోట్లకు కోట్లు డబ్బుని ఎరగా వేస్తుంటే, సామాన్యులు పోటీచేసే దిశగా కన్నెత్తి చూసే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేశారు. జైభారత్ జస్ట్ ఓట్ క్యాంపెయిన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి ఖదిజ్ఞాసి సుధాకర్ మాట్లాడుతూ నాయకుల డబ్బు ప్రలోభానికి లోనైతే ఓటర్లమైన మనం చిల్లరదొంగల కంటే హీనమైపోతామని, అప్పుడు మన ఓట్లతో గెలిచే నాయకులు గజదొంగలై దేశాన్ని కళ్లముందే దోచుకుపోతారని అన్నారు. నాయకులు విసిరే డబ్బుకి మనం ఆశపడుతున్నామంటే- భవిష్యత్తులో ఆ నాయకులు పాల్పడబోయే అవినీతికి మనమే లైసెన్స్ ఇచ్చినట్టవుతుందని హెచ్చరించారు.

# గంగుల.. దమ్ముంటే కబ్జా చేసిన భూమి వక్ఫ్ బోర్డుది కాదని నిరూపిస్తావా..?

- వక్ఫ్ ఆస్తుల ఆక్రమణపై బహిరంగ విచారణకు సిద్ధమేనా..?
- మూడుసార్లు గెలిచి మైనారిటీలకు ఏం చేశారు..?
- వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్, ముస్లిం జె.ఏ.సి. జిల్లా చైర్మన్ మొహసిన్ అహ్మద్ ఖాన్



కరీంనగర్ జిల్లా బ్యూరో,21 నవంబర్ (అక్షరం న్యూస్):

కరీంనగర్ బి.ఆర్.ఎస్. అభ్యర్థి గంగుల కమలాకర్ 15 సంవత్సరాల తన పదవీ కాలంలో ముస్లింలను అణచివేసి ప్రస్తుత ఎన్నికల్లో వారి ఓట్ల కోసం మొసలి కన్నీరు కారుస్తున్నారని అధికార పార్టీకే చెందిన వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్, ముస్లిం జే.ఏ.సి. జిల్లా చైర్మన్ మొహసిన్ అహ్మద్ ఖాన్ ఆరోపించారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో అధికార పార్టీ తరుపున పోటీ చేసేందుకు ముస్లింలకు అవకాశం కల్పించని గంగుల ప్రస్తుతం ముస్లిం నామస్మరణ చేయడం విడ్డూరంగా ఉందన్నారు.మంగళవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి గంగుల కమలాకర్ తన పదవీ కాలంలో మున్నూరు కాపులకు ఇచ్చిన ప్రాధాన్యత మరే సామాజిక వర్గానికి ఇవ్వలేదని ఆరోపించారు. బి.ఆర్.ఎస్. పట్టణ అధ్యక్ష పదవితో పాటు డిప్యూటీ మేయర్ పదవి కూడా తన కులస్థులతో భర్తీ చేసుకున్నారని విమర్శించారు. కనీసం కరీంనగర్ పట్టణంలో బి.ఆర్.ఎస్.కు ఒక్క ముస్లిం కార్పొరేటర్ దిక్కు లేదని ఆరోపించారు. అర్బన్ బ్యాంకు పాలకవర్గ అడ్ హక్ కమిటీలో కూడా మున్నూరు కాపులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి తన కుల పిచ్చి చాటుకున్నారని ధ్వజమెత్తారు.

### వక్ఫ్ భూములపై చర్చలకు సిద్ధమా..?

కొత్తపల్లి మండలం ఖాజీపూర్ గ్రామంలోని 122, 126, 129, 171, 154 సర్వే నంబర్లలోని ఈద్గా ఖతీఫ్ ఇనాం ల్యాండ్ 34 ఎకరాలను తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో మంత్రి గంగుల కమలాకర్ తన పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని మొహసిన్ అహ్మద్ ఖాన్ ఆరోపించారు. ఆ స్థలం వక్ఫ్ బోర్డు పేరిట ఉన్నందున సంబంధిత గెజిట్ నుండి దానిని తొలగించి తన పేరిట మార్పు చేయాలని గంగుల కమలాకర్ 2014లో పిటిషన్ నెంబర్ డబ్ల్యు పి నం. 29691 ద్వారా హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారని చెప్పారు. ఆ 34 ఎకరాల స్థలం వక్ఫ్ బోర్డుకు చెందినది అయినందున సంబంధిత ఆస్తిని వక్ఫ్ బోర్డుకు దఖలు పరిచి గంగుల పేరిట నున్న రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని కోరుతూ వక్ఫ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కరీంనగర్ ఆర్.డి.ఓ.కు లేఖ రాసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.వక్ఫ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆర్.డి.ఓ.కు లేఖ రాసిన అనంతరం అక్రమంగా సంపాదించినా ఆస్తిని కాపాడుకునేందుకు మంత్రి గంగుల కమలాకర్ 2021లో పిటిషన్ సంఖ్య డబ్ల్యు పి నం. 3749 ద్వారా హైకోర్టును మరోసారి ఆశ్రయించారని చెప్పారు. తన పేరిట ఉన్న రిజిస్ట్రేషన్ రద్దు చేయవద్దని, దానిని అలాగే కొనసాగించాలని కోర్టును అభ్యర్థించారన్నారు. బాధ్యతాయుతమైన మంత్రి హోదాలో ఉన్న వ్యక్తి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కోర్టులో పిటిషన్ దాఖలు చేయడం రాజ్యాంగంపై ఆయన చేసిన ప్రమాణాన్ని ఉల్లంఘించడమే అన్నారు. మంత్రి గంగుల కమలాకర్ కు దమ్ముంటే ఖాజీపూర్ గ్రామంలోని 34 ఎకరాల స్థలం వక్ఫ్ బోర్డుకు సంబంధించింది కాదని నిరూపించాలని డిమాండ్ చేశారు. దీనిపై బహిరంగ చర్చకు తాను సిద్ధమని, గంగుల సమయం, తేదీ చెబితే కరీంనగర్ లోని ఏ మసీదు వద్దనైనా తాము చర్చకు సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు.

### రేకుర్తి బాధితులకు నష్ట పరిహారం చెల్లించాలి.. :

రేకుర్తిలో నిరుపేద ముస్లింలకు చెందిన 35 గృహాలను మంత్రి ప్రోద్భలంతో ఆయన అనుచరులు బుల్డోజర్లతో కూల్చివేశారని, వారికి నిలువ నీడ లేకుండా చేశారని ఆరోపించారు. రేకుర్తి బాధితులందరికీ నష్ట పరిహారం చెల్లించాలని మొహసిన్ అహ్మద్ ఖాన్ డిమాండ్ చేశారు. 15 సంవత్సరాలుగా మంత్రి గంగుల ముస్లిం సమాజాన్ని అణిచివేశారని, ప్రస్తుతం ఆయనను అణగదొక్కడానికి కరీంనగర్ ముస్లింలు సిద్ధంగా ఉన్నారని, దీనికి ఈ నెల 30వ తేదీన జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలను ముహూర్తంగా నిర్ణయించారని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో జే.ఏ.సి. ప్రధాన కార్యదర్శి అబ్దుల్ జబ్బార్ ఖాన్ సలీం, సయ్యద్ తాజోద్దీన్ ఖాద్రి, నవాబ్ ఖాన్, ముగ్ధుమ్ అలీ, సాజిద్ నవాజ్, అహ్మద్ రజా తదితరులు పాల్గొన్నారు.

# నామ నాగేశ్వరరావుపై సీఎం కేసీఆర్ ప్రశంసల జల్లు ...

- నామ వల్లనే ఎండిన పంటలు బతికాయి..
- నామ వల్ల నేడు వైరా ప్రాజెక్టు నీటితో కళకళలాడుతోంది...
- నామ ..నేను కలిసి బోనకల్ మండలంలో పర్యటించి, నష్టపోయిన పంట పొలాలు పరిశీలించాం..
- అదే కాంగ్రెస్ ఉంటే ఇది సాధ్యమయ్యేదా ?..

**వైరా, మధిర సభల్లో ఎంపీ నామ నాగేశ్వరరావు పై సీఎం కేసీఆర్ ప్రశ%శీ%సల జల్లు..**




ఖమ్మం/ తల్లాడ నవంబర్ 21 (అక్షరంన్యూస్)

వైరా సభా వేదికపై కూడా మధిరలో లాగే ఎంపీ నామ నాగేశ్వరరావు అందించిన రైతు సేవలపై సీఎం కేసీఆర్ ప్రశంసల జల్లు కురిపించి, ఆయన వైపు చూస్తూ రైతులకు చేసిన సేవలను వేలాది మంది ప్రజల సాక్షిగా గుర్తు చేశారు.. కేసీఆర్ ఏం అన్నారో ఆయన మాటల్లో చూద్దాం.... " ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఈ మధ్య నన్ను కలిశారు...వైరా ప్రాజెక్టు లో నీటి నిల్వలు లేక ప్రాజెక్టు కాల్వల కింద వేసిన పంటలు సాగునీరు అందక ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారని నామ నాగేశ్వరరావు ఎంతో ఆవేదనతో చెప్పారు... వెంటనే నేను అధికారులతో మాట్లాడి, ప్రాజెక్టులోకి నీటిని వదలడం జరిగింది.. ఇప్పుడు ప్రాజెక్టు నీటితో బ్రహ్మాండంగా ఉంది.. పంటలకు సాగునీటి సమస్య కూడా తీరిపోయిందని సీఎం కేసీఆర్ నామ నాగేశ్వరరావు గారి సేవలను వేదికపై ప్రజలకు వివరించడం గమనార్హం.అదే కాంగ్రెస్ ఉంటే ఇది సాధ్యమా అని అన్నారు. సీతారామ ప్రాజెక్టు ఆరేడు నెలల్లో పూర్తి అవుతుంది. ఇంకా 30 శాతం పనులే మిగిలాయి.. ప్రాజెక్టు పూర్తి అయితే ఉమ్మడి ఖమ్మం జిల్లా సంపూర్ణ%శీ%గా సస్యశ్యామలం అవుతుంది.. ప్రజలు ఆలోచించి ఓటెయ్యాలి... మదన్ లాల్ కు ఓటేసి గెలిపించాలని కేసీఆర్ వైరా నియోజకవర్గ ప్రజల్ని కోరారు...

### మధిర సభలో ..

మధిర ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఎంపీ నామ నాగేశ్వరరావు ఘన స్వాగతం పలికారు. వేదికపై కి రాగానే కేసీఆర్ పక్కనే నామ కూర్చొని, రాజకీయ అంశాలను చర్చించారు. ప్రచారం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ సభలో మాట్లాడుతూ గతంలో ఇద్దరూ కలసి బోనకల్ మండలంలో పర్యటించిన విషయాన్ని ప్రస్తావించారు. వడగండ్ల వానకు మొక్కజొన్న, ఇతర పంటలు దెబ్బతిన్నాయని, ఆ సందర్భంగా తాను, నామ నాగేశ్వరరావు బోనకల్ మండలంలో పర్యటించి, రూ.10 వేల నష్ట పరిహారం ప్రకటించి, రైతులను ఆదుకున్నామని సీఎం కేసీఆర్ చెప్పడంతో సభలో హర్షాద్వానాలు వ్యక్తమయ్యాయి..

# ముస్తాబాద్‌లో కేటీఆర్ రోడ్డు షో

### భారీ గా హాజరైన జనం



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/నవంబర్-21(అక్షరం న్యూస్) అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి కేటీఆర్ మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తా బాద్ పట్టణ కేంద్రం లో రోడ్ షో లో పాల్గొన్నారు ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూతెలంగాణలో సిరిసిల్ల నియోజకవర్గం నంబర్ వన్‌గా చేశానని. మీరు దీవిస్తే ఎమ్మెల్యే అయ్యాను, కేసిఆర్ ఆశీర్వదిస్తే మంత్రిని అయ్యానని వ్యాఖ్యానించారు

అప్పుడు ముస్తాబాద్ ఎలా ఉండే ఇప్పుడు ముస్తాబాద్ ఎలా ఉంది ఆలోచన చేయండని కోరారు. 24 కరెంటు కావాలా? కాంగ్రెస్ పాలన కావాలా? అని ప్రశ్నించారు.

కాంగ్రెస్ నాయకులు ముస్తాబాద్‌కు రండి ఎప్పుడు వస్తారో చెప్పండి తాను బస్ ఆరంజ్ చేస్తానని వచ్చి మండలంలో కరెంటు వైర్లు పట్టుకొని చూడండి కరెంటు ఉందో లేదో తెలుస్తుందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కేసీఆర్ గెలవగానే 5 పథకాలు అమలు చేస్తామని చెప్పారు. రానున్న రోజుల్లో కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు ఇచ్చే భాధ్యత తనది చెప్పారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి రూ.5 లక్షల భీమా ఇస్తామని అన్నారు.

జనవరిలో ముస్తాబాద్‌లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామన్నారు. మీ కోసం పని చేస్తున్న,తనను మరోసారి ఆశీర్వదించండని కోరారు. కళ్ళ ముందు ఉన్న అభివృద్ధిని చూసి ఓటు వేయండని సూచించారు. కాంగ్రెస్ చాలా మాటలు చెపుతుంది వారి మాటలు నమ్మకండని కోరారు. ఎలక్షన్ రాగానే వాళ్ళు వీళ్ళు చెప్పేది నమ్మొద్దు, మనస్ఫూర్తిగా ఆలోచన చేసి నాకు ఓటు వేయండని సూచించారు.తెలంగాణలో బీదాబిక్కి రైతులు ఉన్నారు. మూడు గంటలు కరెంట్ చాలు అని రేవంత్ రెడ్డి అంటున్నడు. రైతుబంధు వద్దు, పట్వారీ వ్యవస్థ కావాలని అంటున్నారు. ప్రజలు ఆలోచన చేయాలన్నారు. కాంగ్రెస్ వాళ్లు ఎగిరెగిరి మాట్లాడుతున్నారు. 55 ఏండ్లు, 11 సార్లు అవకాశాలు ఇస్తే ఏం చేశారు. బీఆర్ఎస్ పాలనలో సిరిసిల్లలో అభివృద్ధి జరగలేదా? అని సూటిగా ప్రశ్నించారు. ఈసారి గెలిస్తే కోడళ్ల కోసం సౌభాగ్య లక్ష్మి పథకం ప్రవేశ పెడతామన్నారు. వచ్చే జనవరిలో కొత్త పెన్షన్‌లు, కొత్త కార్డులు, బీడీ కార్మికులకు పెన్షన్‌లు ఇస్తామని హామీనిచ్చారు.

డిసెంబర్ తరువాత పెరిగిన సిలిండర్ ధర రూ.800 తగ్గించి, రూ.400 ఇస్తామన్నారు. అలాగే తెల్ల కార్డు దారులకు రూ.5 లక్షల జీవిత బీమా కల్పిస్తామని పేర్కొన్నారు. సిరిసిల్లకు మెడికల్, ఇంజినీరింగ్, అగ్రికల్చర్ కాలేజీలు ఏర్పాటు చేశాం. నియోజ కవర్గంలో ప్రతి గ్రామంలో బడిని బాగు చేయాలన్నది నా లక్ష్యం అని మంత్రి తెలిపారు. సిరిసిల్ల ప్రాంత ప్రజల 50 సంవత్సరాల కోరిక ఎగువ మానేరు నింపాం.

కండ్ల ముందు ఉన్న అభివృద్ధిని నమ్మండి.. సోషల్ మీడియాలో పోస్టులు నమ్మకండి..అన్ని చూసి ఆలోచించి ఓట్లు వేయాలన్నారు. 200 పెన్షన్ ఇచ్చిన కాంగ్రెస్ వాళ్లు నాలుగు వేలు ఇస్తామంటే ఎలా నమ్మాలి? అలిగినా గులిగినా మనోడి మీదనే, ఢిల్లీఓడి చేతిలో తెలంగాణను మళ్లీ బందీ చేయొద్దన్నారు సీఎం కేసీఆర్ పాలనలో గత తొమ్మిదన్నర సంవత్సరాలుగా ప్రశాంతముగా ఉన్నామని తెలిపారు. కులాల, మతాలు పేరు పైనా కుంపట్లు పెట్టలేదని పేర్కొన్నారు.ఈ షోలో జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య ,కొండూరు రవీందర్ రావు,ఎంపీపీ జనగామ శరత్ రావు,జడ్పీటీసీ గుండం నర్సయ్య, రైతు బంధు అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్ రావు సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి,మార్కెట్ కమిటీ చేర్మెన్ అక్కరాజు శ్రీనివాస్, మండల అధ్యక్షుడు సురేందర్ రావు,పట్టణ అధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి, గ్రామ సర్పంచ్ గాండ్ల సుమతి,టి ఆర్ ఎస్వీ ఎండి నవాజ్,వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## బికారు దిగి కాంగ్రెస్ లోకి యువకులు

- టిఆర్ఎస్ , బిజెపి ల నుండి భారీగా చేరికలు

రాజన్న సిరిసిల్ల /తంగలపల్లి/నవంబర్-21(అక్షరం న్యూస్)

తంగళ్ళపల్లి మండలం చీర్లవంచ గ్రామం , వివిధ గ్రామాల నుండి సుమారు 50 మంది యువకులు, రైతులు టిఆర్ఎస్ బిజెపి పార్టీ నుండి నియోజకవర్గ కార్యాలయంలో కాంగ్రెస్ అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కేకే మహేందర్ రెడ్డి వీరికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు పార్టీలోకి వచ్చిన యువకులు రైతులు 9 ఏళ్ల పాలనలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అసమర్ధ పాలనకు దోపిడీ పాలనకు విసుగెత్తి తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ , టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న గ్యారెంటీలను అమలు చేస్తారని తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతున్న నమ్మి మేము కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటామని పార్టీలో చేరుతున్నామని తెలిపారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ, మండల నాయకులు,జిల్లా నాయకులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చీర్లవంచ వివిధ గ్రామాల అధ్యక్షులు-నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసిన ఫ్రూట్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు..

ఖమ్మం/తల్లాడ నవంబర్ 21 (అక్షరంన్యూస్)

ఖమ్మం : మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను ఫ్రూట్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి వారి పూర్తి మద్దతు ఇస్తున్నామని తెలిపారు . వారు చేసిన అభివృద్ధి పనులను ప్రజల దృష్టికి తీసుకెళ్లి తుమ్మల నాగేశ్వర గెలుపుకే కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుడా డైరెక్టర్ మక్తర్ షేక్ , ఫ్రూట్ మర్చంట్ అసోసియేషన్స్ అధ్యక్షులు బద్దల వెంకటేశ్వరరావు , ఉపాధ్యక్షులు అయితగాని అంజయ్య , ప్రధాన కార్యదర్శి ఏటుకూరి శ్రీనివాసరావు , జాయింట్ కార్యదర్శి గఫర్ పాషా , కార్యవర్గ సభ్యులు కలీం షేక్ , మాజీ అధ్యక్షులు గోరేమియా షేక్ , మాజీ జాయింట్ కార్యదర్శి ఎన్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు .

## వైరాలో కాంగ్రెస్ పార్టీకి షాక్..


- బీ ఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న సీనియర్ ఎంపిటిసి క్రిష్ణా రావు



ఖమ్మం /వైరా నవంబర్ 21 (అక్షరంన్యూస్)

వైరా మండలం కేజీ సిరిపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎంపీటీసీ మట్టూరి కృష్ణారావు ముఖ్యమంత్రి ప్రజా ఆశీర్వాద సభలో వైరా నియోజకవర్గ బీఆర్ యస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ సమక్షంలో బీ ఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా బాణోత్ మదన్ లాల్ క్రిష్ణా రావు కీ పార్టీ కండవ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీత రాములు, మేదరమెట్ల శ్రీనివాస్ రావు పలువురు బీఆర్ యస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్ఎస్



రాజన్న సిరిసిల్ల టౌన్/నవంబర్-21(అక్షరం న్యూస్):

సిరిసిల్ల పట్టణం 33వ వార్డు కౌన్సిలర్ గడ్డం లత భాస్కర్ ఆధ్వర్యంలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గడప గడపకి బీఆర్ఎస్ పార్టీ అనే నినాదంతో ప్రచారాన్ని కొనసాగించారు.. ఈ సందర్భంగా గడ్డం లత మాట్లాడుతూ సిరిసిల్ల నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అద్భుతమైన నియోజవర్గంగా అభివృద్ధి చేశారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ ఇస్తున్నారని అన్నారు. పుట్టిన ప్రతి బిడ్డకి కేసిఆర్ కిట్ పథకం ద్వారా పిల్లలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు.ఇంటికి పెద్ద కొడుకు లాగా పెళ్ళైన ప్రతి ఆడపిల్లకి కల్యాణ లక్ష్మి లేదా షాదీ ముబారక్ ద్వారా రు. 100116 రూపాయలు ఇస్తున్నామన్నారు. రైతుబంధు, రైతు బీమా, కేజీ టు పీజీ ఇలా ఎన్నో పథకాల ద్వారా ప్రజలకు, విద్యార్థులకు చేదోడువాదోడుగా ఉంటున్నామన్నారు. సిరిసిల్ల అభివృద్ధి ప్రదాత మంత్రి కేటీఆర్ ని కారు గుర్తుపై ప్రతి ఒక్కరు తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అంతే కాకుండా నూతనంగా ఏర్పాటు చేసిన పథకాలను వార్డ్ లో ఇంటి ఇంటికి తిరుగుతూ ప్రచారం చేయడం జరిగిందన్నారు.ఈ ప్రచారంలో బీ ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

రాజన్న సిరిసిల్ల/గంబీరావుపేట/నవంబర్ 21 (అక్షరం న్యూస్): గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన నరేష్ అనే యువకుడు ఆర్థిక ఇబ్బందులతో అనారోగ్యంతో మృతి చెందాడని సోషల్ మీడియా మాద్యమంద్వారా తెలుసుకున్న ఫ్రౌడ్ ఆఫ్ జోగాపూర్ విలేజ్ ప్రజలపక్షం తెలంగాణ పద్మశాలి జేఏసీ ఆధ్వర్యంలో,దాతలసహాయంతో 5500 రూపాయల నిత్యవసరాల వస్తువులు 5000 నగదును.బాధితకుటుంబానికి అందచేషర్ మృతునికి భార్య ఇద్దరు చిన్న పిల్లలు వున్నారు.దాతలు భోగ వేణుగోపాల్ (దుబాయ్)బూర్ల మల్లేశం, సతీష్ గరిపెల్లి,వేముల నారాయణ,శ్రీనివాస్ కోటగిరి, స్వర్ణలత,శ్రీనివాస కిరాణస్టోర్ మాచారెడ్డి గార్లకు పీజేవీపీ సమాజహితంకోసం ద్వారా కృతజ్ఞతలు తెలియచేశారు.ఇలాంటి నిరుపేద బాధిత కుటుంబాల గురించి దృష్టికి వస్తే ప్రతిఒక్కరు మానవతాహృదయంతో తోచిన సహాయం అందించి ఆదుకోవాలని ఫ్రౌడ్ ఆఫ్ జోగాపూర్ విలేజ్ ప్రజలపక్షం వ్యవస్థాపకులు గాజుల నరేష్, ఎల్లే రాజేంద్రప్రసాద్ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి జేఏసీ చైర్మన్ వాసాల లక్ష్మినారాయణ ఎల్లే రాజేంద్రప్రసాద్ ఫ్రౌడ్ ఆఫ్ జోగాపూర్ విలేజ్ ప్రజలపక్షం,అధ్యక్షులు గాజుల నరేష్, గంబీరావుపేట మండలానికి చెందిన మేకర్తి శ్రీనివాస్,నర్మాల రాజు గ్రామప్రజలు పాల్గొన్నారు



## కడియం గెలువాలని ప్రత్యేక పూజలు

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), నవంబర్ 21:**

తెలంగాణ రాష్ట్రానికి కేసిఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావాలని, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి లక్షమెజార్టీతో విజయం సాధించాలని బిఆర్ఎస్ నియోజకవర్గం మహిళా ఇంచార్జ్ మడ్లపల్లి సునీత ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. మంగళవారం యశ్వంతాపూర్ ఎల్లమ్మ దేవాలయంలో కడియం గెలువాలని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.

## కారు దిగి కాంగ్రెస్‌లోకి యువకులు

- బీఆర్ఎస్ , బిజెపిల నుండి భారీగా చేరికలు



రాజన్న సిరిసిల్ల /తంగళ్ళపల్లి/నవంబర్-21(అక్షరం న్యూస్):

తంగళ్ళపల్లి మండలం చీర్లవంచ గ్రామం , వివిధ గ్రామాల నుండి సుమారు 50 మంది యువకులు, రైతులు బీఆర్ఎస్ బిజెపి పార్టీ నుండి నియోజకవర్గ కార్యాలయంలో కాంగ్రెస్ అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కేకే మహేందర్ రెడ్డి వీరికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలోకి వచ్చిన యువకులు రైతులు 9 ఏళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అసమర్ధ పాలనకు దోపిడీ పాలనకు విసుగెత్తి తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న గ్యారెంటీలను అమలు చేస్తారని తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతున్న నమ్మి మేము కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటామని పార్టీలో చేరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ, మండల నాయకులు,జిల్లా నాయకులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చీర్లవంచ వివిధ గ్రామాల అధ్యక్షులు,నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్ పరిశీలన



రాజన్న సిరిసిల్ల టౌన్/నవంబర్ 21 (అక్షరం న్యూస్):రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని మండల రెవెన్యూ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్ ను మంగళ వారము జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఆర్డీవో ఆనంద్ కుమార్, టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, యం.ఆర్. ఓ షరీఫ్ మోహినుద్దీ న్ లతో కలసి క్షేత్ర స్థాయిలో పరిశీలించి స్ట్రాంగ్ రూమ్ వద్ద కేంద్ర సాయుధ బలగాలతో ఏర్పాటు చేసిన గార్డ్ సిబ్బంది కి పలు సూచనలు చేశారు.

## వైరాలో బీఆర్ఎస్, బీజేపీ కి షాక్..

- బీజేపీ జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు కాంగ్రెస్ లో చేరిక..
- తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన వైరా పట్టణానికి చెందిన పువ్వాళ్ళ పద్మ.
- బీఆర్ఎస్ పార్టీకి చెందిన తాతా నిర్మల ఆ పార్టీకి గుడ్ బై..

ఖమ్మం/ వైరా నవంబర్ 21 (అక్షరంన్యూస్)

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన వైరా నియోజకవర్గం తాటిపూడి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా మహిళా నాయకురాలు తాతా నిర్మల..కండువా కప్పి స్వాగతం పలికిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..



## కాళోజి పుస్తకాలయం ప్రారంభో త్సవానికి తరలి రండి

- తుడుందెబ్బ పిలుపు
- తుడుం దెబ్బ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి



మహబూబాబాద్ /కొత్తగూడ/ నవంబర్ 21/ అక్షరం న్యూస్ :- గంగారం మండలం లోని కోమ ట్లగూడెం గ్రామం లో నవంబర్ 22వ తేదీన బుధవారం రోజున జేడీ పౌండషన్ ఆధ్వర్యంలో కోదండ రామాలయం కమిటీ సౌజన్యం తో మారు ఏజెన్సీ మూల విద్యార్థిని విద్యార్థుల ఉన్నత భవిషత్ కోసం ఏర్పా టు చేయనున్న గ్రంధాలయము ప్రారంభోత్సవ కార్యక్రమం కు మాజీ అడిషనల్ జేడీ లక్ష్మీనా రాయణ గారు ముఖ్య అతి ధిగా వస్తున్నందున ఉమ్మడి కొత్తగూడ మండలం లోని విద్యార్థులు, ఉపాధ్యాయులు, మేధావులు ప్రజాసంఘాల నాయకులు, హాజరై విజయ వంతం చేయాలనీ ఆదివాసీ హక్కుల పోరాట సమితి, తుడుందెబ్బ రాష్ట్ర సాంస్కృ తిక కార్యదర్శి ఆగబోయిన రవి పిలుపునిచ్చారు,మండలంలోని గ్రామపంచాయితీ ఆవరణ ములో ఈక విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రంమం లో పాల్గొని పిలు పునిచ్చారు,ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి పడిగే నాగేశ్వ ర్ రావు దొర,జిల్లా ఉపాధ్యక్షు లు తాటి సునీల్,సిద్దబోయిన లక్ష్మీనారాయణ బుర్కా ప్రకాష్ వజ్జ జయందర్ తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్లకు ప్లవర్ లూమ్ క్లస్టర్ మంజూరు చేయిస్తా


**- బీజేపీ అభ్యర్థి రాణి రుద్రమదేవి**



రాజన్న సిరిసిల్ల బ్యూరో,నవంబర్-21(అక్షరం న్యూస్):

సిరిసిల్ల నియోజకవర్గంలో అత్యధిక జనాభాకు జీవనాధారమైన వస్త్ర పరిశ్రమను ఆదుకోవాలని2003లో ఆనాటి ఎంపీ విద్యాసాగర్ రావు చొరవతో దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ ఆధ్వర్యంలోని ఎన్ డి ఏ ప్రభుత్వం సిరిసిల్లకు టెక్స్టైల్ పార్కు కేటాయించిందని, ఉమ్మడి రాష్ట్రంలో ఆ తరువాత అధికారంలో ఉన్న కాంగ్రెస్, తెలంగాణలో గత పదేండ్లుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్పార్టీల నిర్లక్ష్యం వలన గత 14 ఏళ్లుగా సిరిసిల్లకు ఎం ఎల్ ఏ గా ఉన్న కల్వకుంట్ల తారక రామారావు నేతన్నల జీవితాలపై ఉన్న చిన్న చూపు, బాధ్యతా రాహిత్యం వలన టెక్స్టైల్పార్కు మూతపడే స్థితికి చేరుకుందని సిరిసిల్ల బీజేపీ అభ్యర్థి రాణి రుద్రమదేవి అన్నారు. సిరిసిల్ల పట్టణ ములో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం తెలంగాణలో వేలాది మంది నేతన్నలకు ఉపాధి కల్పించే మరో అతిపెద్ద మెగా టెక్స్టైల్ పార్కును మంజూరు చేస్తే ఉన్నపార్కును నిర్వీర్యం చేసిన కేటీఆర్ కొత్తగా ఇచ్చిన దాన్ని కూడా సిరిసిల్లకు కేటాయింపజేసే ప్రయత్నం చేయలేదన్నారు. నవంబర్ 30న జరగబోయే శాసనసభ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను ఆశీర్వదించి, కమలం పువ్వు గుర్తుపై ఓటేసి సిరిసిల్ల ఎమ్ ఎల్ ఏ గా గెలిపిస్తే స్థానిక ఎంపీ బండి సంజయ్ కుమార్ సహకారంతో అవసాన దశలో ఉన్న స్థానిక టెక్స్టైల్ పార్కును పునరుద్ధరించడంతో పాటు, భారత ప్రధాని నరేంద్ర మోడీని ఒప్పించి సిరిసిల్లకు "పవర్ లూమ్ క్లస్టర్" ను మంజూరు చేయిస్తానని తెలిపారు.


## జంప్ జిలానీలు..! ఉన్న నేతలు ఎప్పుడు ఏ పార్టీలో చేరుతారో?



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/నవంబర్-21(అక్షరం న్యూస్)

పార్టీలో పదవి రాకపోయినా,వచ్చిన పదవి నచ్చకపోయినా,పార్టీ అధినాయకత్వం తీరు బాగోలేకపోయినా,పార్టీలో అంతర్గత వర్గపోరు తారాస్థాయికి చేరినా,మెజారిటీ సమస్య ఉత్పన్నమైనా వేసుకున్న చొక్కా మార్చినంత సులువుగా పార్టీ కండువాలు మార్చుకోవడం ఆనవాయితీగా మారింది .ఇలాంటి జంపింగ్ జపాంగ్ సంఘటన ముస్తా బాద్ మండలం లో చోటు చేసుకుంది.మంత్రి కేటీఆర్ రోడ్ షో లో చీకోడ్ సర్పంచ్ చర్లపల్లి రజిత సుధాకర్ రెడ్డి సోమవారం బీజేపీ అభ్యర్థి రాణి రుద్రమదేవి గ్రామ స్థాయి ప్రచారం లో పాల్గొన్నారు మంగళవారం ఎవరు ఊహించని విధంగా మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా కండువా కప్పుకొని బీ ఆర్ ఎస్ లో చేరారు.24 గంటలు కూడా గడవకముందే పార్టీ మారడంతో చర్చనీయాంశంగా మారింది ఈ విపరీత రాజకీయ ధోరణులను చూసి మండల ప్రజలు ముక్కున వేలేసుకున్నారు ప్రజల చేత ఎన్నుకోబడిన నాయకులు వివిధ పార్టీల నాయకులు, తమ ఇష్టారాజ్యంగా పూటకో కండువా మార్చడం మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

## అంధకారంలో పదో వార్డు కాలనీ..పట్టని అధికారులు



రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/నవంబర్ 21 (అక్షరంన్యూస్)

గంభీరావుపేట మండల కేంద్రంలోని పదవ వార్డు కాలనీలో విద్యుత్ స్తంభాలు లేక,చీకట్లో కాలనీవాసులు,ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చీకట్లో సరిగా కనబడక ప్రమాదాల బారిన పడుతున్నామని,నివాసం ఉంటున్న ప్రాంతాల్లో విష పురుగులు ఎప్పుడు ఏం ప్రమాదం జరిగిందో చీకటిలోజీవనం కొనసాగిస్తున్నా మన్నారు.పలుమార్లు అధికారులకు ప్రజాప్రతి నిధులకు చెప్పిన పట్టించుకోవడంలేదని కాలనీవాసులు వాపోతున్నారు.ఇప్పటికైనా అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గాని స్పందించి విద్యుత్ స్తంభాలు వేసి వీధిలైట్లను ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# కర్ణాటకలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నాం...

- దుష్ప్రచారం చేస్తున్న అధికార పార్టీ
- ఓటమి భయంతో బి ఆర్ ఎస్
- కర్ణాటక కాంగ్రెస్ మంత్రి నాగేంద్ర



హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 21 (అక్షర న్యూస్):

కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని, హామీల అమలుపై బిఆర్ఎస్ పార్టీ దుష్ప్రచారం చేస్తుందని కర్ణాటక రాష్ట్ర యువజన సాధికారిత క్రీడలు, గిరిజన శాఖ మంత్రి నాగేంద్ర అన్నారు. మంగళవారం మండలంలోని ముల్కనూర్ గ్రామంలో గల మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి స్వగృహంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని, కర్ణాటక రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. 2009లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు గౌరవెల్లి ప్రాజెక్టును ప్రారంభం చేశారని గుర్తు చేశారు గత పది ఏళ్లుగా బి ఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి ప్రాజెక్టును పూర్తి చేయలేదని అన్నారు. రాష్ట్రంలో అధికార పార్టీ మోసపూరిత హామీలు ఇచ్చి నెరవేర్చలేదన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తుందని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ఆర్ గ్యారంటీలతో బడుగు బలహీనవర్గాలు అభివృద్ధి చెందుతాయని ధీమా వ్యక్తం చేశారు. ఓటమి భయంతో అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీపై అసత్య ప్రచారాలు చేస్తుందని స్పష్టం చేశారు.తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై విశ్వాసంతో ఉన్నారని, కాంగ్రెస్ పార్టీ అమలు చేయబోయే 6 గ్యారంటీ లపై నమ్మకంతో ఉన్నారని స్పష్టం చేశారు. అనంతరం పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గం లో జరిగిన అభివృద్ధిపై స్థానిక ఎమ్మెల్యే సతీష్ కుమార్ చర్చకు రావాలని సవాల్ విసిరారు. ప్రజలు కేసీఆర్ ను నమ్మే రోజులు పోయాయని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ రైతులను కాపాడుకుంటుందని, రైతులు అంటేనే కాంగ్రెస్... కాంగ్రెస్ అంటేనే రైతులు... అని పేర్కొన్నారు. సతీష్ కుమార్ అసమర్ధత వల్ల హుస్నాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందని ఎద్దేవా చేశారు. అనంతరం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గల శ్రీ షిరిడి దత్త సాయి క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలోని ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి సెక్రెటరీ క్రిస్టోఫర్ తిలక్, అసెంబ్లీ ఇన్చార్జి గోపీనాథ్ పలని అప్పన్, మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రిలో కాంగ్రెస్ నేతలకు బ్రహ్మరథం

- అభిమానులతో పోటెత్తిన భద్రగిరి
- కాంగ్రెస్ స్ట్రీట్ కార్నర్ మీటింగ్ భారీ సక్సెస్
- భద్రాద్రి అభివృద్ధికి మళ్ళీ కంకణ బద్ధులవుతాం : మాజీ మంత్రి తుమ్మల
- రామున్నే మోసం చేసిన కెసిఆర్ : మాజీ ఎంపీ పొంగులేటి
- పొదెంకు ఓటేసి భద్రాద్రిని కాపాడుకుందాం : మాజీ ఎమ్మెల్సీ బాలసాని
- రానుంది కాంగ్రెస్ ప్రభుత్వమే : భద్రాచలం ఎమ్మెల్యే పొదెం



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 21/ అక్షరం న్యూస్ :

భద్రాచలపుణ్యక్షేత్రంలో పర్యటించిన కాంగ్రెస్ నేతలకు పట్టణ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అశేషంగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులతో భద్రగిరి పోటెత్తింది. పట్నంలోని కూరగాయల సెంటర్లో నిర్వహించిన కాంగ్రెస్ స్ట్రీట్ కార్నర్ మీటింగ్ భారీ సక్సెస్ అయింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో... మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గం మళ్లీ అభివృద్ధి చేసే బాధ్యత తాము స్వీకరిస్తున్నామని తెలిపారు. భద్రాచలం కు తనకు ఎంతో విడదీరాని సంబంధం ఉందన్నారు. ఆనాడు ఎన్టీఆర్ తనను ఈ గడ్డమీదికి తీసుకొచ్చారని, ఈ ప్రాంత ప్రజల ఆశీర్వాదంతో 40 ఏళ్ల పాటు రాజకీయ రంగంలో ఉన్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ హయాంలో భద్రాచలం గుడి అభివృద్ధి జరిగిందన్నారు. మిధుల స్టేడియంకు ఎన్టీఆర్ శంకుస్థాపన చేసిన విషయాన్ని గుర్తు చేశారు. భద్రాచలం ప్రజల దాహార్తిని తీర్చేందుకు మంచినీటి వాటర్ ట్యాంకుల నిర్మాణం చేశామన్నారు. టిడిపి హయాంలో కరకట్ట నిర్మాణం జరిగిందన్నారు. ఆనాడు తలపెట్టిన జాతీయ రహదారి విజయవాడ - జగదల్పూర్ వయా భద్రాచలం ఏర్పాటుకు నోచుకుంది అన్నారు. భద్రాచలం -ఏటూర్ నాగారం- మహారాష్ట్ర జాతీయ రహదారి నిర్మాణం జరిగిందన్నారు. కొత్తగూడెం నుంచి హైదరాబాద్ కు జాతీయ రహదారి త్వరలోనే జరుగుతుందని తెలిపారు. భద్రాచలం వరకు రైలు తీసుకొస్తామని వెల్లడించారు. భద్రాచలంకు ఒకే పంచాయతీ కావాలా...? టెంపుల్ సిటీ కావాలా...? మీ అభిప్రాయం ప్రకారమే అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. ఇందిరమ్మ రాజ్యం వస్తే మీరు చెప్పింది చేసి చూపిస్తామని వెల్లడించారు. భద్రాచలంలో మిగిలిపోయిన పనులన్నీ పూర్తి చేస్తామని తెలిపారు. లోతట్టు ప్రాంత ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని, ఇల్లే కట్టుకుంటామంటే ఐదు లక్షల రూపాయలు నిధులు ఇస్తామని తెలిపారు. భద్రాచలం ఎమ్మెల్యే వీరయ్య నీతిమంతుడని, ధర్మాత్ముడని, మంచిమనిషి అని అటువంటి వ్యక్తిని మళ్లీ ఈ ప్రాంత ప్రజలు గెలిపించుకోవాలని సూచించారు

### రాముని మోసం చేసిన కేసీఆర్ : పొంగులేటి

మనుషులను మోసం చేయడమే కాకుండా, విలేకరులను మోసం చేయటమే కాకుండా, చివరికి రామున్ని కూడా సీఎం కేసీఆర్ మోసం చేశారని ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ధ్వజమెత్తారు. భద్రాద్రి కి ఇస్తానన్న రూ.100,1000 కోట్లు ఇవ్వకపోగా ఈ ప్రాంతం వైపు కన్నెత్తి చూడలేదని ఆరోపించారు. సాంప్రదాయబద్ధంగా వస్తున్న రామయ్య కళ్యాణానికి సీఎం తెచ్చే తలంబ్రాలు తంతును కూడా విస్మరించటం విడ్డూరంగా ఉందన్నారు. గడిచిన తొమ్మిది పర్యాయాల్లో భద్రాచలంకు ఒకేసారి శ్రీరామనవమి కి వచ్చాడని భద్రాచలం పుట్టాక బహుశా ఇటువంటి సీఎంను ఎవరు చూడలేదని పొంగులేటి ఆగ్రహం వ్యక్తం చేశారు. చెప్పిన కథలే చెబుతూ, పుక్కేడు పురాణాలు వల్లిస్తూ మళ్లీ మూడోసారి ముందుకు వస్తున్నాడని తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కోసం కెసిఆర్ చెంప చెల్లుమనేలా ప్రజలు తీర్పు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని,76-78 స్థానాల్లో కాంగ్రెస్ గెలవడం తథ్యమని, డిసెంబర్ 9న ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ సీఎం ప్రమాణం చేయనున్నారని పొంగులేటి జోష్యం చెప్పారు. వీరయ్య నీతిమంతుడు, నిజాయితీపరుడని అన్నారు.2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 19 స్థానాల్లో గెలిస్తే, ఇందులో 12 మంది పార్టీని వీడి టీఆర్ఎస్ లోకి వెళితే పొదెం వీరన్న కూడా ఆ పార్టీ రూ.25 నుంచి 30 కోట్లు ఆఫర్ చేస్తే మూడు రంగుల కాంగ్రెస్ జెండాను విడవకుండా అసలు సిసలైన కాంగ్రెస్ కార్యకర్తని వీరన్న నిరూపించాడని ఈ విషయాన్ని ప్రాంత ప్రజలు గుర్తుంచుకొని రానున్న ఎన్నికల్లో వీరన్నను అఖండ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కారు డీజిల్ కు డబ్బులు లేకపోయినా నియోజకవర్గాన్ని అంటిపెట్టుకున్న గొప్ప చరిత్ర వీరన్నది అన్నారు. ఇందిరామ్మ రాజ్యం వస్తే ప్రతి నెల ఒకటో తేదీన మహిళలకు రూ.2500 ఖర్చుల నిమిత్తం అకౌంట్లోకి వేయడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం గ్యాస్ ధర 1200 ఉందని, కాంగ్రెస్ హయాంలో రూ. 500 లకే గ్యాస్ బండను ఇస్తామని తెలిపారు. ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని కల్పిస్తామన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షలు వరకు వర్తింప చేస్తామన్నారు. మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తామని తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని తెలిపారు. నాణ్యమైన సన్న బియ్యం సప్లై ఉంటుందని వెల్లడించారు. ఆడపిల్లల వివాహానికి రూ.1,00,016 రూపాయల తో పాటు, తులం బంగారం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన వారికి పోడు భూములకు పట్టాలు పూర్తిస్థాయిలో ఇస్తామన్నారు. రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఇవన్నీ కావాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ప్రజలందరి పైన ఉందని వెల్లడించారు. ఆత్మ బలిదానాలతో ఏర్పడ్డ తెలంగాణలో నిరుద్యోగం తాండవిస్తుంటే, కెసిఆర్ కుటుంబానికి మాత్రం ఆరు ఉద్యోగాలు దొరికాయి అన్నారు. కెసిఆర్ సీఎం, కొడుకు కేటీఆర్ మంత్రి, అల్లుడు హరీష్ రావు మంత్రి, దయాకర్ రావు మంత్రి, కూతురు కవిత ఎమ్మెల్సీ, మేనల్లుడు సంతోష్ ఎంపీ అయ్యారని గుర్తు చేశారు. వీళ్ళ సంక్షేమం కోసమే తప్ప, ప్రజా సంక్షేమం కోసం ఈ తొమ్మిదేళ్లు పాటుపడింది ఏమీ లేదని వెల్లడించారు

### పొదెంకు ఓటేసి భద్రాద్రిని కాపాడుకుందాం : మాజీ ఎమ్మెల్సీ బాలసాని

ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న పొదెం వీరయ్యను మరొకమారు ఎమ్మెల్యేగా గెలిపించి ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడదామని మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈసారి రావడం తథ్యమని, భద్రాచలం నియోజకవర్గం ప్రగతి బాటన నడవటం ఖాయమని వెల్లడించారు. ఈ అత్యవసర పరిస్థితుల్లో కాంగ్రెస్ ను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. భద్రాచల ప్రాంత అభివృద్ధికి కేసీఆర్ ప్రభుత్వం చేసింది ఏమి లేదని తెలిపారు. మాయ మాటలతో కాలయాపన చేసింది అన్నారు. భద్రాచలం పుణ్యక్షేత్ర ప్రగతికి కేసీఆర్ ప్రభుత్వం నిరోధకంగా మారిందన్నారు

### రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే : ఎమ్మెల్యే పొదెం

కేంద్రంలో, రాష్ట్రంలో ఈసారి రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తద్వారా భద్రాచలం ప్రాంత అభివృద్ధి జరిగి తీరుతుందని భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య వెల్లడించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కావాలనే భద్రాచలం ప్రాంత అభివృద్ధిని అడ్డుకుందని వెల్లడించారు. ఈ విషయాలన్నీ స్థానిక ప్రజలకు తెలుసని, రానున్న ఎన్నికల్లో ఆ పార్టీకి తమ బుద్ధి చెప్పటం ఖాయమని పేర్కొన్నారు. తప్పకుండా ప్రజలు తనకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించి ఈ ప్రాంత అభివృద్ధి కాంక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ అధ్యక్షులు చింతిరాల రవికుమార్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ల నరేష్, కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, బలుసు సతీష్ కుమార్, తమ్ముళ్ల వెంకటేశ్వరరావు, (టీవి) తోటకూర రవిశంకర్, టిడిపి నాయకులు కొడాలి శ్రీనివాస్, ఎస్.కె అజీమ్, కుంచాల రాజారాం, కంభం పాటి సురేష్ కుమార్, సిపిఐ పార్టీ నాయకులు రావుల పల్లి రవికుమార్, కల్లూరి వెంకటేశ్వర్లు, %చీూఖ×% నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతిరేల సుధీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్.... పట్టణ కాంగ్రెస్, టిడిపి, సిపిఐ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానికంగా ఉంటా... సమస్యలను పరిష్కరిస్తా....

- జనగామను అభివృద్ధి చేసి చూపిస్తా...
- మళ్లీ కాంగ్రెస్ వస్తే నమలకుండానే మింగేస్తరు
- బచ్చన్నపేటలో మార్కెట్ యార్డు ఏర్పాటుకు కృషి...
- గెలిచిన వెంటనే అభివృద్ధి పనులు ప్రారంభిస్తా...
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి



బచ్చన్నపేట/ నవంబర్21/ అక్షరం న్యూస్:

జనగామ నియోజకవర్గ ప్రజలకు స్థానికంగా ఉంటూ ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం బచ్చన్న పేట మండల కేంద్రంతో పాటు గోపాల్ నగర్, అలీంపూర్, వి.ఎస్.ఆర్ నగర్, కట్కూరు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. డప్పు వాయిద్యాలతో పూలు చల్లుతూ, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.... గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకుంటూ ప్రణాళిక బద్ధంగా త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. కార్మికుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. గ్రామాల్లో కమ్యూనిటీ భవనాలు ఏర్పాటు చేసే బాధ్యత నాదే అని చెప్పారు. సిద్దిపేటకు దీటుగా జనగామను అభివృద్ధి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. త్వరలో అర్హులైన వారందరికీ గెలిచిన నెల రోజుల్లో పెన్షన్లు మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చారు. సౌభాగ్య లక్ష్మీ పథకంలో భాగంగా 18 సంవత్సరాలు నిండిన మహిళలకు రూ. వేల పెన్షన్ ఇస్తామని తెలిపారు. గ్యాస్, పెట్రో, డీజిల్ ఇంధనాలకు బిజెపి హయంలో ధరలు ఆకాశాన్ని అంటాయని గుర్తు చేశారు. సొంత ఆస్తులను కాపాడుకోవడానికి ఊసరవెల్లి మాదిరి పార్టీలు మారే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ప్రజలకు సేవ ఏం చేస్తాడని ఆయన పై మండిపడ్డారు. జనగామ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం పాటుపడతానని తెలిపారు.

### బచ్చన్న పేటకు మార్కెట్ యార్డ్ తీసుకొచ్చే బాధ్యత నాదే...- పల్లా రాజేశ్వర్ రెడ్డి...

బచ్చన్నపేట మండల పరిధిలో రైతుల కోరిక మేరకు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు తీసుకొచ్చే బాధ్యత నాదేనని భరోసా ఇచ్చారు. దీంతో స్థానిక రైతులకు లబ్ధి పొందవచ్చునని చెప్పారు. ప్రభుత్వ స్థలం ఉన్న చోట ఫంక్షన్ హాల్ నిర్మిస్తారని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా రెండు లక్షల లీటర్ల ట్యాంకును బచ్చనపేటలో ఏర్పాటు చేస్తారని, 30 పడగల ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రికి అప్ గ్రేడ్ చేస్తానని హామీ ఇచ్చారు. తన సొంత నిధులతో బచ్చన్నపేటకు అంబులెన్స్ ను ఇస్తామన్నారు. గెలిచిన రెండు నెలల్లో సెంట్రల్ లైటింగ్ పనులు ప్రారంభిస్తామని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో నీలిమ హాస్పిటల్ కి వెళ్తే ఉచితంగా వైద్యం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి, ఎంపీపీ నాగజ్యోతి-కృష్ణంరాజు, వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి మహిళా మండల అధ్యక్షురాలు మద్దికుంట రాధా, సర్పంచులు మల్లారెడ్డి, బాల్ రెడ్డి , మధు ప్రసాద్, కోనేటి స్వామి, బి ఆర్ ఎస్ నాయకులు జిల్లా సందీప్, గుర్రపు బాల్ రాజు, వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి, నరేందర్, షబ్బీర్, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ లో చేరికలు...

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి పలువురు నాయకులు పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ లో చేరారు. బచ్చన్నపేట మండలంలోని కొడవటూర్ లో 90 శాతం నాయకులు బీఆర్ఎస్ లో చేరరన్నారు. పార్టీలో చేరిన పలువురు నాయకులు మాట్లాడుతూ... నిరంతరం ప్రజల్లో నిలుస్తూ వారి కష్టాలు తీర్చే అభ్యర్థి పల్లా నాయకత్వాన్ని బలపరుస్తున్నామని తెలిపారు.



## కాంగ్రెస్ తోనే పేదల అభివృద్ధి సాధ్యం

- రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం
- కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 21/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజారిటీ లభించడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం అభ్యర్థి కస్తూరి నరేందర్ తెలిపారు. నియోజకవర్గాన్ని స్థానిక ఎమ్మెల్యే అభివృద్ధి చేయకుండా సొంత లాభం కోసం పని చేశారని మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజేంద్రనగర్ మండలం హనుమాన్ నగర్ లో పోచమ్మ తల్లీ అమ్మవారిని దర్శించుకునీ ప్రచారం మొదలు పెట్టారు. హనుమాన్ నగర్ లో ప్రచారం హోరెత్తించారు. అంతేకాకుండా బుద్వేల్, ఉప్పర్‌పల్లి, ఎన్ఐఆర్డీలలో మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ తరపున ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రచారానికి ఆడపడుచులు బ్రహ్మరథం పట్టారు. గ్యారంటీ కార్డ్ లో ప్రతి హామీలను వివరిస్తూ ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా కస్తూరి నరేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మకి ఎన్నికల్లో ఓటు వేసి ఆమె రుణం తీర్చుకోవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పింది చేసే ప్రభుత్వమని నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలే సాక్షాలుగా కనిపిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. బీఆర్ ఎస్, బీజేపీలు ప్రజల ఆశలతో ఆటలాడుతున్నారని మండిపడ్డారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ ఎస్, బీజేపీలకు చమగీతం పాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## రాజ్యాంగబద్ధంగా కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి : కమిషనర్ శరత్ చంద్ర

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 21/ అక్షరం న్యూస్ : రాజ్యాంగబద్దంగా కల్పించబడిన ఓటు హక్కును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ బీ.శరత్‌చంద్ర అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధారణ ఎన్నికలు 2023 లో భాగంగా బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ పరిధిలోని 22 వార్డ్ లో పోలింగ్ బూత్ కి వెళ్లి ఓటు వేయలేని వికలాంగులు, వృద్ధులకు తమ ఇంట్లోనె ఉండి ఓటు వేయించుటకు ఆర్డీవో రెండు టీమ్ లు ఏర్పాటు చేశారు. వారు ప్రతి ఇంటికి వెళ్లి హోమ్ ఓటింగ్ నిర్వహిస్తున్నారు. ఈ వోటింగ్ ప్రక్రియలో భాగంగా 2 వ రోజు వోటింగ్ ప్రక్రియను కమీషనర్ పర్యవేక్షిస్తూ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఏర్పాటులో ప్రతి ఒక్కరి ఓటు ఎంతో కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# డబ్బు సంచులతో గెలవాలనుకునే వారికి బుద్ధి చెప్పండి

- భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి కాంక్షించేవారు సిపిఐఎం కి ఓటు వేయాలి
- మాజీ పార్లమెంటు సభ్యులు మీడియం బాబురావు పిలుపు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 21/ అక్షరం న్యూస్ : భద్రాచలం ముక్కలుగా చేసి పోలవరానికి బలి చేసే కుట్రలు పన్నిన కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి పార్టీలకు బుద్ధి చెప్పి భద్రాచల నియోజకవర్గ ఓటర్లను డబ్బు సంచులతో కొనలేరన్న నిజాన్ని ప్రపంచానికి తెలిసేలాగా సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి భద్రాచల నియోజకవర్గ చైతన్యాన్ని చాటాలని మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మీడియా బాబురావు పిలుపునిచ్చారు. సిపిఐఎం ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య భద్రాచలం పట్టణంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారం కార్యక్రమాన్ని మీడియం బాబురావు ప్రారంభించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ పోలవరం ముప్పు వేరుతో నాలుగు మండలాలు జిల్లాలు విభజన పేరుతో రెండుమానాలు భద్రాచలం నియోజకవర్గం నుండి దూరం చేసి కాంగ్రెస్ టీఆర్ఎస్ పార్టీలు నియోజవర్గానికి తీవ్ర అన్యాయం చేశాయని ఆరోపించారు. ఎన్నికలలో కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీల కంటే సిపిఎం అభ్యర్థికే గెలుపు అవకాశాలు ఎక్కువ ఉన్నాయని అన్ని సర్వేలు చెబుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. భద్రాచలం నియోజవర్గంలో గత ఐదు సంవత్సరాలుగా నిలిచిపోయిన అభివృద్ధిని పరుగులు పెట్టి చేయాలంటే అది ఒక సిపిఎంతోనే సాధ్యమని ఆయన అన్నారు. ఇప్పటిదాకా భద్రాచల నియోజకవర్గ చరిత్రలో ఎంపీలు ఎమ్మెల్యేలుగా పనిచేసిన ప్రజాప్రతినిధుల చరిత్రలు చూసి ఈ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులకు ఓట్లు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. టిఆర్ఎస్ ఎంపీ మాలోత్ కవిత కాంగ్రెస్ ఎమ్మెల్యే వీరయ్యలు భద్రాచల నియోజ కవర్గంలో డబ్బు సంపాదన కోసమే రాజకీయాలు చేస్తున్నారని అటువంటి వారికి ఈ నియోజకవర్గంలో ఓట్లు అడిగే హక్కు లేదని ఏ స్వార్థం లేకుండా చిన్న వయసునుండే ప్రజా పోరాటాలు నిర్వహి స్తున్న నవ యువకుడు కారం పుల్లయ్య కు ఓటు వేసి నిజాయితీ నిస్వార్థ రాజకీయాలను బతికించాలని కోరారు.

### నియోజకవర్గ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తా ..ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య

ఐదు సంవత్సరాలుగా అభివృద్ధిలో నిలిచిపోయిన భద్రాచలం నియోజకవర్గం పనిచేస్తానని సిపిఐఎం ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య హామీ ఇచ్చారు.

పట్టణంలో 200 పడకల ఆసుపత్రి ఉన్న వైద్య సిబ్బంది లేక ఏజెన్సీలో అనేకమంది ప్రాణాలు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గెలిచాక మొదటి ప్రాధాన్యత విద్య వైద్యానికే కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులు లను తక్షణమే భర్తీ చేసేలాగా కృషి చేస్తానని అన్నారు.భద్రాచల పట్టణ ముంపు సమస్య పరిష్కారం కోసం కరకట్ట ఎత్తు పొడవు పెంచడం కోసం అసెంబ్లీలో ఆందోళనకు దిగి భద్రాచల సమస్యను అసెంబ్లీలో వినిపిస్తానని హామీ ఇచ్చారు. సిపిఐ ఎం ఎంపీ లతో కలిసి ఐదు పంచాయతీలను భద్రాచలంలో తీసుకొచ్చేందుకు పోరాటాన్ని ఉధృతం చేస్తానని ఈ పోరాటంలో ప్రజలందరినీ భాగస్వాములు చేసి కచ్చితంగా విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. భద్రాచలంలో సీపీఐఎం గెలుపు ఖాయం అయిపోయిందని భద్రాచలం నుండి వాజేడు వరకు ప్రతి గ్రామంలో ఎర్రజెండా రెపరెపలాడుతుందని ఇది చూసి కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ పార్టీలు డబ్బు సంచులతో దిగుతున్నారని అన్నారు. భద్రాచలం ప్రజల చైతన్యాన్ని బూర్జువ రాజకీయ పార్టీలు డబ్బుతో కొనలేవని ప్రజా పోరాటాలకే ఈ ప్రాంత ప్రజలు పట్టం కడతారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వరస సభ్యులు ఎం బి నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యులు మర్లపాటి రేణుక సున్నం గంగా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు భీమవరపు వెంకటరెడ్డి, బండారు శరత్ బాబు, నాదెండ్ల లీలావతి సంతోష్ కుమార్ పట్టణ కమిటీ సభ్యులు ఎం వి ప్రసాద్ రావు డి లక్ష్మి, ఉస్తెల జ్యోతి, లక్ష్మీకాంత్ , జీవనజ్యోతి, తోపాటు వందల సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.. పట్టణంలో ఇంటింటి ప్రచారానికి వెళుతున్న కారం పుల్లయ్యకు ప్రజలు అడుగడుగున పూలమాలలతో సత్కరించి హారతులతో ఆహ్వాన పలుకుతూ ఎన్నికలలో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకే ఓటు వేసి గెలిపిస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నారు.



## చొప్పదండి పట్టణంలో పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా ప్రచారం

- పాల్గొన్న పార్టీ అభ్యర్థి బంగారు మాదవ
- పిరమిడ్ పార్టీ సిద్దాంతాలను అందరూ పాటించాలి అని పిలుపు

చొప్పదండి/ కరీంనగర్,నవంబర్ 21(అక్షరం న్యూస్ )

పిరమిడ్ పార్ట్ ఆఫ్ ఇండియా చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బంగారు మాదవ మంగళవారం రోజున చొప్పదండి పట్టణం మొత్తం తిరుగుతూ ప్రచారము నిర్వహించారు. ఈ సందర్భంగా పిరమిడ్ పార్టీ అభ్యర్థి మాట్లాడుతూ పిరమిడ్ పార్టీ సిద్ధాంతం లను అందరు పాటించాలి అని, దీనితో ప్రజలందరూ సుఖ సంతోషం లతో, ఆయురారోగ్యాలతో ఉంటారని అన్నారు.అలాగే పిరమిడ్ పార్టీ గుర్తు అయిన ఫ్లూటు గుర్తుకు ఓటు వేయాలాని అన్నారు.ఈ ప్రచారం లో బంగారి మాధవ సంగీత, అయిట్ల తిరుపతి లక్ష్మి, ఎలిగేటి మల్లేశం , మల్లమ్మ, పుష్పమ్మ, లత, పిరమిడ్ సభ్యులు పాల్గొన్నారు.

## అక్రమంగా మద్యం తరలిస్తే కఠిన చర్యలు

- 8 కాటన్ల మద్యం సీసాల స్వాధీనం
- సీజ్ చేసిన మద్యంతో పాటు వాహనం విలువ 4,76,032
- ఎల్లారెడ్డి ఎక్సైజ్ సిఐ: ఎండి షాకీర్ అహ్మద్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 21/అక్షరం న్యూస్:ఎన్నికల నేపథ్యంలో కామా రెడ్డి జిల్లా గాంధారి మండలకేంద్రంలో ఎక్సై జ్ అధికారులు ఎల్లారెడ్డి సిఐ షాకీర్ అహ్మ ద్ ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశా రు సోమవారం రాత్రి 10:30 గంటల సమ యంలో తనిఖీ లో భాగంగా గాంధారి నుం డి చద్మల్ వైపు వస్తున్న టాటా ఏస్ టీఎస్ - 16 యు 2055 వాహనాన్ని ఆపి తనిఖీ చే యగా నేరల్ తండాకు చెందిన కటేరియా ర మేష్ తండ్రి సాయిలు అనే వ్యక్తి తన వాహ నంలో అక్రమంగా మద్యం తరలిస్తున్నట్లు గుర్తించి 8 కాటన్లలో 384 రాయల్ చాలెం జ్ విస్కీ మద్యం సీసాలను గుర్తించి మద్యా న్ని స్వాధీనం చేసుకొని మద్యంతో పాటు టాటా ఏస్ వాహనాన్ని సీజ్ చేసినట్లు తెలి పారు సీజ్ చేసినమద్యంతో పాటువాహనం విలువ సుమారు నాలుగు లక్షల 76 వేల 32 రూపాయలు ఉంటుందని ఆయన తెలి పారు ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై ఎం డి జలీలుద్దీన్ హెడ్ కానిస్టేబుల్ కే భూపాల్ కానిస్టేబుల్ టి రవీందర్ రెడ్డి ఏ సంజీవ్ గౌ డ్ ఎం గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609